RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా
పని చేయుటకు ఆసక్తిగల,
అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 13 | సంచిక : 206 | ఆదిలాబాద్ | శనివారం, డిసెంబర్ 06, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12

## సీఎం ఆదేశిస్తే.. రాజీనామా

**ఎమ్మెల్యే దానం నాగేందర్**



**వుదయం, హైదరాబాద్ :**
ఎన్నికల్లో ఫైట్ చేయడం, గెలవడం తన రక్తంలోనే ఉందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ (అన్నారు. నియోజకవర్గ పరిధిలోని హిమాయత్‌నగర్, నారాయణగూడలో రూ. 1.40కోట్లతో చేపట్టనున్న డ్రైనేజీ, రోడ్డ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం అనర్హత వేటు అంశంపై దానం స్పందించారు. "రాజీనామా ప్రస్తావన ఇంకా రాలేదు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నాను. నాకు ఎన్నికలు కొత్త కాదు.. ఇప్పటికి 11 సార్లు కొట్లాడిన చరిత్ర ఉంది. అనర్హత అంశంపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. నా వాదనలు వినిపిస్తాను. రేవంత్‌రెడ్డి మరో పదేళ్ల సీఎంగా కొనసాగితేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుంది. రైజింగ్ తెలంగాణ కోసం తలపెట్టిన గ్లోబల్ సమ్మిట్‌ను రాష్ట్ర ప్రభుత్వం విజయవంతంగా నిర్వహిస్తుంది" అని దానం నాగేందర్ అన్నారు.

## తప్పులు చేసి మాపై విమర్శలా..?

- వివేకా హత్యతో సంబంధం లేదని జగన్ అంగీకరించగలరా?: మంత్రి సంధ్యారాణి



**వుదయం, అమరావతి:**
గత ప్రభుత్వంలో తప్పులు చేసి మమ్మల్ని విమర్శిస్తారా అని మంత్రి సంధ్యారాణి ప్రశ్నించారు. పదేపదే అబద్ధాలు ఆడటం మాజీ సీఎం జగన్‌కు అలవాటుగా మారిందని విమర్శించారు. వైసీపీ హయాంలో బకాయిలుగా ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, డైట్ బిల్లులు తామే చెల్లించామన్నారు. భోజనం, యూనిఫాం, పుస్తకాలు, కాస్మోటిక్స్ పిల్లలకు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. "వివేకా హత్యతో సంబంధం లేదని మీరు అంగీకరించగలరా? తల్లి, చెల్లిని ఇంట్లోంచి గెంటేసింది మీరు కాదా? గిరిజనుల మరణాలపై శవ రాజకీయాలు చేస్తున్నారు. గిరిజనులను మలినం చేసి అబద్ధాలు మాట్లాడితే ఊరుకోం. పరకామణి కేసులో చోరీ జరిగింది రూ.75 వేలే కదా అని జగన్ అంటున్నారు. రూ.75 వేలు అయితే దొంగతనం చేయవచ్చా?" అని నిలదీశారు.

## తిరుమల కొండపై డ్రోన్ కెమెరా కలకలం



**తిరుమల:** తిరుమలలో డ్రోన్ కెమెరా కలకలం రేపింది. టీటీడీ మూడంచెల భద్రతను దాటుకొని ఓ భక్తుడు ఆ కెమెరాతో వచ్చారు. అలిపిరి తనిఖీ కేంద్రం దాటి వచ్చి తిరుమలలోని శిలాతోరణం వద్ద భక్తులు, భద్రతా సిబ్బంది ఉండగానే దాన్ని ఎగురవేశారు. గమనించిన భక్తులు.. విజిలెన్స్ సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే విజిలెన్స్ సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకుని ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. డ్రోన్ కెమెరా ఎగురవేసిన వ్యక్తిని ప్రవాస భారతీయుడిగా గుర్తించారు. అందులో రికార్డయిన దృశ్యాలను అధికారులు పరిశీలిస్తున్నారు. విచారణ అనంతరం అతడిని పోలీసులకు అప్పగిస్తామని తెలిపారు.

## విద్యార్థుల ప్రవర్తనే.. మన దేశ భవిష్యత్తు

- ప్రతి విద్యార్థిలోనూ నిగూఢమైన శక్తి.. దాన్ని వెలికితీయాలి: పవన్‌కల్యాణ్
- చదువే బలమైన ఆయుధం
- లక్షలాది మెదళ్లను కదిలించే శక్తి విద్యకు మాత్రమే ఉంది
- ఒకప్పుడు నాయకులు పాఠశాలల కోసం భూములు ఇచ్చేవారని.. ఇప్పుడు భూములు లాక్కోవడం వల్లే క్రీడా మైదానాలు లేకుండాపోయాయి



**వుదయం, చిలకలూరిపేట :**
నేటితరం విద్యార్థుల ఆలోచనలు, ప్రవర్తనే మన దేశ భవిష్యత్తును నిర్దేశిస్తాయని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ప్రతి విద్యార్థిలోనూ నిగూఢమైన శక్తి దాగి ఉంటుందని.. దాన్ని వెలికితీసి విద్యార్థులను ప్రతిభావంతులుగా తయారు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట శ్రీ శారదా జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ (పీటీఎం)కు పవన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అంతకుముందు విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఆయన తిలకించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. చదువే బలమైన ఆయుధమని.. లక్షలాది మెదళ్లను కదిలించే శక్తి విద్యకు మాత్రమే సాధ్యమని పవన్ అన్నారు. గురువును దైవంగా భావించే సంస్కృతి మనదని చెప్పారు. పిల్లల జీవితాలను ఉపాధ్యాయులే ఎక్కువ ప్రభావితం చేస్తారన్నారు. పాఠశాలలో సరైన గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్ లేని విషయం తెలుసుకున్న పవన్ కల్యాణ్.. పూర్తిస్థాయి గ్రంథాలయంతో పాటు 25 కంప్యూటర్లను తన సొంత ఖర్చుతో సమకూరుస్తానని హామీ ఇచ్చారు. ఆడుకునేందుకు సరైన గ్రౌండ్ లేదని విద్యార్థులు చెప్పడంతో అందుకు తగిన స్థలం చూడాలని విద్యాశాఖ

మిగతా 12లో

## హైకోర్టుకు హైడ్రా కమిషనర్ క్షమాపణ

- బతుకమ్మకుంట కేసు విచారణలో రంగనాథ్
- కోర్టు పట్ల చూపిన దయకు అభినందనలు తెలిపిన కోర్టు



**వుదయం, హైదరాబాద్:**
హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలంగాణ హైకోర్టుకు హాజరై క్షమాపణ చెప్పారు. బతుకమ్మకుంట కేసు విచారణలో భాగంగా ఆయన హాజరయ్యారు. ఈ కేసులో హైడ్రాపై ఎ.సుధాకర్‌రెడ్డి అనే వ్యక్తి కోర్టు ధిక్కరణ పిటిషన్ వేశారు. ఈ క్రమంలో న్యాయస్థానం ఆదేశాలతో రంగనాథ్ కోర్టుకు వచ్చారు.

**అసలేం జరిగింది..**

హైదరాబాద్ బతుకమ్మకుంట పరిధిలోని ప్రైవేటు స్థలానికి సంబంధించి యథాతథస్థితిని కొనసాగించాలని జూన్ 12న ఇచ్చిన ఉత్తర్వులను ఉల్లంఘించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై కోర్టు ధిక్కరణ కింద చర్యలు తీసుకోవాలంటూ ఎ.సుధాకర్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై అక్టోబరు 31న విచారించిన హైకోర్టు.. కోర్టు ధిక్కరణ చర్యలు ఎందుకు తీసుకోరాదో నవంబరు 27న వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలంటూ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేసింది. అయితే బాధ్యతల్లో అత్యవసర పనులు ఉన్నందున హాజరుకాలేకపోతున్నానని.. మినహాయింపు కోరుతూ రంగనాథ్ మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ మౌసమీ భట్టాచార్య, జస్టిస్ బి.ఆర్.మధుసూదన్‌రావులతో కూడిన ధర్మాసనం నవంబర్ 27న విచారణ చేపట్టింది. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది స్వరూప్ ఊరిళ్ల వాదనలు వినిపిస్తూ తప్పనిసరి అధికారిక విధులతోపాటు, తన హాజరుతో కోర్టును ఇబ్బంది పెట్టరాదన్న కారణంగా మినహాయింపు కోరుతున్నారనగా ధర్మాసనం తీవ్రంగా స్పందిస్తూ ఆయన కోర్టు పట్ల చూపిన దయకు అభినందనలు తెలియజేస్తున్నామని వ్యాఖ్యానించింది. కోర్టు తలచుకుంటే ధిక్కరణను ఎదుర్కొంటున్న కమిషనర్‌ను ఉదయం నుంచి సాయంత్రం వరకు కోర్టులో నిలబెట్టగలదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించింది. హాజరు మినహాయింపునకు నిరాకరిస్తూ కమిషనర్ దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్‌ను కొట్టివేసింది. ఈక్రమంలో శుక్రవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ తాజాగా హైకోర్టు ఎదుట హాజరై క్షమాపణలు చెప్పారు.

## భవిష్యత్తులో పిల్లలు ఎక్కువగా ఉండే దేశం మనదే

- తక్కువ సమయమైనా ఇష్టపడి చదవాలి
- మెగా పీటీఎంలో సీఎం చంద్రబాబు



**వుదయం, భామిని:**
వినూత్న కార్యక్రమాలకు విద్యార్థులు ఎప్పుడూ ముందుండాలని ఏపీ సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. పిల్లలకు చదువుతో పాటు ఆట, పాటలు కూడా ఉండాలన్నారు. విద్యార్థులు ఆడుతూపాడుతూ చదువుకోవాలని చెప్పారు. పార్వతీపురం మన్యం జిల్లా భామినిలో నిర్వహించిన మెగా పీటీఎం కార్యక్రమంలో సీఎం పాల్గొని మాట్లాడారు.

"పిల్లలకు తెలివితేటలు బాగా ఉన్నాయి. తక్కువ సమయమైనా ఇష్టపడి చదివితే బాగుంటుంది. ప్రపంచంలో అన్ని దేశాల్లో జనాభా తగ్గిపోతున్న పరిస్థితి ఉంది. భవిష్యత్తులో పిల్లలు ఎక్కువగా ఉండే దేశం మనదే అవుతుంది. విద్యార్థులు అన్ని సబ్జెక్టుల్లో పట్టు సాధించేలా బలమైన పునాది వేసే కార్యక్రమమిది. పిల్లల బలాలు, బలహీనతలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించాలి. వారిలో లోపాలుంటే వెంటనే సరిచేయాలి" అని చంద్రబాబు సూచించారు.

## పాక్ సీడీఎఫ్‌గా ఆసిమ్ మునీర్



**కరాచీ :**
పాకిస్థాన్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆదేశ ఆర్మీ అధిపతిగా పనిచేసిన ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్ కు మరో ఉన్నత పదవి కట్టబెట్టింది. పాకిస్థాన్ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్ (సీడీఎఫ్)గా ఆసిమ్ మునీర్‌ను నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పాక్ అధ్యక్ష కార్యాలయం నోటిఫికేషన్ విడుదల చేసింది. పాక్ ఆర్మీ చీఫ్‌గా పనిచేసిన మునీర్ పదవీ కాలం గత నెల 29తో ముగిసింది. మరోవైపు పాక్ ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ దళాలను ఏకీకృతం చేసేందుకు పాక్ ప్రభుత్వం 27వ రాజ్యాంగ సవరణ ద్వారా సీడీఎఫ్ పదవిని సృష్టించింది. "ఏదేళ్ల కాలానికి ఏక కాలంలో సైనిక దళాల చీఫ్‌గా వ్యవహరించేందుకు సీడీఎఫ్ పదవికి ఆసిమ్ మునీర్‌ను నియమించాలని పాక్ ప్రధాని సమర్పించిన సిఫార్సును అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ ఆమోదించారు" అని అధ్యక్ష కార్యాలయం వెల్లడించింది. ఆర్మీ చీఫ్‌గా పనిచేసిన మునీర్ ఈ ఏడాదే అరుదైన ఫీల్డ్ మార్షల్ హోదాను పొందారు. ఇది అత్యున్నత సైనిక హోదా. పాక్ చరిత్రలో ఇంతకుముందు జనరల్ అయూబ్ ఖాన్‌కు మాత్రమే ఫీల్డ్ మార్షల్ హోదా లభించింది. తాజాగా ఇప్పుడు సీడీఎఫ్ అయ్యారు. ఈ నియామకంతో పాక్‌లో అత్యంత శక్తివంతమైన వ్యక్తిగా మునీర్ నిలవనున్నారు. న్యాయపరమైన విషయాల్లో అధ్యక్షుడితో సమానంగా రక్షణ పొందనున్నారు. ఆయన్ను ప్రాసిక్యూట్ చేసే అవకాశం కూడా ఉండదు. ఐదేళ్ల పాటు ఈ పదవిలో మునీర్ కొనసాగనున్నారు.

**సందిగ్ధం మధ్యే నోటిఫికేషన్**

సీడీఎఫ్‌గా ఆసిమ్ మునీర్‌ను ప్రకటించడానికి ముందు పలు ఊహాగానాలు వచ్చాయి. ప్రధాని షెహబాజ్ షరీఫ్ కావాలనే ఈ నియామకాన్ని ఆలస్యం చేస్తున్నట్టు వార్తలు వచ్చాయి. ప్రభుత్వం, సైన్యం మధ్య విభేదాలు కొనసాగుతున్నట్లు పలు ఊహాగానాలు వెలువడ్డాయి.

## మీ నిస్సహాయతకు సాధారణ పౌరులే మూల్యం చెల్లిస్తున్నారు

- ప్రభుత్వ గుత్తాధిపత్యమే కారణం
- ఇండిగో విమాన సర్వీసులపై రాహుల్ ఫైర్
- ఈ అంశంపై పార్లమెంటులో చర్చ జరపాలని ప్రతిపక్షాల డిమాండ్



**వుదయం, ఢిల్లీ :**
దేశంలోని అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో సర్వీసుల్లో అంతరాయం కొనసాగుతుంది. దీనిపై తాజాగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ప్రభుత్వ గుత్తాధిపత్యమే దీనికి ప్రధాన కారణమంటూ ఆయన ఆరోపణలు చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ప్రభుత్వ గుత్తాధిపత్యమే ఇండిగో విమానాల రద్దు, ఆలస్యాలకు ప్రధాన కారణాలన్నారు. ఎప్పటిలాగానే ఈ నిస్సహాయతకు సాధారణ పౌరులే మూల్యం చెల్లిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఇలాంటివి మరోసారి జరగకుండా ఉండేందుకు విమానయాన రంగంతో సహా అన్నింట్లోనూ న్యాయమైన పోటీ ఉండాలని పిలుపునిచ్చారు. మ్యాచ్‌ఫిక్సింగ్, గుత్తాధిపత్యాలు కారాదంటూ మండిపడ్డారు. ఈ అంశంపై పార్లమెంటులో చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. శివసేన యూబీటీ ఎంపీ ప్రియాంక చతుర్వేది రాజ్యసభలో పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడుకు నోటీసులు ఇచ్చారు.

## 400 విమాన సర్వీసులు రద్దు

- అయోమయంలో ఇండిగో సేవలు



**ఢిల్లీ :**
ఇండిగో విమానాల్లో అంతరాయం వల్ల దేశవ్యాప్తంగా అనేకమంది ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వేల మంది ప్రయాణికులు ఎయిర్‌పోర్టుల్లో చిక్కుకుపోయి తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. విమానాశ్రయాల కార్యకలాపాలు కూడా దెబ్బతిన్నాయన్నారు. దీనిపై తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని, ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. గత మూడు రోజులుగా ఇండిగో విమానాల సర్వీసుల్లో గందరగోళం కొనసాగుతుంది. నిర్వాహణలోపాల వల్ల అనేక విమానాల రద్దు, ఆలస్యం కావడంతో ప్రయాణికులు ఎయిర్‌పోర్టుల్లోనే పడిగాపులు కాస్తున్నారు. శుక్రవారం కూడా మరో 400కి పైగా విమాన సర్వీసులను రద్దు చేసింది.

## రెండు దేశాల మధ్య నమ్మకం అనేది ఒక గొప్ప బలం

**మేం తటస్థం కాదు.. శాంతి పక్షం: పుతిన్‌కు నరేంద్ర మోదీ స్పష్టీకరణ**



**వుదయం, ఢిల్లీ :**
భారతదేశం తటస్థంగా లేదని శాంతిపక్షాన ఉందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారు. పుతిన్, రష్యా ప్రతినిధి బృందాన్ని స్వాగతించిన ఆయన.. ఉక్రెయిన్ సంక్షోభం ప్రారంభమైన దగ్గరి నుంచి తమ రెండు దేశాలు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాయని వెల్లడించారు. ఉక్రెయిన్‌తో యుద్ధం ప్రారంభమైన దగ్గరి నుంచి ప్రతి విషయాన్ని తమకు వెల్లడించారని, పుతిన్ ప్రభుత్వం భారత్‌పై విశ్వాసం ఉంచిందని మోదీ ఈ భేటీ సందర్భంగా వెల్లడించారు. చర్చలు, శాంతియుతంగా వివాదాల పరిష్కారంపై భారత్ నిబద్ధతను పునరుద్ఘాటించారు. రెండు దేశాల మధ్య నమ్మకం అనేది ఒక గొప్ప బలంగా ఉందని పేర్కొన్నారు. దేశాల సంక్షేమం శాంతి మార్గంలోనే ఉందని, అందరం కలిసి ప్రపంచాన్ని ఆ మార్గంలో నడిపిద్దామని వ్యాఖ్యానించారు. ఇటీవలి కాలంలో జరుగుతోన్న ప్రయత్నాలతో ఈ ప్రపంచం మరోసారి శాంతి దిశగా తిరిగి వస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. తమ చిరకాల స్నేహం.. పుతిన్ వ్యూహాత్మక విజన్‌ను ప్రతిబింబిస్తోందన్నారు.

**హైదరాబాద్‌హౌస్‌లో మోదీ, పుతిన్**

ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడారు. భారత్, ప్రధాని మోదీ నుంచి లభించిన ఆత్మీయ స్వాగతం గురించి ప్రస్తావించి, కృతజ్ఞతలు తెలియజేశారు. రెండు దేశాల బంధం దశాబ్దాల క్రితమే పెనవేసుకుందన్నారు. ఉక్రెయిన్‌తో శాంతి ఒప్పందానికి సంబంధించిన వివరాలను భారత్‌తో షేర్ చేసుకున్నామని అన్నారు.

## ఈఏడీ పత్రాలు ఇక తప్పనిసరి

**హెచ్-1బీ వీసా దరఖాస్తుదారులపై వెట్టింగ్**

శరణార్థులు, ఆశ్రయం పొందాలనుకునేవారు, గ్రీన్‌కార్డు కోసం ఎదురుచూస్తున్నవారు అమెరికాలో ఉద్యోగం చేసుకునేందుకు ఎంప్లాయిమెంట్ ఆథరైజేషన్ కార్డ్ (ఈఏడీ ) కింద అనుమతులు జారీ చేస్తారు. దీనికి ఐదేళ్ల కాలవ్యవధి ఉండేది. తాజా సవరణలతో దాన్ని 18 నెలలకు కుదించారు. భద్రతా కారణాలతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు యూఎస్‌సీఐఎస్ తెలిపింది. ఇటీవల అధ్యక్ష భవనానికి సమీపంలో ఇద్దరు నేషనల్ గార్డులపై ఓ దుండగుడు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దేశంలోకి వలస వచ్చేవారిపై కఠిన సమీక్షలు అవసరమని ట్రంప్ పరిపాలనా యంత్రాంగం భావిస్తోంది. ఈ క్రమంలోనే వర్క్ పర్మిట్ల కాలవ్యవధిపై నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది.



ఈఏడీ అంటే.. ఎంప్లాయిమెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్ అనేది ఓ వ్యక్తికి నిర్దిష్ట కాలవ్యవధి వరకు అమెరికాలో పని చేసేందుకు అధికారం ఉందని నిరూపించే పత్రం. ఇది ఉంటేనే వలసదారులు అమెరికాలో ఉద్యోగం చేసుకునేందుకు అనుమతులు లభిస్తాయి. గ్రీన్‌కార్డు పెండింగ్‌లో ఉన్నవారు, వారి జీవిత భాగస్వాములు, పిల్లలు, ఎఫ్-1, ఎం-1 వీసాలపై వచ్చే విద్యార్థులు, డిపెండెంట్ వీసాలపై వచ్చేవారు అమెరికాలో ఉద్యోగం చేయాలనుకుంటే ఈ ఈఏడీ పత్రాలు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది.




## వుదయం సంపాదకీయం

# రూపాయి ఎందుకు క్షీణిస్తోంది?

డాలర్ పడిపోతున్న తరుణంలో ఆ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ కూడా పడిపోవడం అంటే ఆర్థిక దారుణమేనా? డాలర్ బలంగా ఉండి అన్ని దేశాల కరెన్సీలు పడిపోతున్నాయి, ఆ క్రమంలో మన రూపాయి కూడా పడిపోతోందని అనుకున్నా ఒక అర్థం ఉంది.కానీ డాలర్ పతనం అవుతున్నా,
మన రూపాయి విలువ పెరగక పోవడాన్ని ఏ విధంగా చూడాలి? అన్నదే చర్చగా ఉంది. అసలు ఈ విలువ పతనానికి కారణాలు విశ్లేషించడానికి ఆర్థిక నిపుణులకు ధైర్యం చాలడం లేదు. యూపీఏ హయాంలో మన్మోహన్ వంటి ఆర్థిక నిపుణుడు ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో.. రూపాయి విలువ పతనాన్ని అరికట్టేందుకు రిజర్వ్ బ్యాంకును రంగంలోకి దింపి విదేశీ కరెన్సీ విక్రయాలు చేసి రూపాయిని కాస్త బలం పుంజుకునేలా చేశారు. కనీసం పడిపోకుండా ఆపే ప్రయత్నం చేశారు. కానీ ప్రస్తుతం అలాంటి విధానాలను పట్టించుకోవడం లేదు. రూపాయి పతనం ఎంతో మంది జీవితాలపై వ్యాపారాలపై ప్రభావం చూపిస్తోంది. పాలకుల వద్ద దీనికి పరిష్కారం లేదు. దేశ ఆర్థిక వ్యవస్థ స్థైర్యాన్ని కొలిచే కీలక సూచీలో ఒకటి కరెన్సీ విలువ.
అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్ల ఒత్తిడికి, దేశీయ విధాన పరమైన వైఫల్యాలకు, రాజకీయ-ఆర్థిక అనిశ్చితులకు రూపాయి బలి అవుతుండటం స్పష్టంగా కనిపిస్తోంది. మొన్న రూపాయి విలువ భారీగా పతనం అయింది. డాలర్‌తో పోలిస్తే 90 రూపాయలు క్షీణించి ఆల్ టైం రికార్డ్‌గా నమోదైంది. ఇది మరింతగా పెరిగే ప్రమాదం ఉందని అంటున్నారు.
అయినా మన పాలకులు రూపాయి ఎందుకు పడిపోయిందో గుర్తించి కట్టడి చేయాలని ఎందుకు అనుకోరు? విదేశీ మదుపుదారులు స్టాక్, రుణ మార్కెట్ల నుంచి తమ పెట్టుబడులను వెనక్కి తీసుకుం టున్నారు. వాటిని ఇతర చోట్లకు తరలిస్తున్నారు. వారంతా డాలర్ల రూపంలోనే లావాదేవీలు చేస్తారు కాబట్టి డాలర్లకు డిమాండ్ పెరిగి రూపాయి విలువ తగ్గుతోంది. ట్రంప్ బెది రింపులు, వాణిజ్య పోరు వంటి అనేక సమస్యలు కూడా పలు దేశాల కరెన్సీల విలువ పతనానికి కారణం అవు తున్నాయి. మనపైనా అదే ప్రభావం చూపిస్తోంది. రూపాయి పతనాన్ని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్‌బీఐ చెబుతున్నప్పటికీ అవన్నీ ఉత్తుత్తి ప్రయత్నాలే.. గతంలో రూపాయి పతనం అయిన ప్రతీసారి రిజర్వ్ బ్యాంక్ రంగంలోకి దిగి ఫారిన్ ఎక్సేంజ్‌ని మార్కెట్‌లో రిలీజ్ చేసి రూపాయి విలువ పతనం కాకుండా కాపాడేది. ఈ ఏడాది ఆగస్టు నాటికి ఆర్‌బీఐ మార్కెట్‌లో ఫారిన్ ఎక్సేంజ్‌గా విడుదల చేసే మొత్తం 11 బిలియన్ డాలర్లకు పడి పోయింది. ఆర్బీఐ విధానాన్ని పరోక్షంగా ప్రభుత్వ విధానంగా చెప్పుకోవాల్సి ఉంది. ప్రస్తుతం ఆర్బీఐ దగ్గర 684 బిలియన్ డాలర్ల ఫారిన్ ఎక్సేంజ్‌లు ఉన్నాయి. అయినా ఆర్‌బీఐ ఇప్పుడు జోక్యం చేసుకోవడం లేదు. ఈ రూపాయి విలువ పతనంలో ఆర్‌బీఐ చర్యలు తీసుకోలేక చేతులు ఎత్తేసింది. ఈ ఏడాది అక్టోబర్ 27తో పోలిస్తే ఇండియన్ రూపీ 3.5 శాతం పడిపోయింది. రూపాయి పతనం చెందుతున్నా కేంద్ర ప్రభుత్వం మాత్రం రివర్స్‌లో ఆలోచిస్తుంది. నిర్మలా సీతా రామన్ రూపాయి బలహీనపడడం కాదు, డాలరే బలహీన పడుతుందని ప్రకటించారు. పైగా మన దేశ ఎకానమీ ఫండమెంటల్స్ బలంగా బాగానే ఉన్నాయి. గ్లోబల్ పరిస్థితుల వలన రూపాయి పడిపోతున్నదని వాదిస్తున్నారు. అదే నిజమైతే గ్లోబల్‌గానే డాలర్ పరిస్థితి బాగా లేదు. డాలర్ కూడా పతనం చెందుతుంది. మరి ఇలాంటి సందర్భంలో మన రూపాయి విలువ ఎందుకు పడిపోతుందో చెప్పకుండా దాట వేస్తున్నారు. డాలర్‌తో పోల్చినప్పుడు ఇతర దేశాల కరెన్సీ పెరుగుతుంటే, డాలర్ తగ్గుతుంటే ఇండియా రూపాయి మాత్రం ఎందుకు తగ్గుతోంది? దీనిని ప్రభుత్వం ఎందుకు ప్రస్తావించడం లేదు. ఎగుమతులు చేస్తే డాలర్లు వస్తాయి. దిగుమతుల వల్ల డాలర్లు రావు, డాలర్స్ సంపాదిస్తున్న దానికి ఖర్చు పెడుతున్న దానికి ఇన్ బ్యాలెన్స్ వల్లన డిమాండ్ సప్లై మిస్ మ్యాచ్ అయ్యి రూపాయి పతనం చెందుతుంది. ఈ అసమతుల్యత వల్ల కూడా రూపాయి పతనం అవుతోంది. డాలర్ విలువ పెరుగుతున్న ప్రతిసారీ, భారత్ చెల్లించాల్సిన ఇంధన బిల్లులు అమాంతం పెరుగుతాయి.
దాని ప్రభావం పెట్రోల్, డీజిల్ ధరల రూపంలో ప్రజల జేబులకు నేరుగా తాకుతుంది. ట్రాన్స్‌పోర్టు ఖర్చు పెరగడం వల్ల ద్రవ్యోల్బణం మరింత ముదురుతుంది.
కూరగాయల నుంచి నిర్మాణ సామగ్రి వరకు అన్ని రంగాల ధరలు పైకెక్కుతాయి. రూపాయి పతనం ఒక సంఖ్య మార్పు కాదు. దేశ ప్రజల మీద అదనపు భారం పడుతుంది. రూపాయి పతనం ఎంతో మంది జీవితాలపై వ్యాపా రాలపై ప్రభావం చూపిస్తోంది. సామాన్యులకు జేబు గుల్ల అవుతుంది. దిగుమతుల మీద ఆధారపడిన వస్తువుల ఉత్పత్తి ఖర్చులు పెరుగుతాయి. దానివల్ల వాటి రేట్లు పెంచాల్సి వస్తుంది. రూపాయి పతనం వలన ద్రవ్యోల్బణం, దాంతో ధరల పెరుగుదలకు దారితీస్తుంది కొనుగోలు శక్తి తగ్గుతుంది. బలహీనమైన రూపాయి కారణంగా దిగు మతులు మరింత ఖరీదుగా మారుతున్నాయి. ఆ స్థాయిలో ఎగుమతులు లేకపోవడంతో లోటు భారీగా పెరుగుతోంది. దీనికితోడు ఉపాధి అవకాశాలు కుదించుకుపోవడం, తలసరి ఆదాయం పెరగకపోవడం, నిత్యావసర వస్తువుల ధరలు పైపైకే పోతుండటం, జీవన ప్రమాణాలు పడిపోవడం వంటి మోడీ ప్రభుత్వ విధానాల ఫలితాలు కూడా దేశీయ ఆర్థిక రంగాన్ని మరింత సంక్షోభం వైపు నెడుతున్నాయి. ఈ విధానాలను ప్రతిఘటించి, ప్రత్యామ్నాయం వైపు మళ్లడమే అన్ని సమస్యలకు పరిష్కారం.

# కులవ్యవస్థను ధిక్కరించిన ధీశాలి



స్వతంత్ర భారత చరిత్రలో డా: బి. ఆర్. అంబేద్కర్ అధ్యాయం సువర్ణాక్షరాలతో లిఖించబడి సుస్థిర స్థానాన్ని ఆక్రమించింది. ఆయన జననం, నిర్యాణం మరువలేనివి. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 14 ఏప్రిల్ 1891 రోజు జన్మిస్తే, 06 డిసెంబర్ 1956 రోజు తుది శ్వాస విడిచారు. 1928లో సాధారణంగా ప్రారంభమైన డా: భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ జయంతిని నేడు దేశ విదేశీ స్థాయిలో ''భామ్ జయంతి'' లేదా ''సమానత్వ దినం'' పేరుతో కూడా భారీ స్థాయిలో నిర్వహించడం సముచితంగా ఉన్నది. బలహీన వర్గాలకు చెందిన అంబేద్కర్ తన జీవితకాలంలో ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి ఎదిగి ప్రపంచ మానవాళికి ఆదర్శంగా నిలిచారు. 14 ఏప్రిల్ 1891 రోజున మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇండోర్ సమీప మోహ్ గ్రామంలోని దళిత కుటుంబంలో జన్మించిన అంబేద్కర్ స్వతంత్ర భారత చరిత్రలో చెరగని సంతకం చేసే స్థాయికి ఎదిగారు. చిన్నతనం నుంచే పాఠశాలలో కుల వివక్ష ఎదుర్కొంటూనే అత్యంత చురుకైన విద్యార్థిగా ఎదుగుతూ, ముంబాయి ఎల్‌ఫిన్‌స్టన్ కాలేజీలో చదివి, అమెరికన్ కొలంబియా విశ్వవిద్యాలయం, యూకె లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్‌లో రెండు డాక్టరేట్లు పొందిన తొలి దళిత భారతీయుడిగా కీర్తి గడించారు. భారత రాజ్యాంగ రచన కమిటీకి చైర్మన్‌గా అందించిన విశిష్ట సేవలతో పాటు జూరిస్టుగా, రచయితగా, రాజకీయ నాయకుడిగా, ఎకానమిస్ట్‌గా, సామాజిక కార్యకర్తగా, ముంబాయి లా కళాశాల ప్రిన్సిపల్‌గా, ప్రొఫెసర్‌గా డా: భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ చేసిన కృషి అనన్యసామాన్యం, అభినందనీయం. స్వతంత్ర భారత తొలి కెబినెట్‌లో న్యాయ శాఖమంత్రిగా తన ముద్రను పరిచయం చేసిన అంబేద్కర్ సామాజిక సేవకుడిగా కుల వివక్ష, అంటరానితనం, దళిత అణగారిన వర్గాల మహిళలకు విద్య ద్వారా సాధికారత సాధన, సామాజిక సమానత్వ సాధన, మానవ హక్కుల పరిరక్షణ లాంటి పలు ఉద్యమాలను ముందుండి నడిపారు.
29 ఆగష్టు 1947న భారత రాజ్యాంగ రచన కమిటీకి చైర్మన్‌గా నియమింపబడిన అంబేద్కర్ రాజ్యాంగ రచన పూర్తి చేసి 26 నవంబర్ 1949న నాటి రాజ్యాంగ అసెంబ్లీ అంగీకారం తెలపడం, అది 26 జనవరి 1950 నుంచి అమలులోకి రావడం మనకు తెలుసు. 05 డిసెంబర్ 1956 రోజు నిర్యాణం చెంది భారతీయుల్ని కన్నీటి ధారలకు కారణం అయ్యారు. 1990లో మరణానంతరం భారత రత్న పురస్కారం పొందిన అంబేద్కర్ మేధో సంపత్తి అపారం.
భీమ్ వర్ధంతి గడియల్లో అంబేద్కర్ చేసిన సామాజిక విలక్షణ కృషికి ప్రతిరూపంగా సామాజిక సమన్యాయం, పౌర స్వేచ్ఛ పరిరక్షణ, సోదరభావం, మానవ హక్కుల సంరక్షణ లాంటి అంశాలను సుసాధ్యం చేయడానికి తన జీవితాన్ని అంకితం చేసి ''బాబా సాహెబ్'' అంటూ గౌరవంగా పిలువబడ్డారు బ్రాహ్మణ సమాజానికి వ్యతిరేకంగా సమానత్వ సాధనలో భాగంగా బడుగు బలహీన వర్గాలను ఏకం చేయడానికి ''బహిష్కృత్ హితకరిని సభ'' అనే కులరహిత సమాజ స్థాపన ఉద్యమానికి నాయకత్వం వహించారు.
దేవాలయాల్లో ప్రవేశాల నిషేధాలు, పూజారుల ప్రవర్తనకు వ్యతిరేకంగా గళం విప్పడం, కుల వ్యవస్థను ఎదిరిస్తూ మానవ హక్కుల స్థాపనకు ఎనలేని కృషి చేశారు. మేధావిగా పలు గ్రంథాలను రచించిన అంబేద్కర్ చొరవతో పని గంటలను 12 నుంచి 8 గంటలకు కుదించడం, ఆర్‌బిఐ స్థాపనకు కూడా పునాదులు వేయగలిగారు. అంబేద్కర్ రచించిన ఆత్మకథను తన పూర్వ సంస్థ కొలంబియా విశ్వవిద్యాలయం పాఠ్యాంశంగా కూడా తీసుకోవడం తన స్థాయిని రుజువు చేస్తున్నది. ప్రఖ్యాత లండన్ మ్యూజియంలో కార్ల్ మార్క్స్ విగ్రహ సమీపాన అంబేద్కర్ విగ్రహం కూడా ఏర్పాటు చేయడం ఆయన చేసిన అపార కృషికి తార్కాణం.
కుల వివక్ష కోరలు చాచిన కాలంలో క్షణ క్షణం వివక్షను ఎదుర్కొంటూనే, చదువుపై ఏకాగ్రత పెట్టి ఆర్థికశాస్త్రంలో అత్యున్నత స్థాయి విద్యను అర్జించి అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతిని గడించిన అంబేద్కర్ జీవితం ప్రపంచ యువతకు నిత్యం దారి దీపంగా నిలుస్తున్నది, పేద యువతకు ప్రేరణను నింపుతున్నది.

# ట్రాన్స్‌జెండర్లు కూడా మనుషులే..!



ఇటీవల సోషల్ మీడియాలో ట్రాన్స్‌జెండర్లు గృహప్రవేశం చేసుకుంటున్న ఒకతన్ని డబ్బులు డిమాండ్ చేసి, ఇవ్వనందుకు అతని తల పగలగొట్టినరని చూశాను. అయితే ఆ వీడియో కింద కామెంట్లు చేసిన వారిని చూస్తే మనలో కోపం మాత్రమే కాదు, సమాజం ఎంత వెనుకబడి పోయిందో అర్థమయ్యేలా చేస్తున్నాయి.. తప్పు చేసిన వ్యక్తిని తప్పుపడితే తప్పులేదు. కానీ ఆ ఒక్క సంఘటనను కారణంగా తీసుకుని ఒక మొత్తం వర్గాన్ని అవమానించడం, తిట్టేయడం, అమానవీయంగా మాట్లాడటం మాత్రం మన వైఫల్యం. ప్రత్యేకంగా ట్రాన్స్‌జెండర్ల విషయంలో ఈ ద్వేషం చూస్తే హృదయం రగిలిపోతుంది. వారి జీవితం, వాళ్లు పడే అవమానం, చిన్నప్పటి నుంచే ఎదుర్కొనే బాధలు మామూలు కాదు.. వాళ్ల జీవితంలో ప్రతి మెట్టూ పోరాటమే.. నేను వాళ్లు చేసిన పనిని సమర్థించడం లేదు కానీ మనం ఎట్లా ఆలోచించాలి అనేదే ప్రశ్న. చాలామంది.. వాళ్లు ఎందుకు అడుక్కుంటారు, ఏదో ఒక పని చేసుకోవచ్చు కదా? అంటున్నారు.. ఒకవేళ అడుక్కున్నా, వారు ఎందుకట్ల డిమాండ్ చేస్తరు.. ఎందుకట్ల అసహ్యంగా ప్రవర్తిస్తరు అని తిట్టుకుంటరు.. నిజమే వారు ఉద్యోగం చేయాలంటే చదువుకోవాలి. కానీ వారికి 10, 12 ఏళ్లు వచ్చేసరికి వాళ్ల ప్రవర్తనను చూసి స్కూల్లో తోటి పిల్లలు వెక్కిరించడం, వాళ్ల శరీరంలో జరిగే మార్పులను అర్థం చేసుకోలేక ఎదుటి వాళ్లు వెక్కిరిస్తే ఏం సమాధానం చెప్పాలో తెలియక ఆ చిన్నపిల్లలు ఎంత బాధ పడతారో ఒకసారన్న ఆలోచించారా? ఇంట్లో తల్లిదండ్రులు సైతం వారిని అర్థం చేసుకోకుండా అవమాన కరంగా ఫీల్ అయ్యి వీళ్లనే విసుక్కొని, తిట్టి, కొట్టి ఎంత హింసిస్తారో తెలుసా? ఇలాంటి పరిస్థితుల్లో వాళ్లు చద వగలుగుతారా? ఇదంతా హైయ్యర్ ప్రైమరీ స్కూల్‌లోనే. ఇంక హై స్కూల్, కాలేజీ వయసు వచ్చేసరికి వాళ్లు ఏందో వాళ్లకు అర్థమయ్యి అమ్మాయిల్లాగా తయారవుతే తల్లిదండ్రులే అసహ్యించుకొని ఇంటి నుంచి వెళ్లిపోయేటట్టు చేస్తరు.. ఒకరినో ఇద్దరినో అర్థం చేసుకున్నా, మన స్కూల్, కాలేజీలు వీళ్లను చదవనిస్తాయా? ఇంక బతకడానికి వాళ్లకున్నది.. చిన్న చితకా పనులు చేయడం, అడుక్కోవడం లేదా వేశ్య వృత్తి చేయడం. వాళ్ల మొహం చూడడానికే ఇష్టం లేనప్పుడు, వాళ్లకు పని ఎవరిస్తారు? పని దొరకక అడుక్కుంటే, ఎంతమంది డబ్బులిస్తారు? దీంతో గతిలేక వారు మనల్ని ఇబ్బంది పెట్టే చేష్టలు చేసి ఎట్లో ఒకట్ల వాళ్లు డబ్బులు సంపాదించుకుంటారు. అది కూడా కుదరనప్పుడు బెదిరించడం, దబాయించడం చేస్తారు.. ఇది కుదరని వాళ్లు వేశ్య వృత్తి చేస్తారు. మరిక్కడ తప్పెవరిది? అట్ల పుట్టడం వాళ్ల తప్పు కాదు. ఆడ మగ పుట్టినట్టే వాళ్లు కూడా ప్రకృతి సహజంగా పుట్టారు. కాకపోతే వాళ్లు అల్పసంఖ్యాకులు కాబట్టి వివక్షకు గురవు తారు. వాళ్లని మామూలు మనుషుల్లాగా యాక్సెప్ట్ చేయకుండా, చదువుకోనివ్వకుండా, పనులివ్వకుండా ఉన్నంతవరకు వాళ్లను తిట్టే హక్కు ఎవరికీ లేదు. వారిపై ఈ వివక్షను తగ్గించాలంటే, తల్లిదండ్రులు.. పిల్లలకు చిన్నప్పటి నించే వాళ్లు కూడా మామూలు మనుషులేనన్న స్పృహ కలిగించాలి. పాఠ్య పుస్తకాల్లో సెక్స్‌కి తోడుగా జెండర్ గురించి కూడా పూర్తి అవ గాహన కలిగించాలి. వాళ్ల తల్లిదండ్రులను కూడా కౌన్సెలింగ్ చేయాలి. వాళ్లని మామూలు మనుషులుగా చూడటం జనాలకు అలవాటవ్వాలి. దానికోసం వాళ్లకి ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. వారికి స్కూల్‌లో, కాలేజీల్లో, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఉండాలి. ఉద్యోగాలు కల్పిస్తున్న ప్రైవేట్ సంస్థలకు ప్రభుత్వాలు రాయితీలు కల్పించాలి. అలాగే వాళ్ల కోసం పని చేసే స్వచ్ఛంద సంస్థలను ఎక్కువ ప్రోత్సహించాలి. ఇవన్నీ మొదలు పెట్టడానికే కొన్నేళ్లు పడుతుంది. మొదలుపెట్టిన తర్వాత మామూలైపోయి సమాజంలో కలిసి పోవడానికి ఎన్నో సంవత్సరాలు పడుతుంది. కానీ మొదలు పెట్టడం ముఖ్యం. చిన్నప్పుడు దొంగతనం చేసి, పెద్దగైనాక గజదొంగగా మారిన సినిమాలు తీస్తే ఆ క్యారెక్టర్‌ని సింపతితో ఆద రిస్తారు కానీ, లేత వయసు నుంచే అందరి చేత వివక్షకు, దూషణలకు గురై, బతకడానికి గతి లేక ఇలాంటి పనులు చేసే మనుషులను సోషల్ మీడియాలో తన్ని తరిమేయాలని, వీలైతే ఉరి తీయాలని జనాలు కామెంట్స్ పెట్టడం విషాదం. వాళ్లు కూడా మనుషులే, మానవత్వానికి అర్హులే.. ప్రకృతి వైవిధ్యాన్ని మాత్రమే సృష్టిస్తుంది. మనుషులే వివక్షను సృష్టిస్తారు.

# కార్మిక చట్టాల ప్రక్షాళన నిజమెంత?

కొత్తగా ప్రారంభించిన టాల్కం పౌడర్ కంపెనీ యాడ్‌లాగా 29 కార్మిక చట్టాలు ముసలివైపోయాయి. కాబట్టి వాటి స్థానంలో ఈ నాలుగు కొత్త 'కోడ్'లను ముస్తాబు చేసినట్లు సర్కార్ వారి ప్రవచనాలను ప్రతిధ్వనిస్తున్నారు. దాని పొట్ట విప్పి చూస్తే లోపల ఎన్ని పురుగులున్నాయో, వారి వాదన ఎంత బోలైనదో తెలుస్తుంది. ప్రధాన విషయమేమిటంటే, ''పాశ్చాత్య ఆలోచనలను'' మోడీ సర్కార్ ప్రక్షాళన చేసిందని అధికారగణం చెప్పేది కేవలం 'మనువు' కోసమే! లేబర్ కోడ్‌లు అమలైన తర్వాతుండే మన పరిస్థితే నేడు పశ్చిమ దేశాల్లో, వాటికి పశ్చిమానున్న అమెరికాలో ఉండేది. ప్రజాస్వామ్య దేశాలని వాటికున్న ''టాగ్‌లైన్'' వల్లా, విస్తారంగా కార్మికులు పాల్గొనేలా చేయగలగడం వల్ల కొన్ని హక్కులు సాధించుకోగలుతున్నారు. నిలబెట్టుకోగలుగుతున్నారు. ప్రభుత్వ అధికార్లు ప్రభుత్వం చెప్పినట్లే వినాల్సి రావచ్చు. అంత మాత్రం చేత సాష్టాంగ పడాల్సిన పనిలేదు. ఇటువంటి ఒక 'వకాల్తాదారు' గురించి రెండు మాటలు. పాలకులతోపాటు ఇటువంటి ఛోటా, బడా అధికారులంతా కలిసి ఎంతోమంది కార్మికులకు కుతర్కం బోధిస్తున్నారు. మను ధర్మమేది మనందరి ధర్మంగా అర్థం చేయించాలని చూస్తున్నారు. 1980 దశకం చివరిలో ఇద్దరు, ముగ్గురు (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో) ఐఏఎస్ అధికారులైన లేబర్ కమిషనర్లు తమది కార్మిక శాఖే గాని యజమానులశాఖ కాదని బల్లగుద్ది చెప్పి మరీ కార్మికుల పక్షాన నిలబడ్డ తీరు ఈ రచయిత సొంత అనుభవం. ఉదారవాద విధానాల రాకతో ఈ స్థితి లేకుండా పోయింది. మోడీ సర్కార్ 'పాశ్చాత్య ఆలోచనల'ను పూర్తిగా ప్రక్షాళన చేస్తూ లేబర్ కోడ్‌లు తెచ్చిందట! కార్మికోద్యమాల గురించి అలాంటి నిరక్షరాశ్యులైన అధికారులకు తెలుస్తుందని అనుకోలేం! చరిత్ర గురించిగాని, కనీసం భూగోళం గురించిగాని వీరికి తెలియకపోవడం మన ప్రారబ్ధం! పారిశ్రామిక విప్లవం తరువాత క్రమంగా ఆధునిక పరిశ్రమలు వెలిసింది ఐరోపాలోనే. అంటే మనకి పశ్చిమానే! తమ ఉపాధిని దెబ్బతీసే (కార్డింగ్) యంత్రాల విధ్వంచేసిన 'లుడ్డైట్' ఉద్యమం దాదాపు అర్థశతాబ్దం పాటు కుదిపేసింది ఇంగ్లండ్‌ని! తమ సీఆర్‌పీసీని సవరించి మరీ యంత్ర విధ్వంసాన్ని కూడా ఉరిశిక్ష కేటగిరీలో చేర్చింది. డజన్ల మంది ఆ ఉపాధి పోయిన కార్మికులను ఉరేసింది. కార్మికులు సుదీర్ఘ మిలిటెంటు పోరాటాలు జరిపి రక్తమోడ్చారు. చట్టాలు సాధించారు. ఆ పశ్చిమాదినే! ఆ తర్వాత తమ ప్రధాన శత్రువులు యంత్రాలు కాదు, యంత్ర యజమానులని కార్మిక వర్గం గుర్తించింది ఆ పశ్చిమాదినే! 8 గంటల పని దినం కావాలని పోరాడితే అనేక మంది బలైంది మనకి పశ్చిమానున్న అమెరికాలోనే! ఆస్తితో సంబంధం లేకుండా సార్వత్రిక ఓటు హక్కు కావాలని దాదాపు 30 ఏండ్లు పోరాడి అమల్లోకి తెచ్చుకుంది ఇంగ్లండులోని 'ఛార్టిస్టు' ఉద్యమం. అందుకే లాలాలజపతి రాయైనా, బాలగంగాధర తిలక్ అయినా ఆ పోరాట స్ఫూర్తితోనే మన దేశంలో కార్మిక హక్కుల కోసం పోరాడారు.
మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో మన దేశంలో పారిశ్రామికీకరణ వేగంగా విస్తరించింది. ఏ శిక్షణాలేని వారిని నేరుగా పొలాల్నుండి తెచ్చి ఫ్యాక్టరీల్లో రిక్రూట్ చేసుకున్నారు. ప్రమాదాల్లో అంగ వైకల్యామో, మరణాలో సంభవించేవి. పరిహారం కోసం పెద్దఎత్తున పోరాటాలు జరిగాయి. పర్యవసానంగా వర్క్‌మెన్ కాంపెన్సేషన్ చట్టం (1923) వచ్చింది. దీనికి స్ఫూర్తి ఇదే పేరుతో ఇంగ్లండులో ఉన్న 1897 నాటి చట్టం, జర్మనీలోని సాంఘిక బీమా చట్టాలు. అందుకే భారత కార్మిక వర్గం పడమటికి చూసింది. చూసి నేర్చుకుంది. నేర్చుకుని పోరాడింది. బుడిబుడి నడకల భారత కార్మికోద్యమం సాధించిన మొదటి కార్మిక చట్టం అది. ఒక్క పడమటికేంటి, కార్మికవర్గ పోరాటాలు విజయం సాధించిన దిక్కుకెల్లా భారతదేశ కార్మికవర్గం చూసింది. కార్మికవర్గమే అధికారంలోకి వచ్చిన సోవియట్ వైపు రవీంద్రనాథ్ టాగూర్ నుండి నెహ్రూ వరకూ ఆ కార్మికవర్గ రాజ్యం వైపే ఆశతో చూశారు. 1920 ఏఐటియుసి ఆవిర్భావ సభలో లాలాలజపతిరాయి ప్రారంభోపన్యాస పాఠం చదివిన వారికి ఆయన మీదా అప్పుడే పుట్టిన సోవియట్ కార్మికవర్గ రాజ్య ప్రభావముందని తెలుసుకోగలరు. ఆయన నిర్దిష్టంగా సోవియట్ పేరు ఎత్తకపోయినా, 'ప్రాచీన భారత వర్ష' లాంటి మాటలు వాడినా మనుధర్మం గురించో, శుక్రనీతి గురించో మాట్లాడలేదు. స్పష్టమైన వర్గభాషే లాలాజీ వాడారు. భారతీయ పెట్టుబడి కార్మికుల ప్రయోజనాలు పట్టించుకోకుండా, వారి పేదరికం పట్టించుకోకుండా, వారి పిల్లల చదువుగురించి పట్టించుకోకుండా ఉంటే ప్రజల మద్దతు దొరకదు. 'దేశభక్తి' గురించి చేసే ఉపన్యాసాలన్నీ నిరుపయోగ మవుతాయి అన్నారు లజపతిరాయి. అందుకని, మైడియర్ కార్మికశాఖాధికారీ! మీరు 'ప్రక్షాళన' చేయాలనుకుంటున్నది ఏ పాశ్చాత్య ఆలోచనలను? మీకు అర్థం కావాల్సింది మరో ముఖ్యమైన పాయింటుంది. మోడీ అండ్ కో కూడా తమ స్ఫూర్తి కోసం, పశ్చిమ దిక్కుకే చూస్తున్నారు. అయితే ఆ చూపు 'ఫ్యూరర్' జర్మనీ వద్దా, బెనిటిలో ముస్సోలినీ వద్దే ఆగిపోయాయి. మోడీకి వారిద్దరూ ఆదర్శమూర్తులు. ముస్సోలినీ ఖాకీ నిక్కర్లు, హిట్లర్ గ్యాస్ ఛాంబర్లు అనుసరణీయ నమూనాలు. అటువంటి 'పాశ్చాత్య ఆలోచనలను' భారత కార్మికవర్గం ప్రతిఘటిస్తుంది. కార్మికశాఖ అధికారులు కొందరు తమ మెదళ్లను కోల్డ్ స్టోరేజీలో పెట్టి ప్రభుత్వ 'కమాండ్లను' మాత్రం 'రిసీవ్' చేసుకునే రోబోల్లాగా ప్రవర్తిస్తున్నారు. 'ఏఐ' కాలంలో ఉన్నాం కదా! కనీస వేతనాలను నిర్ధారించారట! అవి గౌరవప్రదమైన జీవనానికి దారితీస్తాయట! సకాలంలో వేతనాలు, బోనసులు చెల్లిస్తారట. ఆశ్చర్యకరమైన విషయమేమంటే వాళ్లే తుమ్మి, వాళ్లే శతాయిస్సు అనుకోవడం చూస్తే దేంతో నవ్వాలో తెలీడం లేదు. కేంద్రం నిర్ణయించిన జాతీయ స్థాయి కనీస వేతనం కన్నా తక్కువ ఏ రాష్ట్రంలో ఇవ్వకూడదట! నేషనల్ ఫ్లోర్ లెవెల్ మినిమమ్ వేజ్ రోజుకి రూ.178. అంటే నెలకు రూ.5,340. ఒక కార్మికుడి కుటుంబంలో నలుగురు సభ్యులుంటే రోడ్డు పక్కన బండి మీద రెండు పూటలా ఒక్క ప్లేటు ఇడ్లీ తిన్నా నెలకు రూ.8,400 అవుతుంది. ఇడ్లీలు మాత్రమే తినే కార్మికులు ఏమి చాకిరీ చేయగలరు? వారి పిల్లలు ఏమి చదువులు చదువగలరు. ఏ రాష్ట్రమూ ఆ రూ.178 కంటే తక్కువియ్యకూడదంటే రూ.180 ఇచ్చినా అంతకంటే ఎక్కువే కదా?! వాస్తవానికి 15వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ (1957)లో నిర్ణయించిన వేతనానికి ఒక పునాది ఉంది. ఆ తర్వాత రాప్టకాస్ బ్రెట్ట్ కేసులో 'సుప్రీం' తీర్పునకు ఒక అర్థముంది.
ఇపుడీ రూ.178కి పునాదేమిటో ఆ 'బ్రహ్మదేవుడికే' తెలియాలి. ఇదంతా గౌరవప్రదమైన జీవితానికి ఎలా దారితీస్తుందో ఆ కార్మిక శాఖ అధికారికే తెలియాలి. ఓవర్‌టైమ్ వేతనం రెట్టింపు కట్టివ్వాలని ఇపుడేదో ఈ కోడ్‌లలో ఉన్నట్టు చెప్పడం మరీ ఆశర్యం. ఇప్పటికే ఉన్న ఈ రూల్‌ను ఎన్ని యాజమాన్యాలు అతిక్రమించడం లేదు? వారికేమి శిక్షలు విధించారో అటు కేంద్ర సర్కారు వద్దగాని, ఇటు భజన చేసే

# భారత రాజ్యాంగ పితామహుడు - డా: బి ఆర్ అంబేద్కర్

స్వతంత్ర భారత చరిత్రలో డా: బి. ఆర్. అంబేద్కర్ అధ్యాయం సువర్ణాక్షరాలతో లిఖించబడి సుస్థిర స్థానాన్ని ఆక్రమించింది. ఆయన జననం, నిర్యాణం మరువలేనివి. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 14 ఏప్రిల్ 1891 రోజు జన్మిస్తే, 06 డిసెంబర్ 1956 రోజు తుది శ్వాస విడిచారు. 1928లో సాధారణంగా ప్రారంభమైన డా: భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ జయంతిని నేడు దేశ విదేశీ స్థాయిలో "భామ్ జయంతి" లేదా "సమానత్వ దినం" పేరుతో కూడా భారీ స్థాయిలో నిర్వహించడం సముచితంగా ఉన్నది. బలహీన వర్గాలకు చెందిన అంబేద్కర్ తన జీవితకాలంలో ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి ఎదిగి ప్రపంచ మానవాళికి ఆదర్శంగా నిలిచారు. డాక్టర్: బి ఆర్ అంబేద్కర్ బాల్యం, విద్యాభ్యాసం:
14 ఏప్రిల్ 1891 రోజున మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇండోర్ సమీప మోహ్ గ్రామంలోని దళిత కుటుంబంలో జన్మించిన అంబేద్కర్ స్వతంత్ర భారత చరిత్రలో చెరగని సంతకం చేసే స్థాయికి ఎదిగారు. చిన్నతనం నుంచే పాఠశాలలో కుల వివక్ష ఎదుర్కొంటూనే అత్యంత చురుకైన విద్యార్థిగా ఎదుగుతూ, ముంబాయి ఎల్‌ఫిన్‌స్టన్ కాలేజీలో చదివి, అమెరికన్ కొలంబియా విశ్వవిద్యాలయం, యూకె లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్‌లో రెండు డాక్టరేట్లు పొందిన తొలి దళిత భారతీయుడిగా కీర్తి గడించారు.
భారత రాజ్యాంగ పితామహుడు:
భారత రాజ్యాంగ రచన కమిటీకి చైర్మన్‌గా అందించిన విశిష్ట సేవలతో పాటు జూరిస్టుగా, రచయితగా, రాజకీయ నాయకుడిగా, ఎకానమిస్ట్‌గా, సామాజిక కార్యకర్తగా, ముంబాయి లా కళాశాల ప్రిన్సిపల్‌గా, ప్రొఫెసర్‌గా డా: భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ చేసిన కృషి అనన్యసామాన్యం, అభినందనీయం. స్వతంత్ర భారత తొలి కెబినెట్‌లో న్యాయ శాఖమంత్రిగా తన ముద్రను పరిచయం చేసిన అంబేద్కర్ సామాజిక సేవకుడిగా కుల వివక్ష, అంటరానితనం, దళిత అణగారిన వర్గాల మహిళలకు విద్య ద్వారా సాధికారత సాధన, సామాజిక సమానత్వ సాధన, మానవ హక్కుల పరిరక్షణ లాంటి పలు ఉద్యమాలను ముందుండి నడిపారు. 29 ఆగష్టు 1947న భారత రాజ్యాంగ రచన కమిటీకి చైర్మన్‌గా నియమింపబడిన అంబేద్కర్ రాజ్యాంగ రచన పూర్తి చేసి 26 నవంబర్ 1949న నాటి రాజ్యాంగ అసెంబ్లీ అంగీకారం తెలపడం, అది 26 జనవరి 1950 నుంచి అమలులోకి రావడం మనకు తెలుసు. 05 డిసెంబర్ 1956 రోజు నిర్యాణం చెంది భారతీయుల్ని కన్నీటి ధారలకు కారణం అయ్యారు. 1990లో మరణానంతరం భారత రత్న పురస్కారం పొందిన అంబేద్కర్ మేధో సంపత్తి అపారం.
అసాధారణ సామాజిక కార్యకర్త అంబేద్కర్: భీమ్ వర్ధంతి గడియల్లో అంబేద్కర్ చేసిన సామాజిక విలక్షణ కృషికి ప్రతిరూపంగా సామాజిక సమన్యాయం, పౌర స్వేచ్ఛ పరిరక్షణ, సోదరభావం, మానవ హక్కుల సంరక్షణ లాంటి అంశాలను సుసాధ్యం చేయడానికి తన జీవితాన్ని అంకితం చేసి "బాబా సాహెబ్" అంటూ గౌరవంగా పిలువబడ్డారు బ్రాహ్మణ సమాజానికి వ్యతిరేకంగా సమానత్వ సాధనలో భాగంగా బడుగు బలహీన వర్గాలను ఏకం చేయడానికి "బహిష్కృత్ హితకరిని సభ" అనే కులరహిత సమాజ స్థాపన ఉద్యమానికి నాయకత్వం వహించారు. దేవాలయాల్లో ప్రవేశాల నిషేధాలు, పూజారుల ప్రవర్తనకు వ్యతిరేకంగా గళం విప్పడం, కుల వ్యవస్థను ఎదిరిస్తూ మానవ హక్కుల స్థాపనకు ఎనలేని కృషి చేశారు. మేధావిగా పలు గ్రంథాలను రచించిన అంబేద్కర్ చొరవతో పని గంటలను 12 నుంచి 8 గంటలకు కుదించడం, ఆర్‌బిఐ స్థాపనకు కూడా పునాదులు వేయగలిగారు. అంబేద్కర్ రచించిన ఆత్మకథను తన పూర్వ సంస్థ కొలంబియా విశ్వవిద్యాలయం పాఠ్యాంశంగా కూడా తీసుకోవడం తన స్థాయిని రుజువు చేస్తున్నది. ప్రఖ్యాత లండన్ మ్యూజియంలో కార్ల్ మార్క్స్ విగ్రహ సమీపాన అంబేద్కర్ విగ్రహం కూడా ఏర్పాటు చేయడం ఆయన చేసిన అపార కృషికి తార్కాణం. కుల వివక్ష కోరలు చాచిన కాలంలో క్షణ క్షణం వివక్షను ఎదుర్కొంటూనే, చదువుపై ఏకాగ్రత పెట్టి ఆర్థికశాస్త్రంలో అత్యున్నత స్థాయి విద్యను అర్జించి అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతిని గడించిన అంబేద్కర్ జీవితం ప్రపంచ యువతకు నిత్యం దారి దీపంగా నిలుస్తున్నది, పేద యువతకు ప్రేరణను నింపుతున్నది.

# ఉప్పు సత్యాగ్రహంలో తొలి భారతీయ మహిళ ఆచంట రుక్మిణమ్మ

*డిసెంబర్ 6...ఆచంట రుక్మిణమ్మ (రుక్మిణీ లక్ష్మీపతి) వర్ధంతి*

.................................

.ఆచంట రుక్మిణమ్మ, రుక్మిణీ లక్ష్మీపతి పేరుతో ప్రసిద్ధి చెందిన ఆమె, భారత స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ మహిళా యోధురాలిగా, సామాజిక సేవకురాలిగా, మరియు రాజకీయ నాయకురాలిగా తన స్థానాన్ని ఏర్పరచుకున్నారు. సామాజిక న్యాయం, మహిళా సాధికారత, ఆరోగ్య పరిరక్షణ కోసం ఆమె చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమైంది.

### ప్రారంభ జీవితం

రుక్మిణీ లక్ష్మీపతి 1892 డిసెంబర్ 6న, తమిళనాడులోని మధురైలో జన్మించారు.
ఆమె ఒక జమీందారీ కుటుంబంలో పుట్టి పెరిగారు. చెన్నైలోని ప్రెసిడెన్సీ గర్ల్స్ స్కూల్‌లో చదువుకొని, మద్రాసు క్రైస్తవ కళాశాల (మద్రాసు క్రిస్టియన్ కాలేజీ) నుండి బి.ఎ డిగ్రీ పొందారు. రుక్మిణీ లక్ష్మీపతి వివాహం లక్ష్మీపతితో జరిగింది, ఈ కారణంగా ఆమె పేరు "రుక్మిణీ లక్ష్మీపతి"గా మారింది.

### స్వాతంత్ర్య ఉద్యమంలో పాత్ర...

మహాత్మా గాంధీ, సరోజినీ నాయుడు, రాజగోపాలాచారి వంటి నేతల ప్రభావంతో రుక్మిణీ లక్ష్మీపతి స్వదేశీ ఉద్యమంలో చేరారు. 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్న మొదటి భారతీయ మహిళగా చరిత్రకెక్కారు. ఈ సందర్భంగా ఆమె అరెస్ట్‌కు గురయ్యారు. ఖాదీ వాడకాన్ని ప్రోత్సహిస్తూ, విదేశీ వస్త్రాలపై బహిష్కరణ ఉద్యమాన్ని విస్తృత స్థాయిలో ప్రచారం చేశారు.

### రాజకీయ ప్రస్థానం

1923లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 1934లో మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యురాలిగా ఎన్నికయ్యారు.

**సామాజిక సేవ మరియు సంస్కరణలు**

బాల్యవివాహాల రద్దు, స్త్రీ విద్యావృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టారు. వితంతు
వివాహాలను ప్రోత్సహిస్తూ సమాజంలో స్త్రీలకు కొత్త ఆశలు నింపారు. నిరుపేదల కోసం ఆస్పత్రులు, విద్యాసంస్థలు నెలకొల్పడంలో ముఖ్య పాత్ర పోషించారు.

### ముఖ్య ఘట్టాలు

ఉప్పు సత్యాగ్రహంలో తొలి భారతీయ మహిళగా, బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమంలో తొలి మహిళగా అరెస్టైన రుక్మిణీ లక్ష్మీపతి పేరు చరిత్రలో నిలిచి పోయింది.
తమిళనాడు రాజకీయాల్లో తొలి మహిళా నేత: మద్రాసు శాసనసభకు ఎన్నికైన మొదటి మహిళల్లో ఒకరు. చేనేత మరియు ఖాదీ పరిశ్రమల అభివృద్ధికి విశేష కృషి చేశారు.

### మరణం

1951లో రుక్మిణీ లక్ష్మీపతి మరణించారు. కానీ ఆమె విజయాలు, సాధనాలు నేటికీ స్ఫూర్తిదాయకంగా ఉన్నాయి. చెన్నైలోని ఎగ్మోర్ ప్రాంతంలో ఉన్న మార్షల్ రోడ్డుకు ఆమె పేరు పెట్టారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమె జన్మదినాన్ని అధికారికంగా గుర్తించి, కార్యక్రమాలు నిర్వహిస్తుంది.
రుక్మిణీ లక్ష్మీపతి భారతదేశానికి మాత్రమే కాదు, మహిళా సాధికారతకు ప్రతీకగా నిలిచిన ఓ మహానుభావురాలు. స్వాతంత్ర్యం కోసం ఆమె చేసిన త్యాగాలు, సామాజిక సేవల కోసం చూపిన నిబద్ధత, మహిళల కోసం చేసిన కృషి మనకు ఎప్పటికీ ప్రేరణ. తరతరాల వారికి ఆమె జీవితం పాఠం, మార్గదర్శనం.

రామ కిష్టయ్య సంగన భట్ల..

# ప్రతి పౌరునికి సమన్యాయం జరగాలి



రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ భిన్నత్వ సమ్మేళితమైన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడంలో ప్రముఖ పాత్రలో ఎంతగానో శ్రమించారు. ప్రభుత్వ విధివిధానాలు, శాసన సభల రూపకల్పనతో పాటు కోట్లాది మంది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింబించేలా రాజ్యాంగాన్ని లిఖించారు. కులాలు, విభిన్న మతాలు, రకరకాల కట్టూ బొట్టు ఆచార వ్యవహారాల సంఘటిత భారతావనికి స్వపరిపాలనా రూపకల్పనను రాజ్యాంగబద్ధం చేశారు. భారత తొలి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ నేతృత్వంలో డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. రాజ్యాంగాన్ని తయారు చేసుకోవడానికి దేశంలోని సుప్రసిద్ధ నాయకులు, అనుభవజ్ఞులు, విద్యావేత్తలు, న్యాయ కోవిదులు, వివిధ రంగాల ప్రముఖులతో రాజ్యాంగ నిర్మాణ సభను నిర్వహించుకున్నారు. రాజ్యాంగమంటే కేవలం ప్రభుత్వ విధివిధానాలు, శాసన సభల రూపకల్పనే కాదు... కోట్లాది పీడిత ప్రజల ఆశయా లను ప్రతిబింభించాలన్నది బాబా సాహెబ్ ప్రధానాశయం. ఆయన కృషి ఫలితం గానే ప్రపంచం లోనే కొత్తదైన రాజ్యాంగం రూపు దిద్దుకుంది. అందుకనే ప్రపంచం లోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారత రాజ్యాంగం ఉన్నత విలువలు కలిగిందంటూ మన్ననలు పొందింది. అంబేద్కర్ చైర్మన్‌గా, జవహర్‌లాల్ నెహ్రూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, సర్దార్ పటేల్, ఆచార్య జె.బి. కృపలానీ, డా.రాజేంద్రప్రసాద్, సరోజినీ నాయుడు, రాజాజీ, వల్లబ్ పంత్, బి.ఆర్. అంబేద్కర్, టంగుటూరి ప్రకాశం పంతులు, పట్టాభి సీతారామయ్య మొదలైన వారు ఈ సభలో సభ్యులు. 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు కష్టించి, రాజ్యాంగ సభ మొదటి సమావేశం 1946, డిసెంబర్ 9తో ప్రారంభించి 11 సార్లు, 165 రోజుల పాటు సమావేశాలు జరగగా, ఇందులో 114 రోజులు రాజ్యాంగం రాత ప్రతిపై వెచ్చించింది. రాజ్యాంగ రాత ప్రతిని తయారు చేసే క్రమంలో రాజ్యాంగ సభ ముందుకు 7,635 సవరణ ప్రతిపాదనలు వచ్చాయి. వీటిలో 2,473 ప్రతిపాదనలను పరిశీలించి, చర్చించి, పరిష్క రించింది. ఏడు దశాబ్దాల కిందట 26నవంబర్ 1949నాడు డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన సర్దార్ వల్లభాయి పటేల్ ప్రతిపాదించి ప్రవేశ పెట్టారు. అందమైన చేతి రాతతో హిందీ, ఇంగ్లీషు ప్రతులను, 24 జనవరి 1950న 284 మంది సభ్యుల సంతకాలతో అమోదించారు. రెండు రోజుల తర్వాత 26 జనవరి 1950నుంచి మన రాజ్యాంగం అమలులోకి వచ్చింది. రాజ్యాంగం అంటే దేశానికి, ప్రజలకు, ప్రభుత్వానికి కరదీపిక లాంటిది. ఆ దీపస్తంభపు వెలుగుల్లో సర్వసత్తాక సౌర్వభౌమాధికార దేశంగా ప్రగతి వైపు అడుగులు వేయాలి. అందుకనే రాజ్యాంగానికి ఆధునిక ప్రజా స్వామ్య చరిత్రలో అంతటి విశిష్టమైన స్థానముంది. రాజ్యాంగ మౌలిక లక్ష్యం... సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందరరికీ అంచించడం. ఈ లక్ష్యము ప్రజల హక్కులకు రూపాన్ని ఇచ్చింది. ప్రజాస్వామ్య సంప్రదాయాలను పరిరక్షిం చేందుకు స్వతంత్ర ప్రతిపత్తి గల, సమర్థ వంతమైన న్యాయాన్ని ఇవ్వగల వ్యవస్థ రూప కల్పనే రాజ్యాంగం. చట్టము ముందు సమాన పరిగణన, వ్యక్తిగత స్వేచ్ఛ వంటి అంశాల అధ్యయనము ద్వారా బారతీయ న్యాయ వ్యవస్థ పాత్రను బలోపేతము చేయడం జరిగింది. రాజ్యాంగ అమలు ద్వారా పౌర హక్కుల అవగాహనను వివిధ దశల్లో విస్తృత పరిచారు. ప్రాథమిక హక్కులకు పెద్దపీట వేశారు. వీటన్నింటికీ రక్షణ న్యాయ వవస్థ కాబట్టి రాజ్యాంగ ముసాయిదా సంతకాల రోజును జాతీయ న్యాయ దినోత్సవాన్ని జరపడానికి ఎంచుకున్నారు. ప్రభుత్వాలు చట్టాలు ప్రజా వ్యతిరేకముగా ఉన్నా, రాజ్యాంగాన్ని అతిక్రమించేవిగా ఉన్నా, అవి చెల్లవని చెప్పే అధికారము రాజ్యాంగ ధర్మాసనాలకు ఉన్నది .. సుప్రీం కోర్టు ఇచ్చే తీర్పులకు కూడా చట్ట హోదా ఉంటుంది. అయితే కోర్టులలో కేసుల నమోదు రేటు రాను రాను పెరుగు తున్నది. న్యాయమూర్తుల కొరత ఉన్నందున కేసుల పరిష్కారము సత్వరము జరుగక, చాలా కాల వ్యవధి పడుతున్నది. ఒక్క అమాయకుడికి కూడా అన్యాయము జరగకూడదన్న సూత్రము న్యాయ వ్యవస్థకుపునాది. అందుకే న్యాయము అందడంలో జాప్యము కారణంగా చాలామంది కోర్టుల్ని ఆశ్రయించడానికి సందేహిస్తున్నారనేది వాస్తవం. అయితే న్యాయవాద వృత్తిలో ఉన్న వారంతా చట్టబద్ధముగా సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా ప్రజల్ని చైతన్యపరచాల్సిన అవసరము ఉన్నది. ఈ మేరకు ప్రజల్లో విశ్వాసము పెంపొందించగలగాలి. భాదితుల హక్కులను కాపాడటం. తీవ్రమైన నేరాలను నివారించడం, ప్రపంచంలోని శాంతి, భద్రతలకు భంగం వాటిల్లకుండా చేయడానికి ప్రతి ఒక్కరి భాగస్వామ్య యుత కృషి జరగాలి. అప్పుడే న్యాయ పరిరక్షణ సాకారం అవుతుంది.

రామ కిష్టయ్య సంగన భట్ల

# ఊరి అభివృద్ధి కోసమై మీ బిడ్డనే వస్తున్న సర్పంచ్ అభ్యర్థి జే శివ రాముడు



గద్వాల డిసెంబర్ 04 (ఉదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల కేంద్రంలోని. మానవపాడు గ్రామానికి చెందిన జే శివరాముడు తండ్రి పేరు జె వెంకన్న అను వ్యక్తి గ్రామ ఊరి అభివృద్ధి కోసం సర్పంచ్ అభ్యర్థిగా మానవపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ పెద్దల సమక్షంలో.. వారి సూచన మేరకు సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి జే శివ రాముడు మాట్లాడుతూ గ్రామ సమస్యలపై పూర్తి అవగాహనపై ఉంది అని గ్రామస్తులకుముఖ్యంగా వార్డు సభ్యుల సమస్య పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని.. మీ ఇంట్లో సభ్యుడిగా ఒక తమ్ముడిలా ఒక అన్నలా ఒక కొడుకులా, మీకు తోడు ఉంటానని. గ్రామంలోని సమస్యలను పంచాయతీ అధికారులకు, జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి జే శివరాముడు ప్రకటించారు. కాబట్టి గ్రామ ప్రజలందరూ ఊరి అభివృద్ధి కోసం మార్పు కోసం ఘనమైన అఖండ మెజార్టీతో గెలిపించగలరని కోరుతున్నానని ఆయన అన్నారు. సర్పంచ్ అభ్యర్థిగా నాతోపాటు, ప్రతి వార్డు సభ్యున్ని అత్యధిక మెజార్టీతో గెలిపించి ఊరి అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని జె శివరాముడు అన్నారు. వచ్చిన అవకాశంతో గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని గ్రామ పెద్దల సమక్షంలో ఆయన అన్నారు.

## బీజేపీ పార్టీనీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన చాగపురం యువత

అలంపూర్ డిసెంబర్ 05 (ఉదయం ప్రతినిధి) అలంపూర్ నియోజకవర్గం



ఇటిక్యాల మండలం చాగపురం గ్రామంలో పరశురాముడు అనే బిజెపి యువకుడు, అతనితో పాటు 40 మంది బిజెపి కార్యకర్తలు శుక్రవారం శాంతినగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీలో చేరడం జరిగింది. వారందరికీ అలంపూర్ మాజీ శాసనసభ్యులు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్.ఎస్.ఎ. సంపత్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల మండలాధ్యక్షులు రుకుమానంద రెడ్డి, ఇటిక్యాల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ సభ్యులు చాందు, లింగన్న, అల్లా బాకస్, ఆంజనేయులు, గొల్ల రామకృష్ణ, గోవర్ధన్, తదితరులు ఉన్నారు.


# రెండో విడత ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని పరిశీలించిన అధికారులు



మహబూబ్ నగర్ డిసెంబర్ 4( ఉదయం ప్రతినిధి)మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బందికి రెండో విడత ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని సాధారణ ఎన్నికల పరిశీలకురాలు కాత్యాయని దేవి, ఐ. ఏ.ఎస్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి గురువారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ టి పోల్ పోర్టల్ ద్వారా మొదటి విడత ఎన్నికల విధులు నిర్వహించే పిఓ, ఓపిఓలకు రెండో విడత ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు తెలిపారు.మొదటి విడత గండీడ్,మహమ్మదా బాద్,నవాబ్ పేట,రాజాపూర్,మహబూబ్ నగర్ మండలాలలోని 139 గ్రామ పంచాయతీలు, 1188 వార్డులకు పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓపిఓలకు ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించినట్లు ఆమె స్పష్టం చేశారు. ఎన్నికల సంగం నియమావళిని పరిగణనలోకి తీసుకొని పారదర్శకంగా ర్యాండమైజేషన్ చేపట్టామని పరిశీలకులు వివరించారు. పిఓలు 1426 మంది, ఓపిఓలు 1671 మంది కలిపి మొత్తం 3097 మంది సిబ్బందిని 20 శాతం రిజర్వ్ తో కలిపి రాండమైజేషన్ ద్వారా పోలింగ్ విధులు కేటాయించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,ఆర్.డి. ఓ నవీన్,ట్రైనీ డి.పి. ఓ నిఖిలశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహ విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అందజేయాలి: జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా

గద్వాల డిసెంబర్ 05 (ఉదయం ప్రతినిధి)వసతి గృహ విద్యార్థులకు శుభ్రతతో కూడిన రుచికరమైన ఆహారాన్ని అందజేయాలని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా అన్నారు. శుక్రవారం



జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహాన్ని జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలోని వంటగదిని, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం తిన్నారు. వసతి గృహాన్ని చక్కగా నిర్వహిస్తుండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు చదువులో రాణించి 100% ఫలితాలు సాధించాలని సూచించారు. జిల్లాలో ఇటీవల కొన్ని వసతి గృహాల్లో ఆహారం కలుషితమై విద్యార్థులు కొందరు అస్వస్థతకు గురైన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని అలాంటివి పునరావృతం కాకుండా తరచూ ఆకస్మిక తనిఖీలు చేస్తూ, తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# రెండవ విడత పోలింగ్ సిబ్బంది కేటాయింపు ప్రక్రియ పూర్తి: జిల్లా కలెక్టర్



గద్వాల డిసెంబర్ 05 (ఉదయం ప్రతినిధి) 2 వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల రెండు విడత పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయింపు ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు.శుక్రవారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల సాధారణ పరిశీలకులు గంగాధర్ తో కలిసి రెండో విడత పోలింగ్ సిబ్బందికి రెండవ ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఐజ, మల్దకల్, వడ్డేపల్లి, రాజోలి మండలాల్లో నిర్వహించనున్న రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో మొత్తం 716 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. వీటిలో విధులు నిర్వర్తించడానికి పీఓలు 716, ఓపీఓలు 1,007 సిబ్బంది మొత్తం 1,723 మందిని రెండవ ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఒక్కో మండలానికి సంబంధించిన గ్రామపంచాయతీలలో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల కోసం అవసరమైన పోలింగ్ అధికారులను ర్యాండమైజేషన్ విధానంలో కేటాయించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు పారదర్శకంగా ఎన్ఐసి సాఫ్ట్ వెర్ వినియోగిస్తూ ఆన్లైన్ లో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ విధుల్లో పాల్గొనే ప్రతి సిబ్బందికీ శిక్షణను అత్యంత పక్కాగా, నిబంధనలకు అనుగుణంగా అందించాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు. జిల్లాలో గ్రామస్థాయి ఎన్నికలను పరదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ శ్రీకాంత్, జెడ్పీ డిప్యూటీ సి.ఈ.ఓ నాగేంద్రం, ఈడియం శివ,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.సమస్యలను పరిష్కరించకుంటే ఎన్నికలను బహిష్కరిస్తాంవెల్దండ డిసెంబర్ 5 (వు దయం ప్రతినిధి) మండల పరిధిలోని చెదురుపల్లి గ్రామపంచాయతీ బుగ్గ కాల్వ తాండ లో రోడ్లు, డ్రైనేజీ,, పారిశుద్ధం, త్రాగునీటి వసతి, బస్సు సౌకర్యం తదితరు సమస్యలు ప్రభుత్వం తీర్చకుంటే పంచాయతీ ఎన్నికలను బహిష్కరిస్తామని తాండ్రవాసులు శుక్రవారం చెదురుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు అనంతరం పంచాయతీ కార్యదర్శి వినతి పత్రం అందించారు గత ఎంతో కొంతకాలంగా సమస్యలు పరిష్కరించాలని అధికారులకు విన్నవించిన ఫలితం లేకపోయిందని తాండవాసులవంత ఏకమై నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తండా యువకులు దేవేందర్, రాజు బిక్షపతి, రమేష్, శ్రీను ,అనిల్, సురేష్, తరుణ్, నాగ, శివ, రవి , హరి నవీన్ అయ్యా తదితరులు ఉన్నారు

# పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన అవసరం



గద్వాల డిసెంబర్ 05 (ఉదయం ప్రతినిధి)గ్రామపంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వర్తించే అధికారులకు పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన అవసరమని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ విధులు నిర్వహించే రిటర్నింగ్, ప్రిసైడింగ్ అధికారులకు శుక్రవారం గద్వాలలోని ప్రభుత్వ అభ్యసన, బాలికల ఉన్నత పాఠశాలల్లో నిర్వహిస్తున్న రెండో దశ శిక్షణను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా గ్రామ పంచాయతీల ఐదేళ్ల అభివృద్ధికి ఎన్నుకునే సర్పంచి, వార్డు సభ్యుల పదవులకు నిర్వహిస్తున్న ఈ ఎన్నికలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. పోలింగ్ లో ప్రతి ఒక్క ఓటు ముఖ్యమేనని తెలుసుకోవాలన్నారు. ఓటర్లు తమ ఓటు గల్లంతయిందని, ఇతర సమస్యలు చెప్పకుండా ముందుగానే పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ నిర్వహణకు సంబంధించి ఏమైనా సందేహాలు ఉంటే ముందుగానే మాస్టర్ ట్రైనర్స్ ను అడిగి పరిష్కరించుకోవాలన్నారు. ఈ శిక్షణలో బ్యాలెట్ బాక్స్ లను తెప్పించి మాదిరి పోలింగ్ కూడా చేస్తారన్నారు. ఎన్నికల విధులు నిర్వర్తించే జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన అధికారులకు మొదటి విడత ఎన్నికలు జరిగే ఆయా మండలాల్లోని గ్రామాల్లో ఓటు హక్కు ఉంటే ఫామ్ 14 ఇవ్వడం జరుగుతుందని, ఈ దరఖాస్తులను పూరించి సంబంధిత ఎంపీడీవో కార్యాలయాల్లో అందజేస్తే ఈనెల 8వ తేదీన పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఇతర జిల్లాలకు చెందిన సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కోసం తమ జిల్లాల్లోనే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా జాగ్రత్తగా అన్ని అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ప్రశాంత వాతావరణంలో గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం శిక్షణకు హాజరైన అధికారుల హాజరు పట్టికను పరిశీలించి నిర్వాహకులకు తగు సూచనలు చేశారు. ఈ పర్యటనలో గద్వాల ఎంపీడీవో శైలజ, ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమంటూ...బీజేపీ పార్టీనీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన చాగపురం యువతఅలంపూర్ డిసెంబర్ 05 (ఉదయం ప్రతినిధి)అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం చాగపురం గ్రామంలో పరశురాముడు అనే బిజెపి యువకుడు, అతనితో పాటు 40 మంది బిజెపి కార్యకర్తలు శుక్రవారం శాంతినగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీలో చేరడం జరిగింది.వారందరికీ అలంపూర్ మాజీ శాసనసభ్యులు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్.ఎస్.ఏ. సంపత్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సర్పంచు ఎన్నికలలో పార్టీ మద్దతు తెల్పిన వారి గెలుపుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల మండలాధ్యక్షులు రుకుమానందరెడ్డి, ఇటిక్యాల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ సభ్యులు చాందు, లింగన్న, అల్లా బాకస్, ఆంజనేయులు, గొల్ల రామకృష్ణ, గోవర్ధన్, తదితరులు ఉన్నారు.

## సమస్యలను పరిష్కరించకుంటే ఎన్నికలను బహిష్కరిస్తాం

వెల్దండ డిసెంబర్ 5 (వు దయం ప్రతినిధి) మండల పరిధిలోని చెదురుపల్లి గ్రామపంచాయతీ బుగ్గ కాల్వ తాండ లో



రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధం, త్రాగునీటి వసతి, బస్సు సౌకర్యం తదితరు సమస్యలు ప్రభుత్వం తీర్చకుంటే పంచాయతీ ఎన్నికలను బహిష్కరిస్తామని తాండ్రవాసులు శుక్రవారం చెదురుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు అనంతరం పంచాయతీ కార్యదర్శి వినతి పత్రం అందించారు గత ఎంతో కొంతకాలంగా సమస్యలు పరిష్కరించాలని అధికారులకు విన్నవించిన ఫలితం లేకపోయిందని తాండవాసులవంత ఏకమై నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

# నేడు పోలింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం



వెల్దండ డిసెంబర్ 5 (వు దయం ప్రతినిధి) మండల కేంద్రంలోని ఆకృతి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఉదయం 9:30 కు పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని పోలింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎన్నికల ప్రత్యేక అధికారి ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి తెలిపారు ఈనెల 11న జరగనున్న పంచాయతీ ఎన్నికల కు 270 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎన్నికల సజావుగా జరిగేందుకు అధికారులకు శిక్షణ కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు నేటి నుండి మండల పరిషత్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు

## నిర్మాణ పనులను పరిశీలించిన కాపు నేతలు పెంటయ్యా, ఈవి శ్రీనివాస్ రావు



హనుమకొండ, డిసెంబరు 05 (ఉదయం జిల్లా ప్రతినిధి) :జిల్లా మున్నూరు కాపుల నూతన భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ₹7 కోట్ల రూపాయల నిధులు తో పనులకు శ్రీకారం చుట్టింది. వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు, కాపు పెద్దలు కటకం పెంటయ్య, రాష్ట్ర కాపు నాయకులు ఇ.వి. శ్రీనివాస్ రావు, సూపర్వైజర్ లక్ష్మణ్ తో కలిసి నిర్మాణ పనులను పరిశీలించి, భవన నిర్మాణ పురోగతిపై సమగ్రంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో మాడిశెట్టి రాజకుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.508 కోట్ల 84 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



వరంగల్, డిసెంబరు 05 (ఉదయం జిల్లా ప్రతినిధి): రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి శుక్రవారం రోజున నర్సంపేట పట్టణంలో ప్రజాపాలన విజయోత్సవ సభలో పాల్గొనడానికి విచ్చేసిన సందర్భంగా శుక్రవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి,మంత్రులు ఇతర ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో కలిసి ఈరోజు సుమారు రూ.508 కోట్ల 84 లక్షల వ్యయంతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, అనసూయ సీతక్క, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ రామ చంద్రునాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం డి రియాజ్, ఎం పి బలరాం నాయక్, ఎమ్మెల్సీ లు బస్వరాజు సారయ్య , పింగిలి శ్రీపాల్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, డాక్టర్ మురళి నాయక్, రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రూ. 56.40 కోట్ల వ్యయంతో నర్సంపేట నుండి నెక్కొండ హెచ్ఎం రోడ్డు 2ఎల్ +పీఎస్ / 4ఎల్ లైన్ల రహదారికురూ. 82.56 కోట్లతో హనుమకొండ -నర్సంపేట- మహబూబాబాద్ హెచ్ఎం రోడ్డు నాలుగు లైన్ల రోడ్డుకు నర్సంపేటలో రూ. 26 కోట్లతో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులకు,రూ.130.00 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల మరియు వసతి గృహముల నిర్మాణ పనులకు, రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణ పనులకు, నర్సంపేట పట్టణంలో రూ. 20.కోట్లతో అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, బీటీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులకు,రూ.17.28 కోట్ల వ్యయంతో నర్సంపేట నుండి పాకాల హెచ్ఏఎం రోడ్డు 2ఎల్ +పీఎస్ లైన్ల పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

## రామ్ రెడ్డి పల్లి గ్రామంలో ఏకగ్రీవ సర్పంచ్ సన్మానించిన ఎంపీ డీకే అరుణ

ఊర్కొండ న్యూస్ 5ఉదయం ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం రామ్ రెడ్డి పల్లి గ్రామంలో ఏకగ్రీవంగా సర్పంచ్ ని ఎన్నుకున్న సందర్భంగా ఈ



రోజు పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ బీజేపీరాష్ట్ర నాయకులు ముచర్ల జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో రామ్ రెడ్డి పల్లి సర్పంచ్ ఓర్సు అలివేలు ఆంజనేయులు ఉప సర్పంచ్ మరియు వార్డ్ సభ్యు లు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. రామ్రెడ్డి పల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడపాలని మీకు ఎల్లప్పుడూ నా సహకారం ఉంటుంది అని హామీ ఇవ్వడం జరిగింది.

# గుణగుంట్ల పల్లి సర్పంచ్ ను శుభాకాంక్షలు తెలిపిన రిపోర్టర్స్ అమీర్ ఇబ్రహీం



ఊర్కొండ న్యూస్ 5ఉదయం ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం గుణగుండ్ల పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ రమేష్ నాయక్ ను ఉదయం రిపోర్టర్ అమీర్. నిజం రిపోర్టర్ ఇబ్రహీం మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాల్వాతో. సన్మానించడం జరిగింది

## సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయరాదు.. ఎస్సై ముత్యం రాజేందర్

యపర్తి డిసెంబర్ 5 (ఉదయం ప్రతినిధి): గ్రామపంచాయతీ 02వ సాధారణ ఎన్నికలు-2025 నేపథ్యంలో రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టే



వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని రాయపర్తి ఎస్సై ముత్యం రాజేందర్ హెచ్చరించారు.మండలంలోని 40 గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రజలు, రాజకీయ పార్టీల నేతలు, కార్యకర్తలు, యువత ఈ విషయాన్ని గమనించాలన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. మండలంలోని అన్ని గ్రామాల వాట్సప్ గ్రూపులు, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్, ఎక్స్ లలో అభ్యంతరకరమైన పోస్టులు పెట్టవద్దని సూచించారు.రాజకీయపరమైన వ్యాఖ్యలు చేసినా, కించపరిచేలా మాట్లాడినా, రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళిని ఉల్లంఘించినా చట్టపరమైన చర్యలు కఠినంగా ఉంటాయని అన్నారు.

# పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి: ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి..



రాయపర్తి డిసెంబర్ 5(ఉదయం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి రెడ్డి అన్నారు. శుక్రవారం బంధన పెల్లి కొత్తూరు ఏకే తండా, పేర్కవేడు,గట్టికల్, ఊకల్ , పానిషీ తండ, జగనాథపల్లి దుబ్బ తండ గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో ప్రాథమిక వసతుల అభివృద్ధి, మహిళల సంక్షేమం,పేదల కోసం అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తీర్ణ, మహిళల సాధికారత, తెగల సంక్షేమం ,శుద్ధి నీటి సమస్యలు, రోడ్డు సౌకర్యాలు, విద్యుత్ సమస్యలు, పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే ప్రజలకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సునీత రమేష్, కందికట్ల స్వప్న సంతోష్, హలావత్ సోమల నాయక్, తీగల సాయిలు చెవ్వ హేమలత కాశినాదం, బానోత్ లీలహరి సింగ్ , దేదవతి గోపాల్ వీరికి మీ అమూల్యమైన ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హామ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ పుల్కనూరి దామోదర్, నంగునూరి అశోక్, మాజీ మండల అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్ ,మండల నాయకులు ఉల్లెంగల నర్సయ్య, యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్.

## జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ లో పాపన్నపేట రెండు బహుమతులు

(ఉదయం ప్రతినిధి)పాపన్నపేట, డిసెంబర్ 5 జిల్లా కేంద్రమైన మెదక్ లో నిర్వహించిన జిల్లా సైన్స్ ఫెయిర్ లో మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాల రెండు బహుమతులు దక్కించుకుంది. పాపన్నపేట ఉన్నత పాఠశాల నుండి నాలుగు ఎగ్జిబిట్లు ప్రదర్శించగా రెండు బహుమతులను గెలుచుకున్నాయి, సృజనాత్మక గణిత



నమూనా జూనియర్ విభాగంలో వై అభిలాష్ జిల్లాస్థాయిలో రెండవ బహుమతి దక్కించుకోగా గైడ్ టీచరుగా ఎస్ రవికాంత్ వ్యవహరించారు, హెల్త్ అండ్ హైజిన్ సీనియర్ విభాగంలో జిల్లాస్థాయిలో ఎం దీక్షిత రెండవ బహుమతి దక్కించుకోగా గైడ్ టీచరుగా ఇందిరా వ్యవహరించారు.

# రైతు పండించిన ధాన్యంలో శివరామ క్షేత్రం ఆలయానికి బస్తా ధాన్యం విరాళం

### రైతు అన్న అశోక్ పద్మ దంపతులు



ఖానాపురం, డిసెంబర్ 5 (ఉదయం ప్రతినిధి):మండలంలోని ధర్మారావుపేట గ్రామంలోని శివరామ క్షేత్రం ఆలయానికి రైతు అన్న అశోక్ పద్మ దంపతులు ఖరీఫ్ సీజన్లో పండించిన ధాన్యంలో బస్తా ధాన్యమును ఆలయానికి విరాళంగా అందజేసినట్లు ఆలయ చైర్మన్ నడిపెల్లి రాజేశ్వర్ రావు తెలిపారు. ఆలయానికి ధాన్యమును అందించిన దంపతులకు ఆలయ అర్చక స్వామి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యంలో రైతుకు తోచిన సహాయంను ఆలయానికి విరాళంగా సమర్పించాలని గ్రామ రైతులను ఆలయ కమిటీ చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చక స్వామి, ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ పి హెచ్ సి లో కుటుంబ నియంత్రణ వారోత్సవం విజయవంతం

డిసెంబర్ 5 (ఉదయం ప్రతినిధి ) ఈ రోజు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ధర్మసాగర్ లో కుటుంబ నియంత్రణ వారోత్సవాలలో భాగంగా 05.12.2025 రోజున 27 వ్యాసెక్టమీ ఆపరేషన్లు చేయడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ అల్లం అప్పయ్య ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ శ్రీ కృష్ణారావు శస్త్ర చికిత్స నిపుణులు, డాక్టర్ అరుణ మండల వైద్యాధికారి, పల్లె డాక్టర్లు: డాక్టర్ అలేఖ్య, డాక్టర్ పుట్ట మహేందర్ రావు, సీనియర్ అసిస్టెంట్ రాధిక, సూపర్వైజర్లు కె రామ్మోహన్రావు, సులోచన, ప్రసన్న.

# అభివృద్ధి చేస్తా ఆశీర్వదించండి .. సర్పంచ్ అభ్యర్థి గారె సహేంద్ర బిక్షపతి



రాయపర్తి డిసెంబర్ 5 (ఉదయం ప్రతినిధి): రాయపర్తి గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థి గా గారె సహేంద్ర బిక్షపతి ఇంటింటి, రైతు కల్లాల లో ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలుపరిష్కరించడంలో ముందుంటామన్నారు. గ్రామంలో ప్రధాన సమస్య అయిన త్రాగునీటి, విద్యుత్, రోడ్లు, విద్య, వైద్యం సమస్య అయినా తీర్చడాన్ని గ్రామ అభివృద్ధి తోడు పడతానని అభ్యర్థి గారె సహేంద్ర బిక్షపతి ఇంటింటా బాల్ పట్టుకొని ప్రచారం చేస్తుంటే ప్రతి వాడలో తిరుగుతూ తప్పకుండా మీ అమూల్యమైన ఓటు నాకే వేసి మా గ్రామ భాగస్వామ్యం అవ్వాలని అభ్యర్థి కోరారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఎండి గౌస్ ఖాన్, ఆకారపు శంకర్, మాజీ ఉపసర్పంచ్ ఎండి మహమ్మద్, ఐత లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## బిజినెస్

### అమెరికాకు మూడు రెట్లు పెరిగిన స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు



అంతర్జాతీయ వాణిజ్యంలో సవా ళ్లు ఉన్నప్పటికీ, ఈ ఏడాది అక్టోబర్‌లో మనదేశం నుంచి అమెరికాకు స్మార్ట్‌ఫోన్ల ఎగుమ తులు మూడు రెట్లు పెరిగి 1.47 బిలియన్ డాలర్ల(రూ. 13.26 వేల కోట్ల)కు చేరుకున్నాయి. గతేడాది అక్టోబర్‌లో వీటి ఎగుమతుల విలువ 0.46 బిలియన్ డాలర్లు(రూ. 4,150 కోట్లు)గా ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్–అక్టోబర్ మధ్య కాలంలో అమెరికాకు స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 10.78 బిలియన్ డాలర్ల(రూ. 97 వేల కోట్లకు పైగా) పెరిగాయి. గత సంవత్సరం ఇదే కాలంలో 3.60 బిలియన్ డాలర్లు(రూ. 32.5 వేల కోట్లు)గా ఉందని డేటా పేర్కొంది. అమెరికా ప్రభుత్వం విధించిన అధిక టారిఫ్ సంబంధిత అనిశ్చితులు డిమాండ్, ధరలపై ప్రభావం చూపే ప్రమాదం ఉన్నప్పటికీ స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు స్థిరంగా ఉన్నాయని ఓ అధికారి తెలిపారు. ప్రధాన కంపెనీలు ముఖ్యంగా యాపిల్ చైనా నుంచి భారత్‌కు ఉత్పత్తిని మార్చడం వల్ల మన దేశం నుంచి ఎక్కువ ఎగుమతులు నమోదవుతున్నాయి. ఇదే సమయంలో భారత ప్రభుత్వం స్థానిక తయారీకి విధానాలు, ప్రోత్సాహకాలతో మద్దతివ్వడంతో హై–ఎండ్ స్మార్ట్‌ఫోన్‌లు ఇప్పుడు మనదేశంలోనే తయారవుతున్నాయి. పెరుగుతున్న తయారీ, సరఫరా కారణంగా భారత్‌లో ఉత్పత్తి పెరిగి ఎగుమతుల సామర్థ్యం ఊపందుకుంది. మరోవైపు ప్రపంచ వాణిజ్యంలో నెలకొన్న ఉద్రిక్తతలు అమెరికా కొనుగోలుదారులకు భారత్ నుంచి ఎక్కువ కొనేందుకు కారణమయ్యాయి. ఈ పరిణామాలు యాపిల్‌తో పాటు శాంసంగ్, మోటొరోలా వంటి ఇతర స్మార్ట్‌ఫోన్ బ్రాండ్లు కూడా భారత్ నుంచి ఎగుమతులు పెంచేందుకు దోహదపడ్డాయి.

### ఇండిగో విమానాల రద్దుపై డీజీసీఏ దర్యాప్తు



ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో విమానాల రద్దు, ఆలస్యంపై నియంత్రణ సంస్థ డీజీసీఏ బుధవారం దర్యాప్తును ప్రారంభించింది. ప్రస్తుత పరిస్థితికి కారణాలు, విమానాల రద్దు, ఆలస్యాన్ని తగ్గించేందుకు తీసుకున్న ప్రణాళికలు, చర్యలపై వివరణ ఇవ్వాలని కోరింది. డీజీసీఏ ఎప్పటికప్పుడు పరిస్థితులు, పరిణామాలను పరిశీలిస్తోందని, ప్రయాణీ కులకు కలిగే అసౌకర్యాన్ని తగ్గించేందుకు విమానాల రద్దు, ఆలస్యాన్ని తగ్గించేందుకు ఇండిగోతో ఎప్పటికప్పుడు సంప్రదిస్తున్నట్టు అధికారులు తెలిపారు. ఇటీవల ఇండిగో ఇచ్చిన పనితీరుపై సమాచారం ప్రస్తావించిన డీజీసీఏ, నవంబర్‌లో మొత్తం 1,232 విమానాలను రద్దు చేసింది. వీటిలో సిబ్బంది, కొత్త ఎఫ్‌డీటీఎల్ నిబంధనల పరిమితుల కారణంగా 755 విమానాలు ఉన్నాయని తెలిపింది. అలాగే, విమానాశ్రయాల పరిమితుల కారణంగా 258, ఎయిర్ ట్రాఫి కంట్రోల్ వ్యవస్థ వైఫల్యం కారణంగా 92 విమానాలు, ఇతర కారణాలతో మరో 127 విమానాలు రద్దు అయ్యాయని ఇండిగో వివరించినట్టు డీజీసీఏ వెల్లడించింది. కాగా, దేశంలోనే అతిపెద్ద విమానయాన సంస్థగా ఉన్న ఇండిగో బుధవారం ఒక్కరోజే వివిధ ఎయిర్‌పోర్టులలో 100కి పైగా విమానాలను, రెండు రోజుల వ్యవధిలో 300కి పైగా విమానాలను రద్దు చేసింది. సిబ్బంది కొరత కారణంగా కొన్ని విమానాలను ఆలస్యంగా నడుపుతున్నట్టు, అనేక సేవల్లో అంతరాయం ఏర్పడిందని, కార్యకలాపాలను మరో 48 గంటల్లో సరిదిద్దనున్నట్టు ప్రకటించింది.

# బీమా కవచ్, ప్రొటెక్షన్ ప్లస్.. ఎల్ఐసీ నుంచి రెండు కొత్త స్కీమ్స్

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన చేసింది. మరో రెండు కొత్త పథకాల్ని ఆఫర్ చేస్తోంది. వీటిల్లో ఎల్ఐసీ బీమా కవచ్– నాన్ పార్టిసిపేటింగ్, నాన్ లింక్డ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్ ఒకటి.ఇది ప్యూర్ రిస్క్ కవరేజీ అందిస్తుంది. మరొకటి ఎల్ఐసీ ప్రొటెక్షన్ ప్లస్ స్కీమ్.. ఇది నాన్ పార్టిసిపేటింగ్, లింక్డ్ లైఫ్ ఇన్సూరెన్స్ సేవింగ్స్ ప్లాన్. ఈ రెండు ప్రొడక్ట్స్.. భారతదేశంలోని పౌరులు మాత్రమే కొనుగోలు చేసేందుకు వీలుంటుంది. ఇది ఎల్ఐసీ ఉత్పత్తుల శ్రేణిని మరింత మెరుగుపరుస్తుందని.. ఇంకా మార్కెట్ ఉనికిని మరింత విస్తరించి బలోపేతం చేస్తుందని ఎల్ఐసీ నమ్ముతోంది. ఎల్ఐసీ బీమా కవచ్ ప్లాన్ విషయానికి వస్తే ఇది ఇండివిడ్యువల్, నాన్ లింక్డ్, నాన్ పార్టిసిపేటింగ్ ప్యూర్ రిస్క్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్. ప్రధానంగా ఈ ప్లాన్ జీవిత బీమా రక్షణపైనే దృష్టి సారిస్తుంది. ఇక్కడ పాలసీదారు.. పాలసీ వ్యవధిలోనే మరణించినట్లయితే వారి కుటుంబానికి ఆర్థిక భద్రత అందిస్తుందని చెప్పొచ్చు. నాన్ పార్టిసిపేటింగ్ అంటే ఇక్కడ బోనస్ వంటివి ఉండవు. అంటే మెచ్యూరిటీపై బోనస్ లభించదని చెప్పొచ్చు. ఇది మార్కెట్ లింక్డ్ కాదు కాబట్టి.. పెట్టుబడి నష్టభయాలు ఏం ఉండవని తెలుసుకోవాలి. ఈ ప్లాన్ గురించి పూర్తి సమాచారం.. డిసెంబర్ 3న స్కీమ్ లాంచ్ అయిన తర్వాత తెలుస్తుందని చెప్పొచ్చు. ఎల్ఐసీ ప్రొటెక్షన్ ప్లస్ అనేది ఒక సేవింగ్స్ ప్లాన్. ఇది నాన్ పార్టిసిపేటింగ్ స్కీమ్. అయితే బీమా కవచ్‌కు భిన్నంగా ఇది మార్కెట్ లింక్డ్ ఇండివిడ్యువల్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్. అంటే పెట్టుబడిపై నష్టభయం ఉంటుంది. అయితే ఇక్కడ జీవిత బీమా రక్షణ అందిస్తూ.. పొదుపు ప్రయోజనాల్ని కూడా కల్పిస్తోంది. రెండు రకాల ప్రయోజనాలు ఉంటాయన్నమాట. వ్యక్తిగతంగా, అలాగే కుటుంబ పరంగా భద్రత, పెట్టుబడి సదుపాయాల్ని అందిస్తోంది.అంతకుముందు కూడా ఎల్ఐసీ.. అక్టోబర్ నెలలో రెండు కొత్త ప్రొడక్ట్స్ తీసుకొచ్చింది. అవి మహిళల కోసం ఉద్దేశించిన ఎల్ఐసీ బీమా లక్ష్మి ఒకటి కాగా.. మరొకటి ఎల్ఐసీ జన్ సురక్షా ప్లాన్. ఇవి ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయి. ఇప్పుడు రెండు కొత్త పథకాల గురించి పూర్తి సమాచారం కోసం ఇంకొక్క రోజు ఎదురు చూడాలి. ఎల్ఐసీ ఇటీవల జులై– సెప్టెంబర్ త్రైమాసికంలో రూ. 10,098 కోట్ల నికర లాభం ప్రకటించింది. ఇది అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఇదే సమయంతో పోలిస్తే 31 శాతం ఎక్కువ. నికర ప్రీమియం ఆదాయం రూ. 1,26,930 కోట్లుగా నమోదైంది. ఎల్ఐసీ షేర్ ధర సెషన్‌లో స్వల్పంగా పెరిగి రూ. 883 వద్ద ముగిసింది. మార్కెట్ విలువ రూ. 5.59 లక్షల కోట్లుగా ఉంది.




## హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బంగారం-వెండి ధరలు సడన్ డ్రాప్

హైదరాబాద్‌లోని బులియన్ మార్కెట్ ఈరోజు ఒక్కసారిగా మార్పు చెందింది. అంతర్జాతీయ మార్కెట్ ట్రెండ్స్ మరియు స్థానిక డిమాండ్ కారణంగా బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి. ఈ మార్పు రత్నాల షాపుల్లో కొనుగోలుదారుల్లో ఉత్సాహాన్ని రేకెత్తిస్తోంది. ముఖ్యంగా, పండుగలు, వివాహాల సీజన్‌లో ఇలాంటి డ్రాప్ ఎంతో ప్రయోజనకరంగా మారుతుంది. మార్కెట్ విశ్లేషకులు ఈ తగ్గుదల తాత్కాలికమేనని, త్వరలో మళ్లీ పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. 24 క్యారెట్ బంగారం ధరలు ఈరోజు గణనీయంగా పడిపోయాయి. 10 గ్రాములకు రూ.220 తగ్గి, ఇప్పుడు రూ.1,30,360కు చేరాయి. ఈ మార్పు పెద్ద మొత్తంలో కొనుగోలు చేసే వారికి పెద్ద లాభంగా మారింది. గత కొన్ని రోజుల్లో ధరలు ఎక్కువగా ఉండటంతో, ఇప్పుడు ఇది సరైన సమయంగా మారింది. రత్నాల డిజైనర్లు కూడా ఈ రేట్లతో కొత్త మోడల్స్‌ను తయారు చేయడంలో ఆసక్తి చూపుతున్నారు. 22 క్యారెట్ పసిడి ధరలు కూడా ఇదే రీతిలో తగ్గాయి. 10 గ్రాములకు రూ.200 పతనమై, ఇప్పుడు రూ.1,19,500 పలుకుతోంది. ఈ రేట్ గ్రామ జ్యువెలరీలకు మరింత అందుబాటులా మారింది. సాధారణ కొనుగోలు దారులు ఈ అవకాశాన్ని పొందుతున్నారు. మార్కెట్ ట్రేడర్లు ఈ తగ్గుదలకు గ్లోబల్ ఎకనామిక్ ఫ్యాక్టర్లను కారణంగా చెబుతున్నారు. వెండి ధరలు కూడా గణనీయంగా తగ్గాయి, కేజీకి రూ.1,000 పడిపోయి రూ.2,00,000గా ఉన్నాయి. ఇది ఇండస్ట్రియల్ యూస్‌లో వెండిని ఉపయోగించే వ్యాపారులకు మంచి వాతావరణాన్ని సృష్టించింది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ ధరలు దాదాపు సమానంగానే ఉన్నాయి. ఈ మార్పు మొత్తం దక్షిణ భారత మార్కెట్‌కు ప్రభావం చూపుతోంది.



# ఆస్ట్రేలియా గడ్డపై రూట్ తొలి సెంచరీ.. ఊపిరి పీల్చుకున్న వెటరన్ ఓపెనర్

సుదీర్ఘ ఫార్మాట్‌లో పరుగుల వరద పారిస్తున్న ఇంగ్లండ్ స్టార్ జో రూట్ తన కల సాకారం చేసుకున్నాడు. ఆస్ట్రేలియా గడ్డపై ఏళ్లుగా ఊరిస్తూ వస్తున్న శతకాన్ని అందుకున్నాడు. యాషెస్ సిరీస్‌లో రెండోదైన గబ్బా టెస్టులో సమయోచిత సెంచరీతో చెలరేగాడు రూట్. ప్రధాన ఆటగాళ్ల వైఫల్యంతో మరోసారి కుప్పకూలేలా కనిపించిన జట్టును ఆదుకుంటూ ఆసీస్ గడ్డపై తొలిసారి వంద కొట్టాడీ రన్ మెషీన్. పింక్ బాల్ టెస్టులో ఒత్తిడిలోనూ పట్టుదల కనబరిచి.. 181 బంతుల్లో మూడంకెల స్కోర్ చేరుకున్నాడు ఇంగ్లండ్ స్టార్. యాసెస్‌లో ఇంగ్లండ్ స్టార్ జో రూట్ సెంచరీ చేయకుంటే తాను మెల్‌బోర్న్ క్రికెట్ మైదానంలో నగ్నంగా నడుస్తానని వెల్లడించాడు. 'ఆల్ ఓవర్ బార్ ది క్రికెట్' అనే పాడ్‌కాస్ట్ షోలో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా 'యాషెస్ ఆల్‌టైమ్ జట్టు'లో రూట్ పేరు లేకపోవడాన్ని అతడు తప్పుపట్టాడు. ఫ్యాబ్ 4లో ఎవరికీ అందనంత ఎత్తులో ఉన్న రూట్‌ను పక్కన పెట్టడం అవివేకమని హేడెన్ అన్నాడు. అంతటితో ఆగకుండా ఎవరూ ఊహించని కామెంట్ చేశాడీ వెటరన్. 'ఇంగ్లండ్ స్క్వాడ్‌లో అన్నివిధాల ఉపయుక్తమైన క్రికెటర్ రూట్. మీరు అతడిని ఆల్‌టైమ్ టీమ్‌లో తీసుకోకపోవడం నన్ను ఆశ్చర్యానికి గురి చేసింది. ప్రస్తుతం రూట్ సగటు 40. అత్యధిక స్కోర్ 180. ఈ వేసవిలో ఆసీస్‌పై అతడు సెంచరీ కొట్టకుంటే నేను ఎంసీజీలో నగ్నంగా నడుస్తాను' అని ఆల్‌ఓవర్ బార్ ది క్రికెట్ పాడ్‌కాస్ట్‌లో హేడెన్ పేర్కొన్నాడు. హేడెన్ చేసిన కామెంట్స్‌పై అతడి కూతురు గ్రేస్ హ్యారిస్ ఫన్నీగా స్పందించింది. 'ప్లీజ్ రూట్.. సెంచరీ కొట్టు' అని కామెంట్ చేసింది.



**మూడుసార్లు 80 ల్లోనే**

ఇతర జట్లపై చెలరేగిపోయే ఈ సొగసరి బ్యాటర్ ఆస్ట్రేలియాలో ఒక్క సెంచరీ కొట్టలేదు. గత 27 ఇన్నింగ్స్‌ల్లో 35.68 సగటుతో 892 రన్స్ చేశాడంతే. మూడుసార్లు రూట్ 80 ల్లోనే ఔటయ్యాడు. దాంతో, ఈసారైనా కంగారూ నేలపై శతకం బాదాలనే కసితో ఉన్నాడీ నంబర్ 1 బ్యాటర్. యాషెస్ సిరీస్ 2025–26 ఈ ఏడాది నవంబర్ 21 నుంచి జనవరి 8 వరకూ జరుగనుంది. అయితే.. గత మూడు పర్యాయాలు కంగారూ గడ్డపై ఇంగ్లండ్ జట్టు ఓడిపోతూ వస్తోంది. 2011 తర్వాత ఇంగ్లీష్ టీమ్ అక్కడ ఒక్కటంటే ఒక్క టెస్టు గెలువలేదు. సో.. ఈ చెత్త రికార్డును చెరిపేయాలని బెన్ స్టోక్స్ బృందం అనుకుంటోంది.

**5 పరుగులకే 2 వికెట్లు**

గబ్బా టెస్టు ఆరంభంలోనే ఇంగ్లండ్‌కు మిచెల్ స్టార్క్ పెద్ద షాకిచ్చాడు. ఓపెనర్ బెన్ డకెట్(0), ఓలీ పోప్(0)లను ఔట్ చేసి.. పర్యాటక జట్టును ఒత్తిడిలో పడేశాడు. 5 పరుగులకే 2 వికెట్లు పడిన అనంతరం క్రీజులోకి వచ్చిన రూట్.. కీలక ఇన్నింగ్స్ ఆడాడు. మరో ఓపెనర్ జాక్ క్రాలే(76)తో కలిసి జట్టును ఆదుకుంటూ స్కోర్‌బోర్డును నడిపించాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా ఓపికగా ఆడిన రూట్181 బంతుల్లో కంగారూ గడ్డపై మొదటి శతకం సాధించాడు.

### చరిత్ర సృష్టించిన మిచెల్ స్టార్క్



ఆసీస్ స్పీడ్ గన్ మిచెల్ స్టార్క్ చరిత్ర సృష్టించాడు. టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన లెఫ్ట్ ఆర్మ్ పేసర్‌గా పాకిస్తాన్ దిగ్గజం వసీం అక్రమ్ రికార్డును బద్దలు కొట్టాడు. యాషెస్ సిరీస్ రెండో టెస్ట్ తొలి రోజు ఇది జరిగింది. హ్యారీ బ్రూక్ వికెట్ తీయడంతో స్టార్క్ ఖాతాలో ఈ రికార్డు వచ్చి చేరింది. వసీం అక్రమ్ 104 టెస్ట్‌ల్లో 414 వికెట్లు తీయగా.. స్టార్క్ 102వ టెస్ట్‌లోనే ఈ ఘనత సాధించాడు.

టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన లెఫ్ట్ ఆర్మ్ పేసర్లు (టాప్–5)

స్టార్క్–415 వసీం అక్రమ్–414 చమింద వాస్–355 బౌల్ట్–317 జహీర్ ఖాన్–311

మ్యాచ్ విషయానికొస్తే.. బ్రిస్బేన్‌లోని గబ్బా వేదికగా ఇవాళే మొదలైన మ్యాచ్‌లో ఇంగ్లండ్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. వారి ఈ సంతోషాన్ని స్టార్క్ ఎంతో సేపు మిగిల్చలేదు. ఓపెనర్ బెన్ డకెట్, అదే స్కోర్ వద్ద (5) వన్ డౌన్ బ్యాటర్ ఓలీ పోప్‌ను డకౌట్ చేశాడు. అనంతరం కొద్ది గ్యాప్ ఇచ్చి హ్యారీ బ్రూక్‌ను (31) పెవిలియన్‌కు పంపాడు. 42 ఓవర్ల తర్వాత ఇంగ్లండ్ స్కోర్ 182/4గా ఉంది. డకెట్, పోప్, క్రాలే, బ్రూక్ ఔట్ కాగా.. జో రూట్ (65), కెప్టెన్ బెన్ స్టోక్స్ (4) క్రీజ్‌లో ఉన్నారు. స్టార్క్ 3 వికెట్లు తీయగా.. మైఖేల్ నెసర్ ఓ వికెట్ దక్కించుకున్నాడు. స్టార్క్ నిప్పులు చెరగడంతో 5 పరుగులకే 2 వికెట్లు కోల్పోయిన ఇంగ్లండ్ ఆతర్వాత కుదురుకుంది. రూట్, క్రాలే అద్భుతమైన భాగస్వామ్యాన్ని నెలకొల్పి మూడో వికెట్‌కు 117 పరుగులు జోడించారు. క్రాలే 76 పరుగుల వద్ద ఉండగా నెసర్ అద్భుతమైన బంతితో క్రాలే వికెట్ తీశాడు. అనంతరం రూట్‌తో జత కలిసిన బ్రూక్ కాసేపు పోరాడాడు. నాలుగో వికెట్‌కు వీరిద్దరు 54 పరుగులు జోడించారు. ఈ దశలో మరోసారి బంతినందుకున్న స్టార్క్ బ్రూక్‌ను బోల్తా కొట్టించి, ఇంగ్లండ్‌ను మరోసారి కష్టాల్లోకి నెట్టేశాడు. రూట్, స్టోక్స్ ఇంగ్లండ్‌ను గౌరవప్రదమైన స్కోర్ దిశగా తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. కాగా, 5 మ్యాచ్‌ల ఈ సిరీస్‌లోని తొలి మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే.

## స్పోర్ట్స్

### 'అతడొక ఆల్ ఫార్మాట్ ప్లేయర్.. ఇకనైనా మారండి'



రాయ్‌పూర్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో వన్డేలో భారత్ ఓటమి పాలైనప్పటికి.. స్టార్ బ్యాటర్ రుతురాజ్ గైక్వాడ్ తన అద్భుత ప్రదర్శనతో అందరిని ఆకట్టుకున్నాడు. ఈ మ్యాచ్‌లో గైక్వాడ్ సూపర్ సెంచరీతో చెలరేగాడు. నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన మహారాష్ట్ర స్టార్.. ప్రత్యర్థి బౌలర్లపై తనదైన శైలిలో విరుచుకుపడ్డాడు. ఈ క్రమంలో గైక్వాడ్ 77 బంతుల్లోనే తన తొలి వన్డే సెంచరీ మార్క్‌ను మార్క్‌ను అందుకున్నాడు. ఓవరాల్‌గా 83 బంతుల్లో 12 ఫోర్లు, 2 సిక్స్‌లతో 105 పరుగులు చేశాడు. ఈ నేపథ్యంలో భారత మాజీ చీఫ్ సెలెక్టర కృష్ణమాచారి శ్రీకాంత్ కీలక వ్యాఖ్యలు చేశాడు. రుతురాజ్ తన సత్తా నిరూపించుకున్నాడని, అతడికి వన్డేల్లో మరిన్ని అవకాశాలు ఇవ్వాలని టీమ్ మెనెజ్‌మెంట్‌ను సూచించాడు. కాగా శ్రేయస్ అయ్యర్ గాయం కారణంగా సఫారీలతో వన్డే సిరీస్‌కు దూరం కావడంతో రుతురాజ్‌కు సెలక్టర్లు పిలుపునిచ్చారు. తొలి వన్డేలో విఫలమైనప్పటికి.. రెండో వన్డేలో మాత్రం కమ్ బ్యాక్ ఇచ్చాడు. సెంచరీతో పాటు విరాట్ కోహ్లితో కలిసి 195 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పాడు. "జట్టు సెలక్షన్ విషయంలో ఇకపై పెద్దగా ప్రయోగాలు చేయరని ఆశిస్తున్నాను . రతురాజ్ అద్భుతమైన ఆటగాడు. అతడికి మూడు ఫార్మాట్‌లలోనూ రాణించే సత్తా ఉంది. కచ్చితంగా రుతురాజ్ ఆల్ ఫార్మాట్ జట్టులో ఉండటానికి అర్హుడు. అతడికి అవకాశాలు ఇవ్వండి. టెస్టుల్లో కూడా సుదీర్ఘ ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఇప్పటికే రంజీ ట్రోఫీలో తనను నిరూపించుకున్నాడు. ఈ మ్యాచ్‌లో అయితే రుతురాజ్ అద్భుతంగా ఆడాడు. భారత జట్టులోకి వచ్చి రాగానే సెంచరీ సాధించడం చాలా సంతోషంగా ఉంది. అతడు తన స్థానాన్ని పదిలం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు. సౌతాఫ్రికా వంటి బౌలింగ్ అటాక్‌పై సెంచరీ కొట్టడం గొప్ప విషయం "అని శ్రీకాంత్ తన యూట్యూబ్ ఛానల్‌లో పేర్కొన్నాడు.

# హైదరాబాద్‌లో అప్‌గ్రాడ్ 'లెర్నింగ్ సపోర్ట్ సెంటర్'లు ప్రారంభం

## – మాదాపూర్, అమీర్‌పేట్లో ఏర్పాటు

హైదరాబాద్, డిసెంబర్ 5, 2025: యువతకు ఉద్యోగోన్నతి కల్పించే నైపుణ్య శిక్షణ అందించడానికి గ్లోబల్ స్కిల్లింగ్ కంపెనీ అప్‌గ్రాడ్ దేశవ్యాప్తంగా 'లెర్నింగ్ సపోర్ట్ సెంటర్ (ఎల్ఎస్సీ)' నెట్‌వర్క్‌ను విస్తరిస్తుంది. అందులో భాగంగా హైదరాబాద్‌లో రెండు కొత్త సెంటర్లను ప్రారంభించింది. ఈ సెంటర్లో ఒకటి మాదాపూర్, రెండు అమీర్‌పేట్లో ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా అప్‌గ్రాడ్ ఆఫ్‌లైన్ సీఓఓ మనిష్ కల్రా మాట్లాడుతూ పైలట్ దశ విజయవంతంగా ముగిసిన తర్వాత పుణే, కోల్‌కతా, ఇండోర్, భోపాల్, బెంగళూరు తదితర నగరాల్లో పదకొండు సెంటర్లను ప్రారంభించామన్నారు. ఈ నెట్‌వర్క్‌ను 2026 మార్చి నాటికి 40 సెంటర్లకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. మెట్రో, టైర్–2 నగరాల్లో ఉన్న విద్యార్థులకు హైబ్రిడ్ లెర్నింగ్‌ను మరింత చేరువ చేయాలన్నదే మా ఉద్దేశమన్నారు. ప్రతి లెర్నింగ్ సపోర్ట్ సెంటర్ డిజిటల్ స్కేలబిలిటీని ఆఫ్‌లైన్ మార్గదర్శకత్వంతో కలిపిన మోడల్‌పై పని చేస్తుందన్నారు. దీని ద్వారా పట్టభద్రులకు, కెరీర్ ప్రారంభ దశలో ఉన్న ప్రొఫెషనల్స్‌కు ప్రాక్టికల్ అనుభవం, మెంటర్‌షిప్, వాస్తవ ప్రపంచ పరిజ్ఞానం లభిస్తుందన్నారు. అభివృద్ధి చెందుతున్న టెక్, జీసీసీ, డిజిటల్–ఫస్ట్ రంగాలకు సరిపోయే అప్లికేషన్–ఫస్ట్ నైపుణ్యాలను అందించడం ద్వారా ఈ సెంటర్లు హైదరాబాద్‌లో ఉపాధి అవకాశాలను బలోపేతం చేస్తుందన్నారు. ఆధునికమవుతున్న పరిశ్రమల్లో స్థానిక ప్రతిభకు మరిన్ని అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ సెంటర్లలో డేటా సైన్స్, ఏఐ/ఎంఎల్, ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్ వంటి అధిక డిమాండ్ ఉన్న రంగాల్లో 4 నుంచి 6 నెలల కోర్సులు కలవన్నారు. ప్రతి సంవత్సరం లక్షలాది మంది పట్టభద్రులు ఉద్యోగ రంగంలోకి అడుగుపెడుతున్నారన్నారు. అయితే, కంపెనీలు ఆశించే నైపుణ్యాలు, సంప్రదాయ విద్యా సంస్థలు అందించే శిక్షణ మధ్య పెద్ద అంతరం ఉందన్నారు. ఇక్కడే మా ఆఫ్‌లైన్ సెంటర్లు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఇవి కోచింగ్ సెంటర్లు కాదని, ఉద్యోగాలకు సిద్ధం చేసే నిజమైన లెర్నింగ్ హబ్‌లని తెలిపారు. ప్రొఫెషనల్ స్కిల్లింగ్‌లో పదేళ్ల అనుభవంతో విద్యా విధానాలు ఎలా మారాయో? చూశామన్నారు. ఈ పరిస్థితుల్లో అకడమిక్ లెర్నింగ్‌ను పరిశ్రమ అవసరాలు, మార్గదర్శక మెంటర్‌షిప్‌తో కలిపినప్పుడు వ్యక్తులు అత్యంత వేగంగా ఎదుగుతారన్నారు. టెక్, డిజిటల్ రంగాల్లో ముఖ్యంగా జీసీసీ కేంద్రిత కార్యకలాపాల్లో హైదరాబాద్ వేగంగా ఎదగడంతో ఏఐ/ఎంఎల్, క్లౌడ్ టెక్నాలజీలు, డేటా సైన్స్ వంటి రంగాల్లో




జాబ్–రెడీ నైపుణ్యాల కోసం భారీ డిమాండ్ ఏర్పడిందన్నారు. ఈ కోర్సులు పరిశ్రమ నిపుణులచే రూపొందించబడ్డాయన్నారు. ఈ నూతన ఆర్థిక వ్యవస్థకు అవసరమైన సాంకేతిక, పవర్ స్కిల్స్‌ను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి చేయబడ్డాయన్నారు. ప్రాక్టికల్ వ్యాయామాలు, సహకార లెర్నింగ్, మెంటర్‌షిప్‌లను అనువైన ఆన్‌లైన్ కంటెంట్‌తో కలిపిన లోకలైజ్డ్ లెర్నింగ్ పాడ్స్ ద్వారా విద్యార్థులు సిద్ధాంత జ్ఞానాన్ని అన్వయ నైపుణ్యాలుగా మార్చుకుని, వేగంగా మారుతున్న హైదరాబాద్ కార్పొరేట్ ప్రపంచంలో తమ కెరీర్ పురోగతిని వేగవంతం చేసుకునేలా సహాయపడనున్నామని పేర్కొన్నారు. పరిశ్రమ నివేదికల ప్రకారం.. భారత్‌లో ప్రతి సంవత్సరం దాదాపు 15 లక్షల ఇంజినీరింగ్ పట్టభద్రులు తయారవుతున్నారని, వీరిలో కేవలం 45 శాతం మాత్రమే పరిశ్రమ ప్రమాణాలకు తగిన నైపుణ్యాలతో ఉన్నారని అంచనా అన్నారు. ఆన్‌లైన్ లెర్నింగ్ స్కేలబిలిటీతో పాటు ఆఫ్‌లైన్ మెంటర్‌షిప్ విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు సరిపోయే జాబ్–రెడీ, అప్లికేషన్–ఆధారిత నైపుణ్యాలను అందిస్తుందని తెలిపారు. యువ పారిశ్రామికవేత్తలకు ఫ్రాంచైజ్ భాగస్వాములుగా చేరే అవకాశాన్ని కూడా అందిస్తున్నామని పేర్కొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ వికలాం గుల దినోత్సవం



ధర్మపురి డిసెంబర్05(వృదయం విలేకరి):అంతర్జాతీయ వికలాంగుల దినో త్సవం పురస్కరించుకుని మండల కేంద్రంలోని భవిత సెంటర్ లో శుక్ర వారం దివ్యాంగుల దినోత్సవ వేడు కలు ఘనంగా నిర్వహించగా ము ఖ్య అతిథిగా ఎంఈఓ సీతాలక్ష్మి హాజరయ్యా రు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలు సమాజంలో తమ ప్రతిభ ను నిరూపించుకునే సామర్థ్యం కలవారని, వారికి అవసరమైన ప్రోత్సహం, అవకాశాలు కల్పించే దిశగా పనిచేయాలని సూచించా రు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉపాధ్యాయులు వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం చిన్నారులకు బహు మతులు ప్రధానంచేశారు. అనంతరం దివ్యంగురాలు దీక్షిత పుట్టి నరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఆర్పీలు కె.స్వప్న,ఎ.లక్ష్మి,సిఆర్పీలు డి.రాజ్ కుమార్,ఎన్. సత్యనారాయణ, ఎల్. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కోసునూరుపల్లే సర్పంచ్ అభ్యర్థి ఎన్నం మౌనిక మధుకర్ రెడ్డి నామినేషన్ దాఖలు



ధర్మపురి డిసెంబర్ 05(వృదయం విలేకరి):మండలంలోని కోసునూరుపల్లే గ్రామ సర్పంచ్ పదవికి అభ్యర్థిగా ఎన్నం మౌనిక మధుకర్ రెడ్డి శుక్రవారం నామి నేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మౌనిక మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆశీస్సులు,మద్దతు తనకు ప్రేరణగా ఉన్నాయని,ఆమె తెలిపారు. కోసునూరుపల్లే గ్రామ అభివృద్ధి కోసం,పారదర్శక పాలన కోసం,స్త్రీ శక్తీకరణ,యువత ప్రగతిని లక్ష్యంగా ముందుకు వస్తున్నా నని,కోసునూరుపల్లే గ్రామ అక్కచెల్లె మ్మలు,అన్నతమ్ముళ్ల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని,సదా మీ సేవలో ఉండేందుకు కట్టుబడి ఉన్నానని మౌనిక మధుకర్ రెడ్డి తెలిపారు. నామినేషన్ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై మద్దతు తెలిపారు. కోసునూరుపల్లే సర్పంచ్ అభ్యర్థి ఎన్నం మౌనిక మధుకర్ రెడ్డి నామినేషన్ దాఖలు

# నేరెళ్ల సర్పంచ్ అభ్యర్థిగా కాసారపు. బాలగౌడ్ నామినేషన్ దాఖలు



ధర్మపురి, డిసెంబర్ 05(వృదయం విలేకరి):మండలంలోని నేరెళ్ల గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి గా కాసారపు బాలగౌడ్ తన నామినేషన్‌ను శుక్రవారం దాఖలు చేశారు. ముందుగా గ్రామ దేవతలను దర్శించి మొక్కులు చెల్లించిన అనంతరం ఉదయం11 గంటలకు పంచాయతీ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను సమర్పిం చారు. నామినేషన్ కార్యక్రమానికి మాజీ ఎంపీటీసీలు రెడ్డవేణి సత్యం,ఇంద్రాల మల్లేశం,పిఏసీఎస్ వైస్ చైర్మన్ శేర్ల రాజేశం,బైరి గణేష్,కాసారపు కొమురయ్య, చక్రాల. శ్రీను తదితరులు హాజరయ్యారు. గ్రామ ప్రజలు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొని బాల గౌడ్‌కు మద్దత్తు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి బాల గౌడ్ మాట్లాడుతూ నేరెళ్ల గ్రామ అభివృద్ధే ప్రథమ ప్రాధాన్యం గా మౌలిక వసతులు,విద్య, యువతాభివృద్ధి వంటి అన్ని రంగాల్లో గ్రామాన్ని ముందుకు తీసుకెళ్లాలని సంకల్పించానని, నేరెళ్లను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడం నా లక్ష్యం అని అన్నారు. గ్రామ ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపించాలని కోరారు.

# విజయవంతంగా జరిగిన మెగా జాబ్ మేళా కార్యక్రమం....జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్

**81మంది నిరుద్యోగ యువతకు నియామక పత్రాలు**

**మెగా జాబ్ మేళాలో పాల్గొన్న 16 ప్రైవేట్ కంపెనీ ప్రతినిధులు**



పెద్దపల్లి, డిసెంబర్–05(వృదయం ప్రతినిధి) టాస్క్ రీజినల్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమం విజయవంతంగా జరిగిందని జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్ తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు శుక్రవారం పెద్దపల్లి రీజనల్ టాస్క్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా భారీ స్పందన వచ్చిందని జిల్లా ఉపాధి కల్పన అధికారి తెలిపారు. ఈ సందర్భంగా లిజిల్లా ఉపాధి అధికారి మాట్లాడుతూ,లినిరుద్యోగ యువతకు వివిధ ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పెద్దపల్లి జిల్లా యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తుందని, అందులో భాగంగా నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమం విజయవంతంగా జరిగిందని తెలిపారు. మెగా జాబ్ మేళా కార్యక్రమానికి 16 ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు హాజరై ప్రత్యేకత ఏర్పాటు చేసారని, ముందస్తుగానే ప్రభుత్వ ప్రైవేటు ఇంజనీరింగ్ డిగ్రీ వివిధ వృత్తి నైపుణ్యం కళాశాలలకు జాబ్ మేళా నిర్వహణపై సమాచారం అందించడంతో మొత్తం 931 మంది నిరుద్యోగ యువతీ, యువకులు, గ్రాడ్యుయేషన్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మెగా జాబ్ మేళా కు హాజరై అయ్యారని తెలిపారు. వివిధ కంపెనీలు , నిరుద్యోగ యువతీ, యువకుల నైపుణ్యాలు విద్యా అర్హతలను పరిశీలించి 81మందికి సెలెక్ట్ చేస్తూ ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని తెలిపారు. పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ లో వివిధ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు ప్రైవేట్ కంపెనీలలో మంచి ప్యాకేజీ లతో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని, నిరుద్యోగ యువత తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కోరారు. పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ లో డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన నిరుద్యోగ యువతీ, యువకులకు వివిధ కోర్సులలో శిక్షణ ఉచితంగా అందించి ఉద్యోగ అవకాశాలు కూడా ఇప్పించడం జరుగుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు రీజనల్ టాస్క్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి అధికారి సూచించారు. వివిధ కంపెనీల నందు నూతనంగా ఉ యువకులకు కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్ ఉద్యోగ నియామక పత్రాలు అందించారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి రాజశేఖర్, రీజినల్ టాస్క్ సెంటర్ ఇంచార్జి కౌసల్య, సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం, పెద్దపల్లి చే జారీ చేయనైనది.

# నిబంధనల ప్రకారం పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి, డిసెంబర్–05(వృదయం ప్రతినిధి) నిబంధనల ప్రకారం పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, డిసెంబర్ 6న పిఓ, ఎపిఓ లకు శిక్షణ అందిస్తున్నామని, అదే సమయంలో ఫారం 14 అందించిన ప్రతి ఒక్కరికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించి ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని, పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న ఓటర్ వివరాలు ఓటరు జాబితాలో మార్క్ చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు ఆలాట్ చేసిన పోలింగ్ అధికారులందరూ విధులకు హాజరయ్యే విధంగా కేంద్రాన్ని ముందు పరిశీలించి అవసరమైన ఏర్పాటులో చేసుకోవాలని అన్నారు. పోలింగ్ నాడు ఉదయమే సిబ్బంది పోలింగ్ స్టేషన్ వద్ద చేరుకునేలా చూడాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్దే స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేసి కౌంటింగ్ కు చర్యలు చేపట్టాలని అన్నారు. కౌంటింగ్ ప్రక్రియ నిదానంగా జాగ్రత్తగా చేయాలని తొందర పడాల్సిన అవసరం లేదని అన్నారు. జిల్లాలోని మొదటి విడత పోలింగ్ నందు 4 సర్పంచ్ స్థానాలు, 210 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని, 95 గ్రామ పంచాయతీలు, 670 వార్డు లకు డిసెంబర్ 11న పోలింగ్ నిర్వహించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. పంచాయతీ ఎన్నికలు జరిగిన రోజే ఉపసర్పంచ్ ప్రక్రియ ముగిసే విధంగా చర్యలు ఎక్కువ వార్డు సభ్యులు అందుబాటులో ఉండేలా ముందస్తుగానే వారికి సమాచారం అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. –జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, పెద్దపల్లి చే జారీ చేయనైనది.

# వేంసూరు మండలం కుంచపర్తిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నామినేషన్



వేంసూర్ డిసెంబర్ 5 (వృదయ ప్రతినిధి) వేంసూరు మండల పరిధిలోని కుంచపర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నెల్లూరి స్పందన పది మంది వార్డ్ నెంబర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కలిసి మొద్దులగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ వేశారు.

# రోడ్డుకు ఇటు వెన్కేపల్లి.. అటు సైదాపూర్



వెన్కేపల్లి, సైదాపూర్ గ్రామాల మధ్య రహదారే సరిహద్దుగా ఉంది. మండల కేంద్రంలోని ఈ రెండు జంట గ్రామాలను దశాబ్ద కాలంగా మేజర్ పంచాయతీ చేయాలని డిమాండ్ ఉన్నా.. ఆచరణ సాధ్యం కావటం లేదు. వెన్కేపల్లిలో 1772 మంది ఓటర్లు ఉండగా, సైదాపూర్‌లో 1770 మంది ఉన్నారు. మొత్తం జనాభా సుమారు 6000 వరకు ఉంటుంది. పేరుకేమో సైదాపూర్ మండల కేంద్రం కాగా.. పోలీసుస్టేషన్, మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాలు, మండల విద్యా వనరుల కేంద్రం వెన్కేపల్లిలోనే ఉన్నాయి.

# కొన్నదీ లేదు.. తిన్నదీ లేదు!



పాలకొల్లు, ఇది యలమంచిలి మండలం మేడపాడులో 2017లో రూ.10 లక్షలు మార్కెటింగ్ నిధులతో నిర్మించిన మినీరైతుబజార్ షెడ్డు. ఇంత వరకు ఒక్క రైతు కూడా కూరగాయలు తెచ్చిందీ లేదు. వినియోగదారులు కొనుక్కుని తిన్నదీ లేదు. ఏటా అధిక వర్షాలు, వరదలతో కూరగాయ పంటలు దెబ్బతినడంతో ధరలు కొండెక్కి కూర్చుంటున్నా మినీ రైతుబజార్ల సేవలను అందుబాటులోకి తెచ్చిన నాథుడు లేకపోయారు. వైకాపా ప్రభుత్వ విధ్వంస పాలనలో మార్కెటింగ్ కమిటీల నిధులు కొల్లగొట్టడమేగాని ప్రజా ప్రయోజనాలపై దృష్టిసారించింది లేదు. 2019కు ముందే నిర్మించిన బుల్లి రైతుబజార్లను సైతం నిర్లక్ష్యం చేయడంతో వినియోగదారులు తీవ్రంగా నష్టపోయారు. ఉమ్మడి జిల్లాలో 34 మండలాల్లో తెదేపా ప్రభుత్వ హయాంలో 2014–19 మధ్యలో 12 సెంట్లు చొప్పున స్థలాలు సేకరించి బుల్లి రైతుబజార్లను నిర్మించింది. ప్రస్తుతం అవన్నీ నిరుపయోగంగానే ఉన్నాయిసమన్వయం లేకనే: మినీ రైతుబజార్లు సమర్థంగా పనిచేయాలంటే వ్యవసాయశాఖ, ఉద్యానశాఖ, మార్కెటింగ్‌శాఖ సమన్వయంతో పనిచేయాల్సి ఉంది. ఎక్కడా ఇది జరగలేదు. మొగల్తూరులో మినీరైతుబజార్‌ను 2019లో ప్రారంభించినా తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఆదిలోనే సేవలు అంతరించిపోయాయి. షెడ్డు ఇలా మిగిలింది. వృథాగా నిర్మాణాలుజిల్లాలోని పోడూరు, ఆచంట, పెనుమంట్ర, యలమంచిలి మండలం మేడపాడు, అత్తిలి, గణపవరం, పెంటపాడు, కాళ్ల, ఆకివీడు, మొగల్తూరు మండలాల్లో బుల్లి బజార్లు ఏర్పాటుచేశారు. అనంతరం చొరవచూపక నేటికీ ఇవన్నీ నిరుపయోగంగానే ఉంటున్నాయి. మార్కెట్లోకి వెళ్లి వ్యాపారులు చెప్పిన ధరలకే కూరగాయలు కొనుక్కోడం మినహా రైతు బజారుకు వెళ్లి సరసమైన ధరలకు కావాల్సిన కూరలు తెచ్చుకునే సౌలభ్యం వాపోయారు. తణుకు మండలం వేల్పూరులో రూ.25 లక్షలు వెచ్చించి రైతుబజారు నిర్మించి అలానే వదిలేశారు.

# జగిత్యాల లో మున్సిపాలిటీ ఉందా? లేదా?

## జిల్లా కలెక్టర్కు లేఖ రాసిన 35వ వార్డు మాజీ కౌన్సిలర్ హోనుమాండ్ల జయశ్రీ



కోరుట్ల డిసెంబర్ 05 (వుదయం ప్రతినిధి) జగిత్యాల మున్సిపాలిటీలో అసలేం జరుగుతుందో తెలియని పరిస్థితి జగిత్యాల మున్సిపాలిటీ ఉందా? లేదా? అని ప్రజలు చర్చించుకుంటున్నారు ఎందుకంటే జగిత్యాల మున్సిపాలిటీ కేవలం పట్టణంలోని గల్లీలలో కొత్త రోడ్లు వేయడానికి డ్రైనేజ్ నిర్మాణాల కొరకు భూమి పూజలు చేయడం మినహా మిగతా ఏ పనుల ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయలు చేయటంలో ఎటువంటి శ్రద్ధ లేక పోవటంతో పట్టణంలో వీది కుక్కల స్వైర విహారం చేస్తూ ప్రజల ప్రాణాలతో చలగాటం ఆడుతున్న విషయాన్ని పలుమార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చిన చర్యలు శూన్యం పందులు కూడ వార్డులలో చాల పెద్ద ఎత్తున ఉన్నాయి వాటికి ఏదో రోగం వచ్చి చనిపోతున్న మున్సిపల్ కమీషనర్ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం వార్డులలో కుక్కలు కరుస్తున్నాయని రోగపు (బొచ్చు లేని) కుక్కలు ఎక్కువయ్యాయని ఈ చలికి అవి పిచ్చి పట్టినట్లు ప్రజల మీదకు వస్తున్నాయని కరుస్తున్నాయని వెంబడి పడుతున్నాయని మున్సిపల్ గ్రూప్ లో వార్డు కౌన్సిలర్లు వాట్స్ అప్ మెసేజ్ లు పెట్టిన కమిషనర్ సమాధానం ఇవ్వకుండా నిర్లక్ష్య ధోరణి తో వివరిస్తున్నారు అసలు ఈ రోజు మున్సిపాలిటీ ఉందా? లేదా? అని చర్చించుకునే పరిస్థితి జగిత్యాల పట్టణంలో ఏర్పడింది ఉన్నతాధికారిగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలలో ముఖ్యమైనది కుక్కల సమస్య అట్టి సమస్యపై పలుమార్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు అధికారులపై ఉన్న నమ్మకాన్ని కూడా కోల్పోతున్నారు ఇట్టి సమస్యను ఎవరికి చెప్పాలి ఎవరికి చెప్పితే పరిష్కారం అవుతుందని చర్చించుకుంటున్నారు గతంలో వార్డుల లో కుక్కలను పట్టి ఆపరేషన్లు చేస్తామని చెప్పుతున్న మున్సిపల్ అధికారులు ఈ కుక్కల ఆపరేషన్లు ఫేయిలయ్యి మళ్ళీ పిల్లలను చేయడంతో వార్డులలో నడువలేని పరిస్థితి ఇప్పటికైనా ఈసమస్యకు పరిష్కారం చూపుతారని అనుకుంటున్నాం పట్టణంలో దోమలు విపరీతంగా అయ్యాయి కనీసం దోమల మందు స్ప్రే లేదు పాగింగ్ లేదు బ్లీచింగ్ లేదు పట్టణంలో ఎల్ఈడి (స్ట్రీట్ లైట్స్) లేక చీకటిగా ఉంటున్నా పట్టించుకొని మున్సిపల్ అధికారులు స్టాకు లేదంటూ కాలం వెళ్ళదీస్తున్నారు తప్ప ప్రజలకు అవసరమైన అవసరాలపై ఏమాత్రం శ్రద్ధ చూపకపోవడం శోచనియం వాటర్ సప్లయ్ కి సంబంధించి రెండు రోజుల ఒకసారి పైపు లైనులు పగులుతూ నీళ్ళు రానటువంటి పరిస్థితి మున్సిపాలిటీ వారు మార్కెట్లను ఏర్పాటు చేయడం తప్ప వాటి నిర్వహణ బాద్యత తీసుకోకపోవడం వల్ల చాల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని గతంలో పలుమార్లు జిల్లా కలెక్టర్ దృష్టికి కూడ తీసుకు రావడం జరిగింది రైతు మార్కెట్ సమస్య పైనా అక్కడున్న ప్రజలు 35వ వార్డు మాజీ కౌన్సిలర్ హోనుమాండ్ల జయశ్రీ అను నేను కూడ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు రావటం జరిగింది కాని మున్సిపల్ అదికారులలో ఏమాత్రం స్పందన లేక ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు ఎంతో ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి లక్షలు వెచ్చించి మార్కెట్లను ఏర్పాటు చేయడం తప్ప వాటిని ఏరకంగా వినియోగించాలని శ్రద్ధ లేక పోవడంతో ఈరోజు ప్రధాన కూరగాయల మార్కెట్ లో మటన్ మార్కెట్ ను మూత్రశాలలు గా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిన పరిస్థితి రైతు మార్కెట్లో కూడా ఇటువంటి పరిస్థితి ఉందని గతంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఇట్టి విషయాలను విషయాలను సీరియస్ గా తీసుకుని ప్రజలకు సంబందించిన ముఖ్య సమస్యలు కావున మున్సిపల్ అదికారులను పిలిపించి ఎటువంటి చర్యలు తీసుకుంటారో తెలియ చేయాలని లేని పక్షంలో ఒక ఉన్నతాధికారిగా జిల్లా కలెక్టర్ తీసుకునే చర్యలకు బాధ్యులవుతారని సీరియస్ గా ఆదేశాలు జారీ చేయాలని జగిత్యాల పట్టణ ప్రజలందరూ జిల్లా కలెక్టర్ చర్యల కొరకు వేచి చూస్తారని మనవి చేస్తూ ప్రజలందరి పక్షాన మనవి చేస్తున్నట్లు 35వ వార్డు మాజీ కౌన్సిలర్ హోనుమాండ్ల జయశ్రీ తెలిపారు

# జిల్లా స్థాయి పీఎం శ్రీ స్కూల్స్ స్పోర్ట్ మీట్ ప్రారంభం...



జగిత్యాల డిసెంబర్ 05 (వుదయం ప్రతినిధి) స్థానిక వివేకానంద మినీ స్టేడియంలో జిల్లా స్థాయి పీఎం శ్రీ స్కూల్స్ స్పోర్ట్ మీట్ జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత ప్రారంభించారు జగిత్యాల జిల్లాలోని 16 పీఎం శ్రీ స్కూల్స్ నుండి సుమారు 900 మంది విద్యార్థులు కబడ్డీ ఖోఖో వాలిబాల్ ఫుట్ బాల్ ఆటల పోటీల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ ఆటలు ఆడడం ద్వారా విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని ఆటలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు జగిత్యాల జిల్లా విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లో మంచి ప్రతిభ కనబరచి జిల్లా పేరును నిలబెడుతున్నారని ప్రశంసించారు వ్యాయామ ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ఆటల్లో ప్రావీణ్యం కనబరిచేలా మంచి తర్ఫీదు ఈకార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి కె రాము జిల్లా సెక్టారియల్ అధికారి కొక్కుల రాజేష్ ఎస్ జి ఎఫ్ సెక్రటరీ చక్రధర్ పెటా అధ్యక్షులు విశ్వ ప్రసాద్ పిడుగు భాస్కర్ కృష్ణ ప్రసాద్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# నిబంధనల ప్రకారం పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు...

## జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్





జగిత్యాల డిసెంబర్ 05 (వుదయం ప్రతినిధి) పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జోనల్ అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఎన్నికల నిబంధనల ప్రకారం పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సూచించారు శుక్రవారం జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జోనల్ అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ ఫారం 14 అందించిన ప్రతి ఒక్కరికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించి ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న ఓటర్ వివరాలు ఓటరు జాబితాలో మార్క్ చేయాలన్నారు పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన పోలింగ్ అధికారులందరూ విధులకు హాజరయ్యే విధంగా పర్యవేక్షించాలన్నారు ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో అవసరమైన సామాగ్రి పంపిణీ చేసామో లేదో చెక్ చేయాలన్నారు ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ముందు పరిశీలించి అవసరమైన ఏర్పాటులో చేసుకోవాలన్నారు పోలింగ్ రోజున ఉదయమే సిబ్బంది పోలింగ్ స్టేషన్ వద్దకు చేరుకునేలా చూడాలన్నారు పోలింగ్ కేంద్రాల వద్దే స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేసి కౌంటింగ్ కు చర్యలు చేపట్టాలన్నారు జిల్లాలోని మొదటి విడత పోలింగ్ నందు 4 సర్పంచ్ స్థానాలు 349వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని 118 గ్రామ పంచాయతీలు 823 వార్డు లకు డిసెంబర్ 11న పోలింగ్ నిర్వహించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు పంచాయతీ ఎన్నికలు జరిగిన రోజే ఉపసర్పంచ్ ప్రక్రియ ముగిసే విధంగా చర్యలు తీసుకోవాలని 50 శాతం కంటే ఎక్కువ వార్డు సభ్యులు అందుబాటులో ఉండేలా ముందస్తుగానే వారికి సమాచారం అందించాలన్నారు ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ డిపివో రఘువరన్ నోడల్ అధికారులు రేవంత్ రవి కుమార్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రి సందర్శన...

## ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



కోరుట్ల డిసెంబర్ 05 (వుదయం ప్రతినిధి) కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిని శుక్రవారం కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సందర్శించారు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పేషెంట్లను పరామర్శించే వారు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడుతూ పేషెంట్లకు అందిస్తున్న సేవలపై సమీక్షించారు అనంతరం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ప్లాంటును పరిశీలించారు ఆలస్యం జరగకుండా వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని టీఎస్ ఎండిసిఎల్ ఈఈ విశ్వప్రసాద్ తో ఫోన్లో మాట్లాడి సూచనలు అందించారు ప్రజల ప్రాణాలు అమూల్యమైనవని ఏ పనైనా అత్యవసరంగా చేపట్టాలని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు ఆసుపత్రి వైద్యులు సిబ్బంది భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మూడవ విడత గ్రామ పంచాయితీ నామినేషన్ల కేంద్రాన్ని పరిశీలన...

## అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి



జగిత్యాల డిసెంబర్ 05 (వుదయం ప్రతినిధి) మూడవ విడత సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా గొల్లపల్లి మండలంలోని గుంజపడుగు చిలువకోడూర్ ఇబ్రహీంనగర్ గ్రామంలోని సర్పంచ్ ఎన్నికల అభ్యర్థుల నామినేషన్ కేంద్రాలను సందర్శించి బద్రతా ఏర్పాట్లను పరిశీలించారు నామినేషన్ కేంద్రాల వద్ద ఉన్న పోలీసు సిబ్బందికి ఎన్నికల నిబంధనల ప్రకారం 100 మీటర్ల పరిధి నిబంధనలను అమలు చేయాలని నామినేషన్ కేంద్రాల్లోకి అనుమతి లేకుండా వ్యక్తులను పంపవద్దని అన్నారు అభ్యర్థులు తప్పని సరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) ను కచ్చితంగా పాటించాల్సి ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి శేషాద్రిని రెడ్డి తో పాటు ఎస్ఐ లు కృష్ణ సాగర్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# 'క్లైయిమ్' ప్రక్రియను సజావుగా, వేగంగా చేయడం లక్ష్యం

- పాలసీబజార్ జాయింట్ గ్రూప్ సీఈఓ సర్బవీర్ సింగ్
- ఘనంగా 'ఇన్సూరెన్స్ కా సూపర్ హీరో' వేడుక




హైదరాబాద్, డిసెంబర్ , 2025: 'క్లైయిమ్' ప్రక్రియను సజావుగా, వేగంగా చేయడం తమ లక్ష్యమని పాలసీబజార్ జాయింట్ గ్రూప్ సీఈఓ సర్బవీర్ సింగ్ తెలిపారు. హైదరాబాద్‌లో పాలసీబజార్ 'ఇన్సూరెన్స్ కా సూపర్ హీరో' నాలుగో ఎడిషన్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పాలిసీబజార్ కస్టమర్లు, నాన్-కస్టమర్లు ఇద్దరూ తిరస్కరణకు గురైన, నిలిచిపోయిన క్లెయిమ్‌లను పాలిసీబజార్ సహాయంతో మంజూరు చేయించుకున్న ఆశాజనక అనుభవాలు పంచుకున్నారు. ఈ కథలన్నీ పాలిసీబజార్ 'సూపర్ హీరోలు' అచంచలమైన పట్టుదల, నిబద్ధతతో పాటు మా ఇన్సూరర్ భాగస్వాముల సహకారంతో సాధ్యంచేశారు. వీరందరినీ 'ఇన్సూరెన్స్ కా సూపర్ హీరో' అవార్డులతో సత్కరించారు. ఈ ఎన్ని పాలసీలు విక్రయించామన్న సంఖ్యతో కాదని, అవసర సమయంలో ఎంత మంది పక్కన నిలబడ్డామన్నదే కొలమానమని పేర్కొన్నారు. ఎందుకంటే, ఈ రంగంలో ఒకే ఒక్క ప్రశ్న ముఖ్యమైందన్నారు. ఎవరైనా సహాయం కోసం చేతులు చాపినప్పుడు మనం నిజంగా వారి వద్దకు వెళ్లామా? అన్నది ముఖ్యమన్నారు. ఈరోజు ఈ కార్యక్రమంలో ఉన్న ప్రతి కథా ఆ ప్రశ్నకు సమాధానం 'అవును' అని చెప్పిందన్నారు. ఈ సందర్భంగా పాలిసీబజార్ హెల్త్ ఇన్సూరెన్స్ రెన్యూవల్స్ హెడ్ జితిన్ జైన్ మాట్లాడుతూ బీమాలో పెట్టుబడి కోసమేనన్నారు. సానుకూలమైన క్లెయిమ్ కథలు ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. ఆరోగ్య బీమాను బాధ్యత తీసుకుంటామన్నారు. ఏ క్లెయిమ్ అయిన అన్యాయంగా తిరస్కరించబడకుండా, ఉన్నప్పుడల్లా మా బృందాలు ప్రత్యక్షంగా సహాయం చేస్తాయన్నారు. ఈ సందర్భంగా పాలిసీబజార్ డైరెక్టర్ సజ్జా ప్రవీణ్ చౌదరి మాట్లాడుతూ ఈ కార్యక్రమాలు వినియోగదారులకు బీమా వ్యవస్థపై నమ్మకాన్ని మరింత పెంచుతాయన్నారు. హైదరాబాద్‌లో ఆరోగ్య బీమా రెన్యూవల్ రేటు 80 శాతానికి పైగా ఉందన్నారు. ఇది దేశంలోనే అత్యధికమన్నారు. హైదరాబాద్‌లో 71 శాతం పాలసీదారులు ఐదు లక్షల కంటే ఎక్కువ బీమా మొత్తాన్ని కలిగి ఉన్నారన్నారు. ఇది దేశవ్యాప్తంగా 55 శాతంగా ఉందన్నారు. ఈ అవగాహన కుటుంబాలను అనుకోని పరిస్థితుల నుంచి రక్షిస్తాయన్నారు. ఆర్థిక ప్రణాళికలో ముందు చూపును ఇది సూచిస్తుందన్నారు. పాలసీదారుల ప్రయాణంలో అండగా నిలవడం, వారి విశ్వాసాన్ని నిలబెట్టడం మా అత్యంత ముఖ్యమైన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో కస్టమర్లు, నాన్ కస్టమర్లు తిరస్కరణకు గురైన, వివాదాస్పద క్లెయిమ్‌లను ఆమోదింపజేయడంలో పాలిసీబజార్ ఎలా సహాయపడిందో తెలిపారు. ఇవన్నీ పాలిసీబజార్ సూపర్ హీరోల ధైర్యం, పట్టుదల, అంకితభావాన్ని ప్రతిబింబించాయి.

# మీనాక్షి నటరాజన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల డిసెంబర్ 05 (వుదయం ప్రతినిధి) అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ కుమారి మీనాక్షి నటరాజన్ ను హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ జువ్వాడి కృష్ణారావు తో మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కోసం స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా మరింత కృషి చేయాలని దిశా నిర్దేశం చేసినట్లు జువ్వాడి కృష్ణారావు తెలిపారు

# పోలింగ్ సిబ్బంది డిసెంబర్ 6న పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకోవాలి.... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## డిసెంబర్ 6న మధ్యాహ్నం సంబంధీత మండల ఎంపిడిఓ కార్యాలయంలో ఓటు హక్కు వినియోగం పోస్టల్ బ్యాలెట్ పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, డిసెంబర్ 05(వుదయం ప్రతినిధి) హో పంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్ సిబ్బంది డిసెంబర్ 6న పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షహో శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి విడత పోలింగ్ సిబ్బందికి కేటాయించిన మండలంలో శిక్షణ పూర్తి అయ్యాక డిసెంబర్ 6 న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తమ స్వస్థల మండలం (ఓటు హక్కు నమోదైన) ఎంపీడీవో కార్యాలయం కు హాజరై పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో తమ వెంట ఫారం 14, ఎలక్షన్ డ్యూటీ ఆర్డర్ ప్రతులు సిబ్బంది తీసుకొని రావాలని, మొదటి విడత పోలింగ్ సిబ్బంది డిసెంబర్ 6న తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఉన్నతాధికారులు అందించిన సూచనలు పాటించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి పెద్దపల్లి చే జారీ చేయనైన

# ఎన్నికల విధులు ఎన్నికల నిబంధనలకు లోబడి నిర్వర్తించాలి...



కోరుట్ల డిసెంబర్ 05 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండలంలో పీఓల కు నిర్వహించిన ఎలక్షన్ ట్రైనింగ్ కార్యక్రమాల్లో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ట్రైనింగ్ లో పాల్గొన్న పీఓ లకు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కీలకమైన సూచనలు మార్గదర్శకాలు అందించారు ఎన్నికల ప్రక్రియను పూర్తి స్థాయిలో ఎన్నికల నిబంధనలు అనుసరించి నిర్వహించాలనే బాధ్యత పీఓ లకు ఉందని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపిడివో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పీవీ నర్సింహారావు వెటర్నరీ అండ్ సైన్స్ కళాశాల సందర్శన...

## కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



కోరుట్ల డిసెంబర్ 05 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల పీవీ నర్సింహారావు వెటర్నరీ అండ్ సైన్స్ కళాశాలని సందర్శించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కోరుట్ల పట్టణ వెటర్నరీ కళాశాలను సందర్శించారు పశువైద్య సేవలు ల్యాబ్ సదుపాయాలు చికిత్సా విధానాలు ఆధునిక పరికరాల వినియోగాన్ని సందర్శించారు ఈ సందర్భంగా విద్యార్థులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ వారి చదువు ప్రాక్టికల్ ట్రైనింగ్ ఫీల్డ్ అనుభవం భవిష్యత్ లక్ష్యాల గురించి ఆరా తీశారు పశు సంవర్ధక రంగం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఎంత ముఖ్యమో వివరించి నైపుణ్యాలు పెంపొందించుకొని సమాజానికి సేవ చేయాలని సూచించారు విద్యార్థులు నాణ్యమైన విద్య పొందేందుకు ప్రాక్టికల్ వర్క్‌కు అవసరమైన సౌకర్యాలు విస్తృతంగా అందుబాటులో ఉండేలా తీసుకోవాల్సిన చర్యలపై అక్కడి ఫ్యాకల్టీతో చర్చించారు స్థానిక రైతులకు పశుపోషకులకు ఉపయోగపడే విధంగా వెటర్నరీ సేవలు మరింత బలపడేలా తగిన ఏర్పాట్లు చేస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు గ్రామీణ అభివృద్ధి పశుసంవర్ధక రంగం పురోగతే మా లక్ష్యం యువత అభ్యాసం వారి భవిష్యత్తే మా ప్రేరణ అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు కళాశాల అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# తల్లిదండ్రులను సంరక్షించని కుమారుడికి నెల రోజుల జైలు శిక్ష...



జగిత్యాల డిసెంబర్ 05 (శ్రీనివాస్ వుదయం ప్రతినిధి) తల్లిదండ్రుల బాగోగులు చూడక వేధింపులకు గురి చేస్తున్న కుమారుడికి నెల రోజుల జైలు శిక్ష తోపాటు 500 రూపాయల జరిమానా విధిస్తూ జగిత్యాల మొదటి అదనపు జే ఎఫ్ సీ ఎం కోర్టు న్యాయమూర్తి శ్రీనిజ కోహిల్కర్ తీర్పు ఇచ్చినట్లు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు న్యాయవాది హరి అశోక్ కుమార్ తెలిపారు జగిత్యాల పట్టణ గంజ్ వీధికి చెందిన వయోవృద్ధులైన మండలోజు సత్యవతి తో పాటు ఆమె భర్త బాగోగులు చూసుకోకుండా ఇల్లును రిజిస్ట్రేషన్ చేయమని తన కొడుకు రమేష్ ఇబ్బందులకు గురిచేస్తున్నాడని 2021 లో పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ కిషోర్ కేసు నమోదు చేసి విచారించి ఛార్జ్ షీట్ దాఖలు చేశారు ప్రస్తుత సీఐ కరుణాకర్ సూచనల మేరకు హెడ్ కానిస్టేబుల్ ఏ రాజేశ్వర్ రావు కోర్టు లో సాక్షులను ప్రవేశ పెట్టగా పిపి బి రాజేష్ వృద్ధురాలి తరపున వాదించారు సాక్షాలను పరిశీలించి విచారణ అనంతరం న్యాయమూర్తి శ్రీనిజ కోహిల్కర్ కుమారునికి నెల రోజుల జైలు శిక్ష 500 రూపాయల్ సిటిజన్స్ సమాచారం కోసం హరి అశోక్ కుమార్ తెలిపారు

# పారదర్శకంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలి...

## పివోలకు ఎన్నికల శిక్షణ కార్యక్రమం...

## జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

కోరుట్ల డిసెంబర్ 05 (వుదయం ప్రతినిధి) ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెట్ పెల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఓల కోసం నిర్వహించిన ఎలక్షన్ ట్రైనింగ్ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ ట్రైనింగ్‌లో పాల్గొన్న పీఓలకు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కీలకమైన సూచనలు మార్గదర్శకాలు అందించారు ఎన్నికల ప్రక్రియను పూర్తి స్థాయిలో నిష్పక్షపాతంగా పారదర్శకంగా నిర్వహించాలనే బాధ్యత పీఓలకు ఉందని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పేర్కొన్నారు పోలింగ్ డే రోజు అనుసరించాల్సిన విధివిధానాలు పోలింగ్ స్టేషన్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌కు సంబంధించిన అంశాలపై స్పష్టమైన సూచనలు చేశారు పోలింగ్ ఆఫీసర్లు ఎలక్షన్ డ్యూటీ అత్యంత బాధ్యతతో నిర్వహించాలని ప్రతి పీఓ తమ పాత్రను సమర్థంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సూచించారు





ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి ఆర్డీవో శ్రీనివాస్ తహసిల్దార్ లు ఎంపిడివో లు పివో లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి...

## జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్

## శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా అన్ని వర్గాల ప్రజలు సహకరించాలి...





కోరుట్ల డిసెంబర్ 05 (వుదయం ప్రతినిధి) ప్రజాస్వామ్య వ్యవస్థను బలపరిచే ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రక్రియ స్వేచ్ఛగా శాంతియుత వాతావరణంలో సాగేందుకు పోలీస్ శాఖ పరంగా కావలసిన భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ అన్నారు శుక్రవారం ఇబ్రహీంపట్నం మెట్ పల్లి మేడిపల్లి పోలీస్ స్టేషన్ ల పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ స్వయంగా పరిశీలించి భద్రత పరంగా చేయవలసిన ఏర్పాట్ల గురించి అదికారులకు పలు సూచనలు చేశారు పోలింగ్ కేంద్రల దగ్గర ప్రహరీ గోడ కరెంట్ వాటర్ మొదలగునవి ముందస్తు అవసరాలు అక్కడ ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు అనంతరం ఎస్పీ మాట్లాడుతూ మొదటి విడత సర్పంచ్ ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు మొదటి జరుగుతుందని దీనికి సంబంధించి మొత్తం 1172 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు పోలింగ్ కేంద్రాల వద్ద బి ఎన్ ఎస్ ఎస్ 163 ఆక్ట్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని ఎన్నికల నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు ప్రజలంతా ఎలక్షన్ సమయంలో పోలీసు వారికి సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో పాటు మెట్ పల్లి కోరుట్ల సిఐ లు అనిల్ కుమార్ సురేష్ ఎస్ఐ లు అనిల్ కిరణ్ కుమార్ శ్రీధర్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# 26 లక్షల తో చేపడుతున్న అభివృద్ధి పనులకు అభిషేకం...

## ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



జగిత్యాల డిసెంబర్ 05 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ 34,35,44వ వార్డులలో సంబంధించి 26 లక్షలతో టవర్ నుండి గీతా భవన్ రోడ్డులో చేపట్టనున్న బిటి రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ టవర్ దగ్గర మార్కెట్ అభివృద్ధి చేయటం జరిగిందని టవర్ మార్కెట్ ఆలయం అభివృద్ధి కి నిధులు మంజూరు చేయటం జరిగింది బ్రాహ్మణ వాడ రామాలయం వద్ద ధ్యాన మందిరం నిర్మాణానికి నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారు అర్బన్ హౌసింగ్ కాలని మౌలిక సదుపాయాలు కల్పన కోసం 12.5 కోట్ల నిధులు మంజూరు చేయటం జరిగిందని మంచినీటి చెరువులు కలుషితం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రజలందరిపైనా ఉందని పట్టణంలో సమగ్ర అభివృద్ధి కోసం వాకింగ్ ట్రాక్ ఓపెన్ జిమ్ లు పార్కులు రహదారులు డివైడర్లు డ్రైనేజీలు ఇలా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు రాష్ట్రం లో అత్యధిక నిధులు జగిత్యాల కు మంజూరు అయ్యాయి ముఖ్యమంత్రి తో కలిసి పని చేసి మరింత అభివృద్ధి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణంగ్ గోలి శ్రీనివాస్ కమిషనర్ స్పందన డిఈ ఆనంద్ గట్టు సతీష్ మాజీ కౌన్సిలర్ పిట్ట ధర్మరాజు బాలేశంకర్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గుంటి పెరుమాండ్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కృష్ణారావు





కోరుట్ల డిసెంబర్ 05 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కట్ట క్రింద గల శ్రీ వెంకటేశ్వర స్వామి (గుంటి పెరుమాండ్లు) జాతర మహోత్సవం శుక్రవారం కోరుట్ల పట్టణ విలీన గ్రామమైన ఎకిన్ పూర్ గ్రామస్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి రథోత్సవంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఆ వెంకటేశ్వర స్వామి కృపాకటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పంటి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం ఆలయ అర్చకులు చింత సునీల్ స్వామి బ్రహ్మన్నగారి శంకర్ శర్మ ఫణీంద్ర శర్మ అరుణ్ శర్మ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు కోరుట్ల పట్టణంలో విలీన గ్రామమైన ఎకిన్ పూర్ గ్రామస్తులు మహిళలు యువకులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

# కన్నుల పండుగలా గుంటి పెరుమాండ్ల జాతర...

## ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు





కోరుట్ల డిసెంబర్ 05 (వుదయం ప్రతినిధి) అతి పురాతనమైన శ్రీ గుంటి పెరుమాండ్ల స్వామి (శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కట్ట కింది జాతర) జాతర మహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా కన్నుల పండుగ నిర్వహించారు ఆలయ ప్రధానార్చకులు చింత సునీల్ సురేష్ ల వైదిక నిర్వహణలో ఉదయం నుండి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలతో అలంకరించి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి పల్లకి సేవ రథోత్సవం నిర్వహించారు ఎకిన్ పూర్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయగా భారీ సంఖ్యలో హాజరైన ప్రజలు జాతర మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు అనంతరం స్వామివారి రథోత్సవం లాగడానికి భారీ సంఖ్యలో భక్తులు పోటీపడి స్వామివారి రథం పై నుండి అర్చకులు వేసే 2 లడ్డూలను దక్కించుకున్నారు ఈ లడ్డు దొరకడం అదృష్టమని ఈ లడ్డు తినడం ద్వారా పెళ్లి కాని వారికి పెళ్లి అవ్వడం పెళ్లయిన వారికి పిల్లలు కలగడంతో పాటు స్వామివారి అనుగ్రహంతో సంతానం సకల శుభాలు కలుగుతాయని ప్రతీక అనంతరం ప్రతి ఏటా రథోత్సవానికి ముందు ఎక్కడినుండి వస్తుందో తెలియదు కానీ స్వామివారి గరుడ పక్షి సమయానికి ఆలయ ప్రాంగణంలో ఆకాశంలో భక్తులకు కనిపించే దూరంలో గరుడ పక్షి ఆ గమనం దర్శనం తర్వాత రథోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేశారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు రథోత్సవం కార్యక్రమంలో పాల్గొని ఆలయ ప్రాముఖ్యత గురించి అర్చకులను గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు ఇట్టి ఆలయానికి వచ్చే కోరుట్ల ఎకిన్ పూర్ గ్రామాల ప్రధాన త్రోవా ఆక్రమణలకు గురైందని గ్రామ ప్రజలు పేర్కొనడంతో తప్పకుండా అట్టి రహదారిని పూర్వం ఎలాగా ఉందో అలాగే అధికారులతో మాట్లాడి చేపిస్తానని హామీ ఇచ్చారు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు అనంతరం ఆలయ అర్చకులు జాతర ఉత్సవాలలో పాలుపంచుకున్న గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులతో పాటు మహిళలకు శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ పురోహితులు శంకర్ శర్మ వైదిక నిర్వహణలో ఫణీంద్ర శర్మ అరుణ్ శర్మ కౌశిక్ చారి మధు నరేందర్ ప్రవీణ్ సురేష్ సునీల్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యుల తోపాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల డిసెంబర్ 05 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం జోగిన్ పెల్లి గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ సర్పంచ్ గా పోటీ చేస్తున్న స్థానిక నాయకులు ఏలేటి మహిపాల్ రెడ్డి ని బారీ మెజార్టీ తో గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించిన జువ్వాడి కృష్ణారావు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ సర్పంచ్ గా పోటీ చేస్తున్న ఏలేటి మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సుదీర్ఘ ప్రయాణానికి చైనా ఎయిర్‌లైన్స్ శ్రీకారం




చైనా ఎయిర్‌లైన్ విమానం గురువారం ఉదయం ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘ ప్రయాణానికి శ్రీకారం చుట్టింది. గ్లోబల్ టైమ్స్ అందించిన వివరాల ప్రకారం చైనా ఈస్టర్న్ ఎయిర్‌లైన్స్ విమానం ఎంయూ745 షాంఘై పుడాంగ్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్ వైపు బయలుదేరింది. చివరికి అది అర్జెంటీనాలోని బ్యూనస్ ఎయిర్స్ చేరుకుంటుంది. సుమారు ఇరవై వేల కిలోమీటర్లు ప్రయాణించే ఈ విమానం తూర్పు, పశ్చిమ గోళార్థాలతో పాటు ఉత్తర, దక్షిణ గోళార్థాలను కూడా దాటుతుంది. ప్రపంచంలో ఒక వైపు (వన్ వే) సుదీర్ఘ ప్రయాణం సాగించే విమానంగా ఇది రికార్డు సృష్టించబోతోంది. దీని ద్వారా చైనా, దక్షిణ అమెరికా మధ్య ప్రయాణ కాలం నాలుగు గంటలకు పైగా తగ్గుతుంది. వారానికి రెండు సార్లు ప్రయాణించేలా దీని షెడ్యూల్‌ను రూపొందించారు. షాంఘై నుంచి దక్షిణ అమెరికాలోని ప్రధాన నగరాలకు ఇప్పటి వరకూ నేరుగా విమాన సర్వీసులు లేవు. ఆ లోటును ఈ విమానం భర్తీ చేస్తుంది. విమానం తన ప్రయాణంలో మూడు ఖండాలను అనుసంధానించడం విశేషం. ఈ కొత్త మార్గం దక్షిణ కారిడార్‌ను ఉపయోగించుకొని మధ్యలో ఆక్లాండ్‌లో ఆగుతుంది. మొత్తంమీద ఈ మార్గం ప్రయాణ సమయాన్ని 30 నుంచి 25 గంటలకు తగ్గిస్తుంది.

## ఆ విషయంలో ప్రపంచ దేశాలు మమ్మల్ని అనుసరించాలి

పదహారేళ్ల కన్నా తక్కువ వయసున్న వారు సోషల్ మీడియా వాడకుండా నిషేధిస్తూ చట్టం తెచ్చిన ఆస్ట్రేలియా ప్రభుత్వం.. డిసెంబర్ 10 నుంచి అమలుకు సిద్ధమైన విషయం తెలిసిందే. గడువుకు ముందే ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ మొదలైన సోషల్ మీడియాల్లో అక్కడి పిల్లలను మెటా బ్లాక్ చేస్తోంది. పిల్లలను సోషల్ మీడియాలకు దూరంగా ఉంచడానికి తాము తీసుకుంటున్న చర్యలను ప్రపంచ దేశాలు అనుసరించాలని ఆస్ట్రేలియా ఇంటర్నెట్ రెగ్యులేటరీ సూచించింది. 16 ఏళ్ల లోపు పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలనే నిర్ణయం గురించి మొదట తాను ఆందోళన చెందానని.. కానీ ఈ విధానాన్ని చాలామంది తల్లిదండ్రులు ఆహ్వానిస్తుండడంతో తన ఆలోచనను మార్చుకున్నానని ఇ-సేఫ్టీ కమిషనర్ జూలీ ఇన్మాన్ గ్రాంట్ పేర్కొన్నారు. దేశంలోని పిల్లలపై సోషల్ మీడియా బ్యాన్ విధించడాన్ని ప్రపంచదేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయని.. ఈ విషయంలో అన్ని దేశాలకు ఆస్ట్రేలియా ఉదాహరణగా నిలవనుందన్నారు. పిల్లల ఖాతాలు బ్లాక్ చేస్తున్న నేపథ్యంలో అందులో ఉన్న ఫొటోలు, ఇతర డేటాను డౌన్‌లోడ్ చేసుకోవాల్సిందిగా సోషల్ మీడియా సంస్థలు వారికి సూచించాయి.

# అగ్ర దేశంలో టెర్రర్ అటాక్‌కు స్కెచ్.. కారు నిండా గన్స్‌తో పాక్ సంతతి వ్యక్తి

భారతదేశ రాజధాని ఢిల్లీలో టెర్రర్ అటాక్ మాదిరిగానే అగ్రరాజ్యం అమెరికాలో అతి పెద్ద ఉగ్ర కుట్ర బయటపడింది. డెలావేర్ యూనివర్సిటీలో చదువుతున్న పాకిస్తాన్‌కు చెందిన లుఖ్మాన్ ఖాన్ (25) అనే వ్యక్తి కాల్పులకు పక్కా స్కెచ్ చేశాడు. అతని కారులో భారీగా ఆయుధాలు, మందుగుండు సామగ్రి, బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు, ప్లాన్ అమలు చేసేందుకు సిద్ధం చేసుకున్న నోట్‌బుక్ స్వాధీనం చేసుకున్నట్లుగా యూఎస్ న్యాయశాఖ అధికారికంగా ప్రకటించింది. కాగా, యూనివర్సిటీ ఆఫ్ డెలావేర్ విద్యార్థి అయిన లుఖ్మాన్ ఖాన్ నవంబర్ 24న తన కారులో అనుమానాస్పదంగా కూర్చుని ఉండడాన్ని అక్కడి స్థానిక పోలీసులు గుర్తించారు. దీంతో అతని దగ్గరకు వెళ్లి విచారించి అతడి కారును చెక్ చేయగా కళ్లు బైర్లు కమ్మాయి. డిక్కీలో 357 క్యాలిబర్ హ్యాండ్‌గన్, 27 రౌండ్లతో లోడ్ చేసిన మూడు అదనపు మ్యాగజైన్లు, 9ఎంఎం గ్లాక్ మ్యాగజైన్, ఒక బాలిస్టిక్ ప్లేట్, ఒక చేతితో రాసిన నోట్‌బుక్ లభించాయి. హ్యాండ్‌గన్‌కు మైక్రో ప్లాస్టిక్ కన్వర్షన్ కిట్ అమర్చబడి ఉండటంతో అది సెమీ ఆటోమేటిక్ రైఫిల్‌లా పని చేస్తుందని పోలీసులు గుర్తించి లుఖ్మాన్ ఖాన్‌ను అరెస్ట్ చేశారు. స్పాట్‌లో దొరికిన ఓ నోట్‌బుక్‌లో సంచలన విషయాలు తెలిశాయి. నిందితుడు లుఖ్మాన్ ఖాన్ అటాక్ ఎలా చేయాలో అందులో క్లియర్‌గా రాశాడు. దాడికి ఉపయోగించే ఆయుధాలు, దాడి తర్వాత ఎలా తప్పించుకోవాలి లాంటి విషయాలను అందులో నోట్ చేసుకున్నాడు.

# ఉక్రెయిన్ చిన్నారులపై 'ఐరాస'లో తీర్మానం..

యుద్ధం మొదలు ఉక్రెయిన్ నుంచి బలవంతంగా తరలించిన చిన్నారులను రష్యా వెంటనే తిరిగి అప్పగించాలంటూ ప్రవేశపెట్టిన ఓ ముసాయిదా తీర్మానాన్ని ఐరాస జనరల్ అసెంబ్లీ ఆమోదించింది. యూఎన్‌జీఏలో మొత్తం 193 సభ్యదేశాలు ఉండగా.. 91 దేశాలు ఈ తీర్మానానికి అనుకూలంగా ఓటు వేయగా.. 12 వ్యతిరేకించాయి. భారత్, బ్రెజిల్, చైనా, ఈజిప్టు తదితర 57 దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి.

చిన్నారులపై యుద్ధ ప్రభావాల గురించి తీర్మానం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. 2014 నుంచి కుటుంబాలకు దూరమైన ఉక్రెయిన్ పిల్లలపై ప్రధానంగా దృష్టి సారించింది. రష్యా ఆక్రమిత ఉక్రెయిన్‌కు, రష్యాకు బలవంతంగా తరలించిన పిల్లల గురించి ప్రస్తావించింది. వారిని వెంటనే సురక్షితంగా, బేషరతుగా తిరిగి అప్పగించాలని, ఇటువంటి కార్యకలాపాలను వెంటనే నిలిపేయాలని రష్యాను డిమాండ్ చేసింది. బలవంతపు తరలింపులకు కారణమైన వారిపై అంతర్జాతీయ చట్టం ప్రకారం దర్యాప్తు చేయాలని పేర్కొంది. ఉక్రెయిన్ ఉప విదేశాంగశాఖ మంత్రి మరియానా బెత్సా ఈ ముసాయిదా తీర్మానాన్ని యూఎన్‌జీఏలో ప్రవేశపెడుతూ.. ఈ ఏడాది అక్టోబరు నాటికి 6,395 మంది చిన్నారులను బలవంతంగా తరలించారని ఆరోపించారు.

20 వేలకుపైగా ఈ తరహా కేసులపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మరోవైపు ఈ తీర్మానాన్ని రష్యా ఖండించింది. ఇది అబద్ధాలతో నిండి ఉందని రష్యా ప్రతినిధి మరియా జబోలోత్స్కాయ విమర్శించారు. తాము అంతర్జాతీయ మానవతా చట్టాన్ని ఉల్లంఘించినట్లు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు.

# మోదీ–పుతిన్ ఫార్చునర్ ప్రయాణం.. ఆంక్షలకు వ్యతిరేక రాజకీయ సందేశం



భారత ప్రధాని నరేంద్ర మోదీ మరియు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య జరిగిన ఇటీవలి సమావేశంలో, వారి టయోటా ఫార్చునర్ కారులో ప్రయాణించడం ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తికర చర్చలకు దారి తీసింది. ఈ సంఘటన రాజకీయ వ్యూహాలు మరియు ఆర్థిక ఆంక్షల మధ్య దృష్టి సారించింది. సాధారణంగా లగ్జరీ వాహనాల్లో ప్రయాణించే నాయకులు ఈసారి సర్దుకున్న ఎంపిక ప్రత్యేకంగా గమనార్హమైంది. ఈ ప్రయాణం కేవలం ఒక సాధారణ ఘటనగా కాకుండా, అంతర్జాతీయ సంబంధాల్లో ఒక ముఖ్యమైన సూచనగా మారింది. ఇది భారత–రష్యా సంబంధాల బలాన్ని మరింత హైలైట్ చేస్తుంది. లగ్జరీ కార్ల సాంకేతికతలో ముందంజలో ఉన్న రేంజ్ రోవర్, మెర్సిడెస్ బెంజ్ వంటి వాహనాలు అందుబాటులో ఉన్నప్పటికీ, మోదీ మరియు పుతిన్ టయోటా ఫార్చునర్‌ను ఎంచుకోవడం ఆశ్చర్యాన్ని కలిగించింది. ఈ ఎస్‌యువి మోడల్ దృఢత్వం మరియు విశ్వసనీయతకు ప్రసిద్ధి చెందినది, కానీ లగ్జరీ కేటగిరీలో ఇది మరింత సాధారణంగా భావించబడుతుంది. ఈ ఎంపిక వారి సర్దుకున్న వైఖరిని ప్రతిబింబిస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అలాగే, ఈ కారు జపాన్‌కు చెందినది కావడం వల్ల, యూరపియన్ బ్రాండ్‌లకు దూరంగా ఉండటం ఒక రాజకీయ కోణాన్ని సూచిస్తుంది. ఇది గ్లోబల్ ఆటంకాల మధ్య భారతం యొక్క డిప్లొమసీని బలపరుస్తుంది. 2022లో ఉక్రెయిన్‌తో రష్యా మధ్య ప్రారంభమైన యుద్ధం గ్లోబల్ రాజకీయాలను బలహీనపరిచింది, దీంతో అమెరికా మరియు యూరప్ దేశాలు రష్యాపై కఠిన ఆంక్షలు విధించాయి. ఈ ఆంక్షలు ఆర్థిక, వాణిజ్య మరియు సాంకేతిక రంగాలను ప్రభావితం చేశాయి, ముఖ్యంగా యూరపియన్ ఆటోమొబైల్ ఇండస్ట్రీని తాకింది. రష్యాలో లగ్జరీ కార్ల దిగుమతులు ఆగిపోయాయి, దీంతో స్థానిక మార్కెట్ ఇతర దేశాల వైపు మళ్లింది. ఈ సందర్భంలో జపాన్ వంటి మూడవ పక్ష దేశాల వాహనాలు ప్రాధాన్యత పొందాయి. ఇలాంటి ఆంక్షలు అంతర్జాతీయ సంబంధాల్లో కొత్త డైనమిక్స్‌ను సృష్టించాయి.

# భారత్–రష్యా ఇంధన సంబంధాలు ఆంక్షలకు మించి మెరుస్తున్నాయి



న్యూఢిల్లీ: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ఇంధన కొనుగోళ్ల విషయంలో తీవ్రంగా వ్యాఖ్యానించారు. ఇటీవల ఇండియా టుడే ఇచ్చిన ఇంటర్వ్యూలో, పుతిన్ అమెరికా ప్రస్తుత ఇంధన విధానాలను ఎండగట్టి, ద్వంద్వార్థకతలను ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయ శక్తి రాజకీయాల్లో కొత్త చర్చను రేకెత్తించాయి. పుతిన్ మాటలు భారత్‌తో రష్యా సంబంధాల బలాన్ని మరింత హైలైట్ చేశాయి. ఈ సందర్భంలో, పాశ్చాత్య దేశాల ఆంక్షలు రష్యా–భారత్ భాగస్వామ్యాన్ని ప్రభావితం చేయలేకపోతున్నాయని స్పష్టమైంది. పుతిన్ ఇంటర్వ్యూలో అమెరికా తమ అణు విద్యుత్ కేంద్రాల కోసం రష్యా నుంచి యురేనియం కొనుగోలు చేస్తున్నట్టు తెలిపారు. 'అమెరికా మా దేశం నుంచి ఇంధనం కొనే హక్కు ఉంటే, భారత్‌కు అలాంటి అవకాశాలు ఎందుకు దక్కకూడదు?' అని ప్రశ్నించారు. ఈ ప్రశ్న ట్రంప్ ప్రభుత్వం విధానాల్లోని అస్థిరతను బహిర్గతం చేస్తోంది. పుతిన్ ఈ విషయంలో భారత్‌పై ఆధారపడే అవసరం లేకుండా, రష్యా స్వయం సమృద్ధి సాధిస్తోందని కూడా సూచించారు. ఈ వ్యాఖ్యలు అమెరికా–రష్యా సంబంధాల్లో ఉద్రిక్తతను మరింత పెంచే అవకాశం ఉంది. భారత్‌తో రష్యా మధ్య ఇంధన భాగస్వామ్యం మరింత బలపడుతోందని పుతిన్ స్పష్టం చేశారు. పాశ్చాత్య దేశాలు విధించిన ఆర్థిక ఆంక్షలు ఈ సంబంధాన్ని ఎట్టి ప్రభావం చూపలేదని, రెండు దేశాల మధ్య వాణిజ్యం స్థిరంగా సాగుతోందని చెప్పారు. భారత్ రష్యా నుంచి పెట్రోలియం, యురేనియం వంటి ముఖ్యమైన ఇంధనాలను ఆదా చేస్తూనే ఉంది. ఈ భాగస్వామ్యం రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలకు మార్గదర్శకంగా మారుతోంది. పుతిన్ మాటలు భారత్‌కు మరింత ఆత్మవిశ్వాసాన్ని కలిగించాయి. ఈ ఇంటర్వ్యూ అంతర్జాతీయ మీడియాల్లో విస్తృత చర్చను రేకెత్తించింది. పుతిన్ వ్యాఖ్యలు ట్రంప్ ప్రభుత్వం ఇంధన విధానాల్లోని లోపాలను బహిర్గతం చేస్తూ, భారత్–రష్యా సంబంధాల బలాన్ని ప్రపంచానికి తెలియజేశాయి. భవిష్యత్తులో ఈ భాగస్వామ్యం మరింత బలపడి, అణు శక్తి మరియు ఇంధన రంగాల్లో కొత్త అవకాశాలను సృష్టించవచ్చు. పాశ్చాత్య ఆంక్షలు ఎదుర్కొన్నా, రష్యా–భారత్ మిత్రత్వం మెరుస్తూ, ప్రపంచ శక్తి రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తోంది.

# గుత్తాధిపత్య విమర్శలతో ప్రజల ఇబ్బందులు హైలైట్



న్యూఢిల్లీ: ఇటీవల ఇండిగో ఎయిర్‌లైన్స్ సర్వీసుల్లో విస్తృతఆలస్యాలు మరియు రద్దులు సంభవిస్తున్నాయి, దీనివల్ల దేశవ్యాప్తంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యలు ఎయిర్‌లైన్స్ ఆంతరిక సమస్యల వల్లనే కాకుండా, విమానయాన రంగంలోని పోటీ లోపాల వల్ల కూడా తీవ్రతరమవుతున్నాయని విమర్శకులు చెబుతున్నారు. ఈ పరిస్థితి ప్రజల రోజువారీ జీవితాలను ప్రభావితం చేస్తూ, వ్యాపారాలు, విద్యార్థుల ప్రయాణాలు, కుటుంబ సమావేశాలు అంతా ఆటకూర్చుకుంటున్నాయి. ఈ క్రైసిస్‌లో భాగంగా, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తన సోషల్ మీడియా ద్వారా తీవ్రంగా స్పందించారు, దీనిని ప్రభుత్వ విధానాలతో లింక్ చేశారు. రాహుల్ గాంధీ తన ట్విటర్‌లో పోస్ట్ చేసిన సందేశంలో, ఇండిగో వైఫల్యాన్ని 'ప్రభుత్వ గుత్తాధిపత్య నమూనాకు చెల్లించిన మూల్య'గా వర్ణించారు. ఈ రద్దులు మరియు ఆలస్యాల వల్ల సాధారణ ప్రజలు మరోసారి ఆర్థిక, మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నారని, ఇది తమ జీవితాల్లోకి గందరగోళాన్ని తీసుకు రావడమే కాకుండా, విశ్వాసాన్ని కూడా కోల్పోయేలా చేస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా, ఎయిర్‌లైన్స్ ప్రయాణికులు విమానాశ్రయాల్లో గంటల తరబడి, ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం ఆందోళన చెందుతున్న చిత్రాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రాహుల్ ఈ పరిస్థితిని ప్రభుత్వ బాధ్యతగా చూపిస్తూ, ప్రజల సమస్యలను ఎత్తిచూపారు. విమానయాన రంగంలో నాణ్యమైన పోటీ లేకపోవడం, ఒకే ఒక ఎయిర్‌లైన్స్ ఆధిపత్యం చెలరేగడం వల్లే ఇటువంటి సమస్యలు తలెత్తుతున్నాయని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. 'మ్యాచ్ ఫిక్సింగ్ లాంటి గుత్తాధిపత్యాలు కాదు, పోటీ ఆధారిత వ్యవస్థ ఉండాలి' అని వారి సందేశం ప్రతి రంగంలోనూ నిజాయితీ, పారదర్శకతను కోరుకుంటోంది. ఈ విమర్శలు ప్రభుత్వ విధానాలపై ప్రశ్నలు లేవనెత్తుతూ, రెగ్యులేటరీ సంస్థలు స్వతంత్రంగా పనిచేయాలని సూచిస్తున్నాయి. దీని ఫలితంగా, ఈ ట్వీట్ సోషల్ మీడియాలో విస్తృత చర్చనీయాంశమై, ప్రజల నుంచి మద్దతు స్వరాలు వినిపిస్తున్నాయి.

## శబరిమలలో తీవ్ర ఉద్రిక్తత.. భక్తుడి తల పగలగొట్టిన వ్యాపారి



శబరిమల: కేరళలోని ప్రసిద్ధ శబరిమల అయ్యప్ప క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. ప్రపంచ నలుమూలల నుంచి భక్తులు అయ్యప్ప దర్శనం కోసం భారీగా తరలి వస్తున్నారు. ఆలయ ప్రాంగణమంతా అయ్యప్ప నామస్మరణతో మార్మోగుతుంది. ఇదిలా ఉంటే.. శబరిమలలో ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. స్థానిక వ్యాపారి తెలుగు రాష్ట్రానికి చెందిన ఓ భక్తుడి తల పగలగొట్టిన ఘటన తీవ్ర కలకలం రేపింది. అయితే.. వాటర్ బాటిల్ ధర ఎక్కువగా ఉందని భక్తుడు ప్రశ్నించడంతో వ్యాపారి కోపంతో ఊగిపోయాడు. ఈ క్రమంలోనే భక్తుడి తలపై గాజు సీసాతో దాడి చేశాడు. అంతటితో ఆగకుండా హైదరాబాద్ నగరానికి చెందిన ఒక భక్తుడి మాలను తెంపేశాడు. దీంతో తెలుగు రాష్ట్రాలకు చెందిన భక్తులు షాపు వద్దకు చేరుకుని నిరసనకు దిగారు. ఈ తరుణంలో స్థానిక వ్యాపారులు సైతం ఎదురు దాడికి దిగడంతో అక్కడ ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. దీంతో పోలీసులు భక్తులను, స్థానిక వ్యాపారులను అడ్డుకున్నారు.

## నిత్యావసర వస్తువులపై సెస్సు లేదు

న్యూఢిల్లీ: పాన్‌మసాలా వంటి అయోగ్య (డీమెరిట్) ఉత్పత్తులపై తప్పిస్తే నిత్యావసర వస్తువులపై ప్రతిపాదిత 'ఆరోగ్య– జాతీయ భద్రత సెస్సు'ను విధించబోమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తేల్చిచెప్పారు. కొన్నింటిపై వచ్చే సెస్సు ఆదాయాన్నీ రాష్ట్రాలతో పంచుకుంటామని, ఆరోగ్య సంబంధిత పథకాలపై ఖర్చుచేసేందుకు అది ఉపయోగపడుతుందని తెలిపారు. 'ఆరోగ్య భద్రత, జాతీయ భద్రత సెస్సు బిల్లు–2025'ను గురువారం ఆమె లోక్‌సభలో ప్రవేశపెట్టారు. దేశానికి ముఖ్యమైన ఆరోగ్యం, జాతీయ భద్రతలకు ప్రత్యేకంగా వనరులు అందుబాటులో ఉండేలా చూడటమే బిల్లు ఉద్దేశమని వివరించారు. ''ఇదొక సెస్సు. నిత్యావసర వస్తువుల్లో దేనిపైనా ఇది పడదు. ఆరోగ్యానికి ముప్పుతెచ్చేవాటిపైనే వేస్తాం.అదికూడా ఎందుకంటే.. అలాగైనా వాటిని ప్రజలు వాడకుండా చూడాలనే. పాన్‌మసాలా తయారుచేసే కర్మాగారాల్లో యంత్రాల ఉత్పత్తి సామర్థ్యంపై దీనిని విధిస్తాం. ఇది ప్రతి కర్మాగారానికి వేరుగా ఉంటుంది'' అని నిర్మల చెప్పారు. పొగాకు ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకం విధించడానికి ఉద్దేశించిన 'సెంట్రల్ ఎక్సైజ్ సవరణ బిల్లు'కు పార్లమెంటు ఆమోదం లభించింది.

# ఇండిగో రద్దులతో విమానయాన ధరలు ఆకాశానికి..

న్యూఢిల్లీ: దేశీయ విమానయాన రంగంలో తీవ్ర కలకలం రేగుతోంది. ఇండిగో ఎయిర్‌లైన్స్ సర్వీసులు వందల సంఖ్యలో రద్దు చేయబడటంతో, టికెట్ ధరలు అనూహ్యంగా పెరిగాయి. ఈ అప్రత్యాశిత రద్దులు ప్రయాణికులను గందరగోళానికి గురిచేశాయి. సాధారణ ప్రయాణాలు కూడా ఇప్పుడు భారీ ఖర్చుతో మారాయి. ఈ పరిస్థితి విమానయాన రంగంలోని పోటీని ప్రభావితం చేస్తూ, ప్రయాణికులకు అదనపు భారాన్ని మోపుతోంది. దేశవ్యాప్తంగా ఈ సమస్య విస్తరిస్తున్న నేపథ్యంలో, ప్రయాణ సేవలు దెబ్బతిన్నాయి. వివిధ మార్గాల్లో టికెట్ ధరలు గణనీయంగా పెరిగాయి. ఉదాహరణకు, ఢిల్లీ నుంచి లండన్‌కు టికెట్ ధర రూ.25,000లకు చేరింది. అదే విధంగా, ఢిల్లీ నుంచి కొచ్చినకు టికెట్ ధర రూ.40,000కు ఎగజెట్ అయింది, ఇది సాధారణంగా రూ.5,000 నుంచి రూ.10,000 మధ్య ఉండేది. ఢిల్లీ–ముంబై మార్గంలో కూడా ధర రూ.40,452కు చేరింది. ఈ ధరల పెరుగుదల ఆర్థిక భారాన్ని పెంచుతూ, మధ్యస్థ తరగతి ప్రయాణికులను ఇబ్బంది పెడుతోంది. ఈ మార్పులు విమానయాన కంపెనీల ప్రణాళికల్లో భాగమా అనేది ప్రశ్నార్థకమే.

# బీసీలపై కాంగ్రెస్ ప్రభుత్వ అన్యాయానికి తార్కాణం ఈశ్వర్ చారి ఆత్మహత్య ఘటన

**ఈ దారుణానికి కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలి**

**బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు డిమాండ్**



హైదరాబాద్ :మేడిపల్లిలో బీసీ యువకుడు ఈశ్వర్ చారి ఆత్మహత్య ఘటనపై బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు స్పందించారు.బీసీలపై కాంగ్రెస్ ప్రభుత్వ అన్యాయానికి తార్కాణం ఈశ్వర్ చారి ఆత్మహత్య ఘటన అని విమర్శించారు. రాంచందర్ రావు.మేడ్చల్ –మల్కాజ్ గిరి జిల్లాలోని మేడిపల్లిలో శ్రీ సాయి ఈశ్వర్ చారి అనే బీసీ సామాజిక వర్గానికి చెందిన యువకుడు ఆత్మహత్యాయత్నం చేసి ప్రాణాలు కోల్పోయిన ఘటన తెలంగాణలోని సామాజిక న్యాయం పూర్తిగా కూలిపోయిందనడానికి పెద్ద నిదర్శనం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ హక్కులను అమలు చేయకపోవడం, ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం%–%వివక్షలతో తీవ్ర నిరాశ, ఆవేదనకు గురై సాయి ఈశ్వర్ చారి ఆత్మహత్యాయత్నం చేశాడు. బీసీలను మోసం చేస్తూ, వారి హక్కులను హరిస్తూ, అధికారంలోకి వచ్చి రెండేళ్లైనా ఒక్క వాగ్దానం కూడా నిలబెట్టుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వ వ్యవహారమే ఈ దారుణానికి కారణం. మృతుడు సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం పోచారం గ్రామానికి చెందినవాడు. జీవనోపాధి కోసం కుటుంబంతో కలిసి జీడిమెట్ల సమీపంలోని జగద్గిరిగుట్టలో నివసిస్తూ క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు.బీసీలకు సరైన అవకాశాలు, 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని మాటలు చెప్పి తీరా ఆ హామీని నిలుపుకోకుండా మోసం చేశారు. బీసీలకు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లించడం లేదు. బీసీ కార్పొరేషన్లకు నిధులు ఇవ్వలేదు. ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు.. గత కేసీఆర్ ప్రభుత్వం మాదిరిగానే బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తూ బీసీలను నయవంచకు గురిచేస్తోంది. ఈ వివక్షే ఒక యువకుడి మృతికి కారణమైంది. ఇది కేవలం ఒక కుటుంబం బాధ కాదు – ఇది బీసీల పట్ల ప్రభుత్వం చూపుతున్న వ్యవహార శైలికి ప్రతిబింబం. భారతీయ జనతా పార్టీ ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు.. ఈ దారుణానికి కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేసారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలి. బీసీ కార్పొరేషన్లకు నిధులను వెంటనే విడుదల చేయాలి. బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలన్నింటిని క్లియర్ చేయాలి. బీసీల హక్కుల కోసం–తెలంగాణలో సామాజిక న్యాయం కోసం బిజెపి పోరాటం కొనసాగిస్తూనే ఉంటుంది. బీసీలకు కాంగ్రెస్ సర్కారు చేస్తున్న అన్యాయం, అహంకార పాలనకు ముగింపు పలికేది ప్రజలేనన్నారు.

# బహిష్కరణల వెనుక మానవ అక్రమ రవాణా కీలక కారణమన్న మంత్రి



న్యూఢిల్లీ: 2009 నుంచి ఇప్పటివరకు 18,822 మంది భారత పౌరులను అమెరికా తమ దేశం నుంచి బహిష్కరించిందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. వీరిలో ఈ ఏడాది 2025 జనవరి నుంచి ఇప్పటివరకు 3,258 మందిని వెనక్కి పంపినట్లు తెలిపింది. ఇవాళ రాజ్యసభలో అడిగిన ఓ ప్రశ్నకు విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.మంత్రి అందించిన వివరాల ప్రకారం 2023లో 617 మంది, 2024లో 1,368 మంది భారతీయులను అమెరికా బహిష్కరించింది. ఈ ఏడాది వెనక్కి వచ్చిన 3,258 మందిలో 2,032 మంది సాధారణ కమర్షియల్ విమానాల్లో రాగా, మిగిలిన 1,226 మందిని యూఎస్ ఇమ్మిగ్రేషన్ అధికారుల ప్రత్యేక చార్టర్ విమానాల్లో భారత్‌కు పంపించారు.ఈ బహిష్కరణల వెనుక మానవ అక్రమ రవాణా కీలక కారణంగా ఉందని జైశంకర్ సభకు వివరించారు. దీనిపై జాతీయ దర్యాప్తు సంస్థ పాటు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా విచారణ జరుపుతున్నాయని, పంజాబ్‌లో ఈ తరహా కేసులు అత్యధికంగా నమోదయ్యాయని తెలిపారు.ఎన్ఐఏ ఇప్పటివరకు 27 మానవ అక్రమ రవాణా కేసులు నమోదు చేసి, 169 మందిని అరెస్ట్ చేసిందని మంత్రి పేర్కొన్నారు. 132 మందిపై ఛార్జ్‌షీట్లు దాఖలు చేసినట్లు చెప్పారు. ఈ ఏడాది ఆగస్టు 7న హర్యానా, పంజాబ్‌లో ఇద్దరు కీలక ట్రాఫికర్లను, అక్టోబర్ 2న హిమాచల్ ప్రదేశ్‌లో మరో ఇద్దరిని ఎన్ఐఏ అరెస్ట్ చేసిందని జైశంకర్ వివరించారు.

# బేకింగ్ సోడాను బెడ్‌కింద పెడితే ఏమవుతుంది?

బేకింగ్ సోడా వంటతో పాటు ఇప్పుడు మీ నిద్ర నాణ్యత, గది గాలి శుభ్రతను మెరుగుపరచడానికి కొత్త ట్రెండ్‌గా మారింది. సోడియం బైకార్బోనేట్ దుర్వాసనలను గ్రహించి, గాలిని తాజాగా మారుస్తుంది. ఇది పడకగదిలో శ్వాస సమస్యలను తగ్గించి, నిద్రను మెరుగుపరుస్తుంది. వంటగదిలో కేకులు, అప్పాలు చేయడానికి లేదా కొన్ని మొండి మరకలను తొలగించడానికి మాత్రమే ఉపయోగించే బేకింగ్ సోడా ఇప్పుడు కొత్త ట్రెండ్‌గా మారింది. ఈ రోజుల్లో చాలా మంది ప్రజలు తమ నిద్ర నాణ్యత, గదిలోని గాలి శుభ్రత గురించి ఆందోళన చెందుతున్నారు. ఈ సమస్యకు బేకింగ్ సోడా చాలా చవకైన, ప్రభావవంతమైన పరిష్కారం అని నిపుణులు, సోషల్ మీడియా వినియోగదారులు చెబుతున్నారు. బేకింగ్ సోడాలో ఉండే సోడియం బైకార్బోనేట్ అనేది తేలికపాటి ఆల్కలీన్ స్వభావం కలది. దీని ముఖ్యమైన లక్షణం ఏమిటంటే.. ఇది గాలిలోని దుర్వాసనలను గ్రహించే అద్భుతమైన సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. బేకింగ్ సోడా గదిని పరిమళభరితంగా చేయకపోయినా దుర్వాసనను తొలగించి గాలిని తాజాగా మారుస్తుంది. పడకగదిలోని కాలుష్యం లేదా దుమ్ము కారణంగా మీకు ఊపిరాడనట్లు అనిపించినప్పుడు, బేకింగ్ సోడా ఉపయోగపడుతుంది. రాత్రిపూట ముక్కు మూసుకుపోవడం లేదా ఊపిరాడకపోవడం వల్ల నిద్ర పట్టడంలో ఇబ్బంది పడేవారికి బేకింగ్ సోడా ఒక చవకైన ఉపశమన మార్గం. ఇది చిన్నపాటి శ్వాస సమస్యలను ఎదుర్కోవడంలో సహాయపడుతుంది. మీరు పడకగదిలో గాలి నాణ్యతను మెరుగుపరచడానికి బేకింగ్ సోడాను ఉపయోగించాలనుకుంటే.. ఈ సాధారణ పద్ధతిని అనుసరించండి.. గిన్నె ఎంచుకోండి: శుభ్రమైన గాజు పింగాణీ లేదా మందపాటి ప్లాస్టిక్ కప్పు లేదా చిన్న గిన్నెను తీసుకోండి. పొడిని చల్లండి: ఈ గిన్నెలో బేకింగ్ సోడా పొడిని చదునైన ఉపరితలంపై పడేలా తేలికగా చల్లండి. ఉంచాల్సిన స్థలం: ఆ గిన్నెను ఎవరూ తన్నకుండా లేదా నెట్టకుండా సురక్షితంగా మంచం కింద ఉంచండి. చాలా మంది దీనిని మంచం మధ్యలో ఛాతీకి దగ్గరగా ఉన్న ప్రాంతాన్ని ప్రభావితం చేయడానికి ఉంచుతారు. గాలి నాణ్యతను మెరుగ్గా ఉంచడానికి ప్రతి 3 నుండి 4 వారాలకు ఒకసారి ఆ పాత పొడిని తీసివేసి, కొత్త బేకింగ్ సోడాను మార్చడం చాలా ముఖ్యం. వంటకు మించి ఇంటి వాతావరణాన్ని మెరుగుపరచడంలో బేకింగ్ సోడా చూపించే ప్రభావం దానిపై మీ దృక్పథాన్ని ఖచ్చితంగా మారుస్తుంది.



# రెండు వారాల పాటు మెంతులు తీసుకుంటే..



మెంతి గింజల్లో అధికంగా ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అలాగే కడుపులో చికాకు, మలబద్ధకం తదితర సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుంది. అందుకే మెంతిగింజలు తీసుకోవడం వల్ల మంచి ప్రయోజనం లభిస్తుంది. మెంతులు ఆరోగ్యానికి మంచిదనే విషయం అందరికీ తెలిసిందే. మెంతుల్లోని ఫైబర్, ప్రోటీన్, ఐరన్, కాల్షియం, సోడియం, పొటాషియం, విటమిన్-డి, విటమిన్- సి తదితర పోషకాలు ఉంటాయని, మెంతులో ఆరోగ్యానికి ఎంతో మంచివని నిపుణులు సూచిస్తున్నారు. రక్తహీనతను తొలగిస్తుంది: మెంతి గింజలు శరీరంలోని రక్తహీనతను తొలగించడంలో బాగా పని చేస్తాయి. ఇందులో కరిగే ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిని స్థిరంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది: డయాబెటిస్ ఉన్న వారికి ఇది మంచి ఔషధమని నిపుణులు చెబుతున్నారు. మెంతులు పేగుల్లో కొలెస్ట్రాల్‌ను తగ్గించేందుకు పని చేస్తుంది. అలాగే కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉండడం వల్ల గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది. అలాగే రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. జీర్ణక్రియ: మెంతి గింజల్లో అధికంగా ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అలాగే కడుపులో చికాకు, మలబద్ధకం తదితర సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుంది. అందుకే మెంతిగింజలు తీసుకోవడం వల్ల మంచి ప్రయోజనం లభిస్తుంది. ఒక టేబుల్ స్పూన్ మెంతులు గింజలను రాత్రంతా నీటిలో నానబెట్టి. మరుసటి రోజు ఉదయం ఖాళీ కడుపుతో వాటిని తింటే అద్భుతమైన ప్రయోజనాలు ఉంటాయంటున్నారు. అధికం తీసుకుంటే కూడా ప్రమాదమేనట: మెంతులను అధిక మొత్తంలో తీసుకోవడం వల్ల కొన్నిసార్లు అలెర్జీ వంటి సమస్యలు తలెత్తవచ్చు. కొంతమందిలో విరోచనాలు, వికారం, తల తిరగడం వంటి సమస్యలు కనిపించవచ్చు. అలర్జీ ఉన్నవారు: అలెర్జీలు ఉన్న వారు మెంతి గింజలు తినే ముందు వైద్యుడిని సంప్రదించి సలహాలు తీసుకోవడం ఉత్తమమని వైద్యులు సూచిస్తున్నారు.

# 5 నిమిషాలు కేటాయిస్తే రోజంతా యాక్టివ్‌నెస్



ఈ రోజుల్లో, వేగంగా మారుతున్న జీవితంలో వ్యాయామం కోసం ప్రతిరోజూ జిమ్‌లో గంటలు గంటలు గడపడానికి, సుదీర్ఘమైన వ్యాయామం చేయడానికి చాలామందికి సమయం దొరకడం లేదు. ఈ రోజుల్లో, వేగంగా మారుతున్న జీవితంలో వ్యాయామం కోసం ప్రతిరోజూ జిమ్‌లో గంటలు గంటలు గడపడానికి, సుదీర్ఘమైన వ్యాయామం చేయడానికి చాలామందికి సమయం దొరకడం లేదు. 'సమయం లేదు' అనే కారణం చెప్పి, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసే వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. కానీ, కేవలం 30 నిమిషాలైనా వ్యాయామం చేయకపోవడం వల్ల దీర్ఘకాలంలో ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు నిపుణులు. ఈ సమస్యకు చెక్? పెట్టేందుకు నిపుణులు సూచిస్తున్న తేలికైన పద్ధతి మైక్రో-వర్కౌట్స్. కేవలం 5 నిమిషాలు చేసే ఈ వ్యాయామాలు శరీరాన్ని రోజంతా హుషారుగా ఉంచుతాయంటున్నారు నిపుణులు. మైక్రో-వర్కౌట్స్ అంటే రోజులో వేరువేరు సమయాల్లో, కేవలం 5 నుంచి 10 నిమిషాల పాటు చేసే చిన్నపాటి వ్యాయామాలు. ఈ వ్యాయామాలను మీ రోజువారీ పనుల మధ్య సులభంగా చేసుకోవచ్చు. ఉదయం కాఫీ బ్రేక్‌లో, మీటింగ్స్ మధ్య విరామాలలో, లేదా రాత్రి భోజనానికి ముందు కూడా చేసుకోవచ్చు. ఇవి జిమ్ మెంబర్‌షిప్‌తో పని లేకుండా, కేవలం శరీర బరువును ఉపయోగించి చేయగలిగే చిన్నపాటి కదలికలు. ఇవి కేవలం శారీరక ఆరోగ్యాన్నే కాక, మానసిక ఏకాగ్రతను, శక్తి స్థాయిలను కూడా పెంచడానికి సహాయపడతాయి. ముఖ్యంగా, నిరంతరంగా ఒకే చోట కూర్చునే ఉద్యోగులకు ఇది ఒక అద్భుతమైన ఆరోగ్య రహస్యం. మైక్రో-వర్కౌట్స్ అనేవి కేవలం సమయం లేని వారికి మాత్రమే కాదు, ఆరోగ్యంపై పెద్ద ప్రభావాన్ని చూపగల శక్తివంతమైన సాధనాలు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, రోజంతా ఒకేసారి 30 నిమిషాలు వ్యాయామం చేయడం కంటే, రోజులో చిన్న చిన్న విరామాలలో 5-10 నిమిషాలు చురుకుగా కదలడం వల్ల కూడా దాదాపు అదే ఫలితాలు లభిస్తాయి. 1. శక్తి పెరుగుతుంది: ఒకే చోట ఎక్కువ సేపు కూర్చుంటే మన శరీరంలో రక్త ప్రసరణ మందగిస్తుంది. కేవలం ఐదు నిమిషాల చిన్న వ్యాయామం చేయడం ద్వారా గుండె వేగం పెరుగుతుంది, మెదడుకు ఆక్సిజన్ సరఫరా మెరుగుపడుతుంది. ఇది తక్షణమే శరీరంలో పేరుకుపోయిన బద్ధకాన్ని తొలగించి, మిమ్మల్ని మరింత చురుకుగా, శక్తివంతంగా మారుస్తుంది. మధ్యాహ్నం వచ్చే నిద్రమత్తును తొలగించడానికి ఒక చిన్న వర్కౌట్ చాలా బాగా పనిచేస్తుంది. 2. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: భోజనం చేసిన తర్వాత కాసేపు నడవడం లేదా చిన్నపాటి వ్యాయామం చేయడం అనేది రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా నియంత్రించడానికి చాలా ముఖ్యం. ఉద్యోగులు భోజనం తర్వాత 5 నిమిషాలు మెట్లు ఎక్కడం లేదా కొన్ని స్క్వాట్స్ చేయడం ద్వారా, ఇన్సులిన్ మెరుగుపరచవచ్చు. ఇది ముఖ్యంగా మధుమేహం వచ్చే ప్రమాదం ఉన్నవారికి చాలా ప్రయోజనకరం.

# కివి నారింజ కంటే బెస్ట్..!



ఆరోగ్య ప్రయోజనాల పవర్‌హౌస్‌గా చెప్పవచ్చు. ఇందులో విటమిన్ సి, ఫైబర్ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది కేవలం రుచికి మాత్రమే కాదు, మన శరీరంలోని ప్రతి భాగానికి మేలు చేస్తుంది. అనేక విదేశీ పండ్లలో కివి ఒకటి. దీని బయటి భాగం కొద్దిగా గరుకుగా ఉన్నా, లోపల ఆకుపచ్చని రంగు, నల్లటి గింజలతో అద్భుతమైన రుచిని, పోషకాలను అందిస్తుంది. వైద్యులు కూడా డెంగ్యూ వంటి రోగాల సమయంలో ప్లేట్‌లెట్స్‌ను పెంచడానికి కివి తినమని సిఫార్సు చేస్తుంటారు. విటమిన్ సి యొక్క అపారమైన మూలమైన కివిని రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం వలన, మీ నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది, జీర్ణ సమస్యలు మటుమాయమవుతాయి మరియు గుండె జబ్బుల నుండి రక్షణ లభిస్తుంది. కివి పండు రక్తపోటును తగ్గించడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇందులో ఉండే పొటాషియం రక్తనాళాలను సడలించి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. కివి పండులో నారింజ పండు కంటే ఎక్కువ విటమిన్ సి ఉంటుంది. ఇది మీ రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేసి, జలుబు, ఫ్లూ వంటి సాధారణ అంటువ్యాధుల నుండి రక్షిస్తుంది. కివి పండులో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. దీనిలోని 'యాక్టినిడైన్' అనే ఎంజైమ్ ఆహారంలోని ప్రోటీన్లను విచ్ఛిన్నం చేయడంలో సహాయపడుతుంది, తద్వారా అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి. నిద్రలేమితో బాధపడేవారు రోజూ నిద్రపోయే ముందు ఒకటి లేదా రెండు కివి పండ్లను తింటే మంచిది. కివిలో సెరోటోనిన్ యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి నిద్రను ప్రేరేపించే హార్మోన్లను పెంచి, నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తాయి. కివిలో ఉండే విటమిన్ సి మరియు యాంటీఆక్సిడెంట్లు కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. ఇది చర్మాన్ని యవ్వనంగా, మృదువుగా ఉంచడంలో సహాయపడుతుంది మరియు ముడతలను తగ్గిస్తుంది. కివిలో లుటిన్ జియాక్సంతిన్ అనే రెండు శక్తివంతమైన సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి వయస్సు సంబంధిత మస్క్యులర్ డిజెనరేషన్ నుండి కళ్ళను రక్షించడంలో సహాయపడతాయి. కివి పండులో రక్తం గడ్డకట్టడాన్ని నిరోధించే లక్షణాలు ఉన్నాయి. రోజూ కివి తినడం వల్ల రక్తంలో కొవ్వు (ట్రైగ్లిజరైడ్స్) స్థాయిలు తగ్గుతాయి మరియు రక్తం పల్చగా ఉండటానికి సహాయపడుతుంది.

# టమాటాలు తింటే కిడ్నీలో రాళ్లు వస్తాయా!

కిడ్నీలో రాళ్లు అంటే చాలా మందికి వెంటనే గుర్తొచ్చే అపోహ టమాటాలు తినడం ఆపాలి అనేదే. టమాటాలు ఎక్కువగా తినడం లేదా వాటిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల కిడ్నీలో రాళ్లు వస్తాయని చాలా మంది నమ్ముతారు. అయితే ఇది కేవలం ఒక అపోహ మాత్రమే అని నిపుణులు కొట్టిపారేస్తున్నారు. ప్రపంచంలో అత్యధికంగా తినే కూరగాయలలో టమోటా ఒకటి కాబట్టి ఇది నిజమైతే కిడ్నీలో రాళ్లతో బాధపడే వారి సంఖ్య మరింత ఎక్కువగా ఉండాలి కదా అని వారు ప్రశ్నిస్తున్నారు. టమాటాలు కిడ్నీలో రాళ్లకు ముడిపడటానికి కారణం వాటిలో ఆక్సలేట్ ఉండటమే. కిడ్నీలో రాళ్లు ఏర్పడే రాళ్లలో కాల్షియం ఆక్సలేట్ రాళ్లు సర్వసాధారణం. అయితే టమాటాల్లో ఆక్సలేట్ చాలా తక్కువగా ఉంటుంది. 100 గ్రాముల టమాటాల్లో కేవలం 5 మిల్లీగ్రాముల ఆక్సలేట్ మాత్రమే ఉంటుంది. కిడ్నీలో రాళ్లు ఏర్పడటానికి ఇంత తక్కువ మొత్తం సరిపోదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. డీహైడ్రేషన్ : మూత్రపిండాల్లో రాళ్లు రావడానికి ప్రధాన కారణం డీహైడ్రేషన్. మీరు ఎక్కువగా కూర్చునే ఉద్యోగం చేసినా లేదా కఠినమైన శారీరక పనిలో పాల్గొన్నా రోజుకు కనీసం 2.5 లీటర్ల నుండి 3 లీటర్ల నీరు త్రాగడం తప్పనిసరి. కిడ్నీలో రాళ్లు ఏర్పడటానికి కారణం అంతర్లీన ఆరోగ్య పరిస్థితి, కొన్ని ఎంజైమ్‌ల లోపం లేదా జీవక్రియ సమస్యలు కావచ్చు. అరుదైన రుగ్మత: ఆక్సలోసిస్ అనే అరుదైన జీవక్రియ రుగ్మత కారణంగా మూత్రపిండాలు శరీరం నుండి కాల్షియం ఆక్సలేట్ స్ఫటికాలను మూత్రం ద్వారా విసర్జించడం ఆపివేస్తాయి. ఇది కిడ్నీలు పనిచేయడం మానేయడానికి దారితీయవచ్చు. కిడ్నీలో అన్ని రాళ్లు ఒకే రకంగా ఉండవు. కాల్షియం ఆక్సలేట్‌తో పాటు యూరిక్ యాసిడ్, స్ట్రువైట్ రాళ్లు, సిస్టీన్ రాళ్లు వంటి ఇతర రకాల స్ఫటికాల వల్ల కూడా రాళ్లు ఏర్పడతాయి. కొన్ని మాంసాహార ఆహారాలు తినడం వల్ల కిడ్నీలో రాళ్లు వచ్చే ప్రమాదం పెరుగుతుందనే నమ్మకం కూడా తప్పు. యూరిక్ యాసిడ్ అధికంగా ఉండటం వల్ల కిడ్నీలో రాళ్లు ఏర్పడితే, వైద్యులు మందులు సూచిస్తారు.



# దంతాలపై ఎనామిల్‌ను పాడుచేసే ఆహార అలవాట్లు!

ముత్యాల్లాంటి తెల్లని దంతాలు ఆరోగ్యంగా ఉండాలంటే, కేవలం రోజుకు రెండుసార్లు బ్రష్ చేస్తే సరిపోదు. మీరు రోజూ పాటించే కొన్ని చిన్న చిన్న ఆహారపు అలవాట్లు దంత క్షయానికి, చిగుళ్ల సమస్యలకు ప్రధాన కారణం కావచ్చు. ముత్యాల్లాంటి తెల్లని దంతాలు ఆరోగ్యంగా ఉండాలంటే, కేవలం రోజుకు రెండుసార్లు బ్రష్ చేస్తే సరిపోదు. మీరు రోజూ పాటించే కొన్ని చిన్న చిన్న ఆహారపు అలవాట్లు దంత క్షయానికి, చిగుళ్ల సమస్యలకు ప్రధాన కారణం కావచ్చు. దంతాల ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు కొన్నిరకాల ఆహారపదార్థాలు తినకూడదంటున్నారు డెంటిస్ట్?లు. దంతాల ఆరోగ్యాన్ని దెబ్బదీసే అత్యంత హానికరమైన ఐదు ఆహారపు అలవాట్లు ఏవో తెలుసుకుందాం..

1. ఐస్ నమలడం: వేసవిలో చల్లని పానీయాలు తాగిన తర్వాత చివర్లో మిగిలిన ఐస్ ముక్కలను నమలడం చాలా మందికి ఒక అలవాటుగా ఉంటుంది. దంత వైద్యుల ప్రకారం ఇది అత్యంత చెత్త అలవాట్లలో ఒకటి. ఐస్ చాలా గట్టిగా ఉంటుంది. దాన్ని నమలడం వల్ల దంతాల ఎనామెల్ బలహీనపడటమే కాక, దంతాలు పగలడం లేదా చిట్లిపోవడం జరగవచ్చు. ఇది దంతాల సున్నితత్వాన్ని పెంచుతుంది. చల్లని పానీయాలు తాగిన తర్వాత ఐస్‌ను మింగేయాలి, కానీ నమలవద్దు. 2. స్నాక్స్ తరుచుగా తినడం: పదేపదే చిన్న చిన్న స్నాక్స్, ముఖ్యంగా కార్బోహైడ్రేట్లు లేదా చక్కెర ఎక్కువగా ఉన్న వాటిని తీసుకోవడం దంతాలకు చాలా ప్రమాదకరం. ఏదైనా తిన్న ప్రతిసారీ, నోటిలోని బ్యాక్టీరియా ఆహార శకలాలను ఉపయోగించి యాసిడ్‌లను ఉత్పత్తి చేస్తుంది. ఈ యాసిడ్ దంతాలపై దాడి చేసి ఎనామెల్‌ను కరిగిస్తుంది. రోజంతా పదేపదే తింటే, నోరు ఆ యాసిడ్ దాడి నుంచి కోలుకోవడానికి సమయం దొరకదు. స్నాక్స్ తీసుకునే సమయాన్ని పరిమితం చేయాలి. స్నాక్ తిన్న తర్వాత వెంటనే మంచి నీటితో నోటిని పుక్కిలించాలి. 3. పుల్లటి పండ్లు లేదా జ్యూసులు: నిమ్మకాయలు, నారింజ, ద్రాక్ష వంటి పుల్లటి పండ్ల రసాలు, సోడా, ఎనర్జీ డ్రింక్స్ వంటి పానీయాలు తరచుగా తాగడం లేదా నోటిలో ఎక్కువసేపు ఉంచుకోవడం దంతాల క్షయానికి దారితీస్తుంది. ఈ పానీయాలలో ఉండే అధిక ఆమ్లత్వం దంతాల ఎనామెల్‌ను నేరుగా కరిగించి, దంత క్షయం కలిగేలా చేస్తుంది. యాసిడ్ ఉన్న పానీయాలను స్ట్రా ఉపయోగించి తాగడం ద్వారా వాటిని దంతాలకు తక్కువగా తగిలేలా చేయవచ్చు. ఈ పానీయాలు తీసుకున్న వెంటనే బ్రష్ చేయకుండా, కేవలం నీటితో నోరు శుభ్రం చేసుకోవాలి. 4. రాత్రి పూట తిని బ్రష్ చేయకపోవడం: రాత్రి పడుకునే ముందు చిరుతిండ్లు తిని, సరిగ్గా బ్రష్ చేయకుండా నిద్రపోతే, అది నోటి ఆరోగ్యానికి ఒక పెద్ద ముప్పు. నిద్రపోతున్నప్పుడు లాలాజలం ఉత్పత్తి తగ్గిపోతుంది. లాలాజలం దంతాలను శుభ్రం చేయడంలో మరియు యాసిడ్‌ను తటస్థీకరించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. నోటిలో ఆహార శకలాలు ఉంటే, లాలాజలం లేకపోవడం వల్ల బ్యాక్టీరియా సులభంగా పెరిగి, రాత్రంతా దంతాలపై దాడి చేస్తుంది. రాత్రి భోజనం చేసిన తర్వాత, పడుకోవడానికి ముందు కచ్చితంగా రెండు నిమిషాలు ఫ్లోరైడ్ టూత్‌పేస్ట్‌తో బ్రష్ చేయాలి.



# వడ్డీ రేట్లను తగ్గించిన ఆర్బీఐ




లోన్లు తీసుకున్న వారికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తీపి కబురు చెప్పింది. ఈ మేరకు తాజాగా జరిగిన ద్రవ్య పరపతి సమీక్షలో తీసుకున్న నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఇవాళ అధికారికంగా ప్రకటించారు.దేశంలోని ఆర్థిక వృద్ధి, ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో ఉంచుకొని రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్లుగా తెలిపారు. ఈ పరిణామంతో ప్రస్తుతం 5.50 శాతంగా ఉన్న రెపో రేటు 5.25 శాతానికి తగ్గనుంది. ప్రస్తుతం 3.35 శాతంగా ఉన్న రివర్స్ రెపో రేటులో ఎలాంటి మార్పు లేదు. అదేవిధంగా క్యాష్ రిజర్వ్ రేషియో యథాతథంగా ఉండగా, ద్రవ్యోల్బణం అంచనా 4.2 శాతం వద్దే కొనసాగనుంది. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో హోమ్ లోన్, కారు లోన్, పర్సనల్ లోన్‌లపై వడ్డీ రేట్లు మరింత తగ్గే అవకాశం ఉంది. కాగా, ఇప్పటికే వరుసగా రెండోసారి రెపో రేటు తగ్గడం విశేషం. ఈ సందర్భంగా ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ.. జీడీపీ వృద్ధి అంచనా 2025-26లో 6.5 శాతం నుంచి 6.7 శాతానికి పెంచినట్లు తెలిపారు. ఆర్థిక వృద్ధిని మరింత ఊపందుకోవడానికి, ప్రజలకు చౌకైన రుణాలు అందేలా ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. తాజా వడ్డీ రేట్ల తగ్గింపుతో దేశవ్యాప్తంగా బ్యాంకులు తమ లోన్ వడ్డీ రేట్లను త్వరలోనే సవరించనున్నాయి. సామాన్యుడికి ఇది గొప్ప ఊరట కలిగించే నిర్ణయంగా ఆర్థిక నిపుణులు అభివర్ణిస్తున్నారు.

# ఫిన్‌ఫ్లూయెన్సర్ అవధూత్ సాఠేపై సెబీ నిషేధం..

ఆర్థిక వ్యవహారాల ఇన్‌ఫ్లూయెన్సర్ అవధూత్ సాఠేకు సెబీ ఊహించని షాక్ ఇచ్చింది. ఈ మేరకు ఆయనతో పాటు భార్య గౌరీ సాఠే, వారి కంపెనీ అవధూత్ సాఠే ట్రేడింగ్ అకాడమీ ని ఏకంగా స్టాక్ మార్కెట్ నుంచి శాశ్వతంగా నిషేధించింది. గురువారం జారీ చేసిన ఆదేశాల మేరకు వారి నుంచి రూ.546 కోట్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రముఖ స్టాక్ మార్కెట్ ట్రైనర్‌గా అవధూత్ సాఠేకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్ యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌లో లక్షల మంది ఫాలోవర్స్ ఉన్న విషయం తెలిసిందే. మొదట విద్య పేరుతో కోర్సులు అమ్మారు. అనంతరం తన క్లాసుల్లో రియల్ టైమ్‌లో షేర్లు కొనండి, అమ్మండి, ఎంట్రీ ధర ఇద్దాం, స్టాప్‌లాస్ ఇద్దాం, టార్గెట్ ఇద్దాం అంటూ నేరుగా ట్రేడింగ్ సలహాలు ఇవ్వడం మొదలుపెట్టాడు. దీంతో ఒక్కొక్కరు రూ.6.75 లక్షల వరకు ఫీజు కట్టి ప్రీమియం వాట్సాప్ గ్రూపుల్లో చేరారు. ఈ విషయంలో 2024లోనే సెబీ వార్నింగ్ ఇచ్చినా.. అవధూత్ సాఠే యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియోలు చేస్తూ ప్రైవేట్ వాట్సాప్ గ్రూపుల్లో తన దందా కొనసాగించాడు. దీంతో సెబీలో రిజిస్టర్ చేయించుకోకుండా పెట్టుబడి సలహాదారుగా ఆయన పనిచేశారని, లాభాలు చూపించి నష్టాలను దాచి అందరినీ మోసం చేశారని అభియోగాలు ఉన్నాయి. పైగా గ్యారంటీ రిటర్నస్ అని తప్పుడు ఆశలు చూపి రిటైల్ ఇన్వెస్టర్లను మోసం చేశారని ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో సెబీ అవధూత్ సాఠే ట్రేడింగ్ అకాడమీని ఏకంగా స్టాక్ మార్కెట్ నుంచి శాశ్వతంగా నిషేధిస్తూ నిర్ణయం తీసుకుంది. రూ.546 కోట్ల అక్రమ ఆదాయాన్ని బ్యాంక్ ఖాతాల నుంచి స్వాధీనం చేసుకుని ఫిక్స్‌డ్ డిపాజిట్లలో లాక్ చేయించింది.



# ఫుడ్ డెలివరీ సేవలను తాత్కాలికంగా నిలిపేసిన ఓలా

ప్రముఖ క్యాబ్ సేవల ప్లాట్‌ఫామ్ ఓలా కన్స్యూమర్ తన ఫుడ్ డెలివరీ కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపేసినట్టు తెలుస్తోంది. యాప్‌ను అప్‌డేట్ చేసిన తర్వాత ఓలా ఫుడ్స్ సేవలు ఇకపై అందుబాటులో లేవని కనిపిస్తున్నట్టు మనీకంట్రోల్ తన కథనంలో పేర్కొంది. యాప్ పాత వెర్షన్‌లో సైతం ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్(ఓఎన్‌డీసీ) ద్వారా పనిచేసే క్లౌడ్ కిచెన్ వ్యాపార ఆర్డర్లను కూడా తీసుకోవడంలేదు. అయితే, రైడ్-హెయిలింగ్ యాప్ ఓలా ఫుడ్స్‌ను పునఃప్రారంభిస్తుందా లేదా వ్యాపారాన్ని పూర్తిగా వదిలివేస్తుందా అనేది స్పష్టంగా తెలియదు. గడిచిన రెండేళ్ల కాలంలో ఓలా క్యాబ్ సేవలు, ఈ-స్కూటర్ల తయారీ మినహా వివిధ వ్యాపారాలను ప్రారంభించి, తర్వాత మూసేసింది. ముఖ్యంగా యూజ్‌డ్ కార్ల విభాగం ఓలా కార్స్, ఓలా డ్యాష్, క్విక్ కామర్స్ విభాగం లోనూ పలీట్ ప్రాజెక్టుల రూపంలో కొంతకాలం నిర్వహించింది. ఫుడ్ డెలివరీ విభాగంలో ఓలా చేసిన మొదటి ప్రయత్నం ఇది మాత్రమే కాదు. భవిష్ అగర్వాల్ నేతృత్వంలోని ఈ సంస్థ మొదట 2015లో ఈ వ్యాపారంలోకి అడుగుపెట్టింది. 2019లో, ఇది ఓలా ఫుడ్స్‌ను క్లౌడ్-కిచెన్‌గా ఇన్-హౌస్ బ్రాండ్‌లతో, ఓలా లాజిస్టిక్స్ నెట్‌వర్క్ ద్వారా డెలివరీలు చేసింది. ఆ తర్వాత 2023లోనూ కంపెనీ ప్రభుత్వ ఓఎన్‌డీసీలో చేరి తన క్యాబ్ సేవల యాప్ ద్వారానే ఫుడ్ డెలివరీ సేవలను అందించింది. 2024 డిసెంబర్ నాటికి 100 నగరాలకు ఫుడ్ డెలివరీ సేవలను విస్తరించింది. అయితే, పరిమిత ఆర్డర్‌ల కారణంగా ఓలా ఈ సేవలను నిలిపివేసింది.




# రూపాయి పతనంతో ఫ్రిడ్జ్‌లు, ఏసీల ధరలను పెంచే యోచనలో కంపెనీలు

గత కొన్ని ట్రేడింగ్ సెషన్లలో భారత కరెన్సీ రూపాయి విలువ రికార్డు స్థాయికి పతనమైంది. దీంతో అమెరికా డాలరుతో పోలిస్తే రూపాయి రూ.90 దాటింది. ఈ క్రమంలో క్షీణిస్తున్న రూపాయి విలువ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఎయిర్ కండిషనర్ల నుంచి టెలివిజన్ ప్యానెల్‌ల వరకు ఉత్పత్తుల ధరలను 10 శాతం వరకు పెంచాలని కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ సంస్థలు భావిస్తున్నాయి. రూపాయి విలువ తగ్గడంతో పాటు, కంపెనీలు మెమరీ చిప్‌లకు సంబంధించి ముడిసరుకు ఖర్చులు, పెరుగుతున్న రాగి, ప్లాస్టిక్, ఇతర ముడిసరుకుల ఖర్చులను కూడా పరిశీలిస్తున్నాయి. దీనివల్ల పూర్తిగా తయారీలో ఖర్చులు ఎక్కువగా మారుతున్నాయని కంపెనీ చెబుతున్నాయి. ఫలితంగా స్మార్ట్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు, టీవీలు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు, ఎయిర్ కండిషనర్లు, ఇతర పెద్ద గృహోపకరణాల కంపెనీలు తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉన్నాయి. వివిధ బ్రాండ్‌ల కింద టీవీలను సరఫరా చేసే తయారీ కంపెనీ ఇప్పటికే 7-10 శాతం మేర ధరలను పెంచుతున్నట్టు ప్రకటించగా, ప్రముఖ గృహోపకరణాల తయారీ కంపెనీ తన రిఫ్రిజిరేటర్లు, ఏసీల ధరలను 5-7 శాతం పెంచాలని చూస్తోంది. ఈ పెంపు ప్రభావాన్ని ప్రజలు రాబోయే వారాల్లో లేదా 2026 ప్రారంభంలో చూడవచ్చని పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి.





# లక్మే సహ వ్యవస్థాపకురాలు సిమోన్ టాటా కన్నుమూత

ఇండియన్ కాస్మోటిక్స్, రిటైల్ రంగంలో ప్రముఖ వ్యక్తి, లక్మే సహ-వ్యవస్థాపకురాలు సిమోన్ టాటా (95) గురువారం తెల్లవారుజామున ముంబైలో వయసు మీద పడటంతో కన్నుమూశారు.ప్రముఖ వ్యాపారవేత్త, ప్రస్తుత టాటా ట్రస్టస్ చైర్మన్ నోయల్ టాటా కు తల్లి కాగా, దివంగత రతన్ టాటాకు ఆమె సవతి తల్లి. 1930లో స్విట్జర్లాండ్‌లో సిమోన్ జెజీభాయ్‌గా జన్మించిన ఆమె 1955లో టాటా కుటుంబ సభ్యుడు నావల్ హెచ్.టాటాను వివాహం చేసుకుని భారత్‌లోనే స్థిరపడ్డారు. ఈ ఇద్దరు దంపతులు నోయల్ టాటా, నెవిల్ టాటా అనే ఇద్దరు కుమారులను దత్తత తీసుకున్నారు. కాగా, సిమోన్ టాటా భారతదేశంలోనే మొదటి ప్రీమియం బ్యూటీ ప్రాడక్ట్ బ్రాండ్ లక్మేని 1952లో ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ కోరిక మేరకు సహ-వ్యవస్థాపకురాలిగా వ్యవహరించి.. ఆ బ్రాండ్‌ను దశాబ్దాల పాటు అగ్రపథంలో నడిపించారు. ఆ తర్వాత ట్రెంట్ రిటైల్ కంపెనీకి చైర్‌పర్సన్‌గా కూడా పనిచేశారు. సిమోన్ టాటా మరణం పట్ల టాటా ఫ్యామిలీ, దేశంలోని రిటైల్-బ్యూటీ రంగ వ్యాపారవేత్తలు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నారు.



# షమీకి జాతీయ జట్టులో చోటు లేకపోవడంపై హర్భజన్ సెలక్టర్లను తీవ్రంగా విమర్శించారు



భారతీయ క్రికెట్ ఫ్యాన్స్ మధ్య ఇటీవల చర్చనీయాంశమైన విషయం మొహమ్మద్ షమీకి జాతీయ జట్టులో చోటు లేకపోవడం. డొమెస్టిక్ క్రికెట్‌లో అద్భుతమైన ప్రదర్శన చేస్తున్నప్పటికీ, సెలక్టర్లు అతన్ని పక్కకు పెట్టడం సరైనదేనా అని మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ ప్రశ్నించారు. షమీ లాంటి ప్రతిభావంతుడైన ఫాస్ట్ బౌలర్‌ను అవకాశం ఇవ్వకపోవడం ద్వారా టీమ్ సెలక్షన్ ప్రక్రియలో లోపాలు ఉన్నాయని హర్భజన్ స్పష్టం చేశారు. ఈ విషయంపై ఆయన తన సోషల్ మీడియా ద్వారా తీవ్ర వ్యాఖ్యలు చేశారు, ఇది క్రికెట్ ప్రేమికుల్లో కూడా చర్చకు దారితీసింది. భారతీయ క్రికెట్ బోర్డు (బీసీసీఐ) సెలక్టర్లు మంచి ప్రతిభలను సైడ్‌లైన్ చేస్తున్నారని హర్భజన్ ఆరోపించారు. డొమెస్టిక్ టోర్నీల్లో మెరిసే బౌలర్లు జాతీయ జట్టులోకి రాకపోవడం ద్వారా టీమ్‌కు దెబ్బ తగులుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమస్య భారత క్రికెట్ భవిష్యత్తుకు ఆటంకంగా మారుతోందని, సెలక్టర్లు ప్రదర్శనల ఆధారంగా మాత్రమే నిర్ణయాలు తీసుకోవాలని హర్భజన్ సూచించారు. ఇలాంటి తప్పిదాలు కొనసాగితే, యువతరం డిస్కరేజ్ అవుతుందని ఆయన హెచ్చరించారు.ప్రసిద్ధ్ కృష్ణా మంచి బౌలరే అని ఒప్పుకున్నప్పటికీ, అతనికి ఇంకా చాలా నేర్చుకోవాల్సి ఉందని హర్భజన్ పేర్కొన్నారు. వైట్ బాల్ క్రికెట్‌లో మ్యాచ్‌లు గెలిపించే స్థాయి బౌలర్లు ప్రస్తుత భారత టీమ్‌లో లేరని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ లోపాన్ని పరిష్కరించడానికి షమీ లాంటి అనుభవజ్ఞులను తిరిగి తీసుకురావాలని హర్భజన్ కోరారు. టీమ్ కంబైనేషన్‌లో మార్పులు తప్పని సరి అని, ఇది భారత క్రికెట్‌కు మేలు చేస్తుందని ఆయన నమ్ముతున్నారు. సమీపంలో సింధు మాస్టర్స్ అథ్లెటిక్ ట్రోఫీలో సర్వీసెస్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో షమీ అద్భుతమైన ప్రదర్శన చేశారు.

# తెలుగు కుర్రాడు నితీశ్‌కు చాన్స్?



భారత్, సౌతాఫ్రికా మధ్య వన్డే సిరీస్ రసవత్తరంగా మారింది. తొలి వన్డేలో భారత్ విజయం సాధించగా.. రెండో వన్డేలో సౌతాఫ్రికా గెలిచి సిరీస్ 1-1తో సమం చేసింది. రెండో వన్డేల్లో భారత్ 359 పరుగుల లక్ష్యం పెట్టినా సౌతాఫ్రికా ముందు చిన్నదే అయిపోయింది. ఇప్పుడు సిరీస్ ఫలితం వైజాగ్‌లో రేపు జరిగే ఆఖరిదైన మూడో వన్డేపై ఆధారపడింది. కాబట్టి, ఈ మ్యాచ్ ఇరు జట్లకు డూ ఆర్ డై. ఇరు జట్ల ప్రదర్శనను చూస్తే ఈ మ్యాచ్ కూడా హోరాహోరీగా సాగడం ఖాయంగానే కనిపిస్తుంది. ఈ క్రమంలోనే భారత జట్టు తమ లోపాలను సరిదిద్దుకునే పనిలో పడింది. మూడో వన్డేకు తమ తుది జట్టులో పలు మార్పులు చేసే అవకాశం ఉంది.గత రెండు మ్యాచ్‌ల్లో బెంచ్‌కే పరిమితమైన తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డికి మూడో వన్డేలో చోటు దక్కే అవకాశం ఉంది. బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ రెండు మ్యాచ్‌ల్లోనూ ఆకట్టుకోలేదు. రెండు మ్యాచ్‌ల్లో కలిపి 3 వికెట్లే తీశాడు. అంతకుమించి భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. దీంతో అతనిపై టీమ్ మేనేజ్‌మెంట్ వేటు వేసే అవకాశాలే ఎక్కువ. అతని స్థానాన్ని నితీశ్‌తో భర్తీ చేయొచ్చు. నితీశ్ రాకతో బ్యాటింగ్‌తోపాటు బౌలింగ్ దళానికి బలం చేకూరినట్టు అవుతుంది. అయితే, గత రెండు మ్యాచ్‌ల్లో బ్యాటర్లు బాగానే రాణించినా బౌలర్ల వైఫల్యమే కనిపించింది. మరి, స్పెషలిస్ట్ పేసర్ ప్రసిద్ధ్‌ను కాకుండా పేస్ ఆల్‌రౌండర్ నితీశ్‌ను తీసుకుంటారా? అన్న ప్రశ్న కూడా ఉంది. గాయం నుంచి కోలుకున్న తర్వాత రిషబ్ పంత్‌కు ఇదే తొలి వన్డే సిరీస్. అయితే, తొలి రెండు మ్యాచ్‌ల్లో అతనికి తుది జట్టులో చాన్స్ దక్కలేదు. రుతురాజ్ గైక్వాడ్‌ను తీసుకున్నారు. రెండో వన్డేలో గైక్వాడ్ శతకం బాదడంతో అతన్ని తప్పించడం కష్టమే. కానీ, టీమ్ మేనేజ్‌మెంట్ పంత్‌ను ఎలాగైనా తుది జట్టులోకి తీసుకోవాలని భావిస్తున్నట్టు సమాచారం. అందుకోసం స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌పై వేటు వేయనున్నట్టు తెలుస్తోంది. సుందర్ రెండు వన్డేల్లోనూ నిరాశ పరిచాడు. తొలి మ్యాచ్‌లో 13 రన్స్ చేయగా.. రెండో వన్డేల్లో ఒక్క పరుగే చేసి పెవిలియన్ చేరాడు. ఒక్క వికెట్ కూడా తీయలేదు. దీంతో సుందర్‌ను తప్పించి తుది జట్టులోకి పంత్‌ను తీసుకోవాలని టీమ్ మేనేజ్‌మెంట్ ఆలోచనగా తెలుస్తోంది. సౌతాఫ్రికాతో టెస్టు సిరీస్‌లో పంత్ రెండు మ్యాచ్‌ల్లోనూ నిరాశపరిచిన విషయం తెలిసిందే.


# దుమ్ములేపిన మిచెల్ స్టార్క్.. 334 పరుగులకు ఇంగ్లాండ్ ఆలౌట్



అత్యంత ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో భాగంగా బ్రిస్బేన్ వేదికగా ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మధ్య రెండో టెస్ట్ జరుగుతోంది.మిచెల్ స్టార్క్ దెబ్బకు 9 వికెట్లు కోల్పోయి 325 పరుగుల ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లాండ్ 334 పరుగుల వద్ద ఆలౌటైంది. ఇంగ్లాండ్ బ్యాటర్లలో జో రూట్ 138 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఓపెనర్ జాక్ క్రాలీ 76 పరుగులతో రాణించాడు. ఆఖర్లో వచ్చిన జోఫ్రా ఆర్చర్ 38 పరుగులు జోడించడంతో ఇంగ్లీష్ జట్టు గౌరవప్రదమైన స్కోరు సాధించగలిగింది. బెన్ డకెట్, ఓలీ పోప్, జెమీ స్మిత్, బ్రైడన్ కార్స్ సున్నా పరుగులకే పెవిలియన్ చేరారు. బెన్ స్టోక్స్ (19), విల్ జాక్స్ (19), గస్ అట్కిన్సన్ (4) తక్కువ స్కోరుకే ఔటయ్యారు. ఆస్ట్రేలియా బౌలర్లలో మిచెల్ స్టార్క్ 6 వికెట్లు, మైఖేల్ నెసర్, స్కాట్ బోలాండ్, పాట్ కమిన్స్ తలో ఒక వికెట్ తీసుకున్నారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన ఆస్ట్రేలియా 77 పరుగుల వద్ద తొలి వికెట్ కోల్పోయింది. బ్రైడన్ కార్స్ బౌలింగ్‌లో ట్రావిస్ హెడ్ (33) గస్ అట్కిన్సన్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు.

## ఆ సిక్స్‌తోనే అర్థమైంది

దక్షిణాఫ్రికాతో రెండో వన్డేలో విరాట్ కోహ్లి జోరు మీదున్నాడని అతడు ఆరంభంలో కొట్టిన సిక్స్‌తోనే అర్థమైందని దిగ్గజ ఆటగాడు సునీల్ గావస్కర్ అన్నాడు. “దక్షిణాఫ్రికాతో రెండో వన్డేలో కోహ్లి సెంచరీ చేస్తాడని అనుకోలేదు కానీ.. ఓ మంచి ఇన్నింగ్స్ ఆడబోతున్నాడని ముందే అర్థమైంది. అతడు ఓ హుక్ షాట్ సిక్స్‌తో ఖాతా తెరిచాడు. సాధారణంగా విరాట్.. ఇన్నింగ్స్ మొదట్లో అలా గాల్లోకి షాట్ ఆడడు. రాంచి తొలి వన్డేలో సెంచరీ చేయడంతో వచ్చిన ఆత్మవిశ్వాసమది. అప్పుడే అనిపించింది అతడు జోరు మీద ఉన్నాడని. అలాంటి ఫామ్‌లో ఉన్న బ్యాటర్ సెంచరీ చేయడం సహజమే” అని సన్నీ తెలిపాడు. కోహ్లి మద్దతుతో రుతురాజ్ గైక్వాడ్ సైతం సత్తా చాటాడని.. మంచి భాగస్వామ్యాన్ని నెలకొల్పాడని గావస్కర్ ప్రశంసించాడు. “రుతురాజ్ ఎదుర్కొన్న తొలి బంతే బౌన్సర్. ఎలాగోలా దాన్ని బౌండరీకి పంపగలిగాడు. వెంటనే విరాట్ వచ్చి అతడితో మాట్లాడాడు. తర్వాత రుతురాజ్ ఆట మారింది. ఆత్మవిశ్వాసంతో ఆడాడు.



# అందుకే ఐపీఎల్‌కు వీడ్కోలు పలికా

## వెస్టిండీస్ మాజీ ఆల్‌రౌండర్ ఆండ్రీ రస్సెల్

ఇటీవలే ఐపీఎల్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. ఐపీఎల్ 2026 మినీ ఆక్షన్‌కు ముందు కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు అతడిని రిలీజ్ చేసింది. అనంతరం అతడు రిటైర్మెంట్ ప్రకటించి అందరినీ ఆశ్చర్యానికి గురిచేశాడు. కోల్‌కతా నైట్ రైడర్స్ యాజమాన్యం రస్సెల్‌ను పవర్ కోచ్‌గా నియమించుకుంది. అయితే తాను ఐపీఎల్‌కు వీడ్కోలు నిర్ణయం ఎందుకు తీసుకోవాల్సి వచ్చిందో, తాజాగా.. ‘క్రిక్‌బజ్’కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వివరించాడు. ‘ఐపీఎల్ పెద్ద టోర్నీ. ఇందులో మ్యాచ్‌లు ఎక్కువ. ప్రయాణాలు కూడా అధికం. ప్రాక్టీస్, జిమ్, వర్క్‌లోడ్.. వీటన్నింటినీ సమతూకం చేసుకోవడం చాలా కష్టం. ఆల్‌రౌండర్‌గా నాకు మరింత ఛాలెంజింగ్. నేను కేవలం బ్యాటింగ్ చేస్తేనే సరిపోదు. ఒక మ్యాచ్‌లో కనీసం రెండు ఓవర్ల పాటు బౌలింగ్ చేయాలి. నేను చక్కగా బౌలింగ్ చేయగలిగాను అనుకున్నప్పుడే.. బ్యాటింగ్‌లో కూడా రాణించగలను. నేను కేవలం ఇంపాక్ట్ ప్లేయర్‌గా బ్యాటింగ్‌కు వచ్చి, సిక్స్‌లు కొడితే సరిపోతుందనుకోను. బ్యాటింగ్, బౌలింగ్ రెండూ చేసినప్పుడే నేను ఆటను ఆస్వాదించగలను’ అని ఆండ్రీ రస్సెల్ వివరించాడు. “హాయ్ కేకేఆర్ ఫ్యాన్స్, నేను మీ ఆండ్రీ రస్సెల్. కేకేఆర్ అభిమానులకు ఓ విషయం చెప్పాలి. ఐపీఎల్ నుంచి నేను రిటైర్ అవుతున్నా. కేకేఆర్ నాకు ఎన్నో మంచి అవకాశాలను, అద్భుతమైన జ్ఞాపకాలను ఇచ్చింది. భారీ సిక్స్‌లు కొట్టడం, మ్యాచ్‌లు గెలవడం ఇవన్నీ ఒక గొప్ప ఆటగాడిలా మీ ముందుంచాయి.



# అన్నగారు వచ్చేలా లేరు

నిర్మాతలకు వచ్చే ఆర్థిక చిక్కులు పెద్ద రిలీజులను ఎంత ఇబ్బంది పెడతాయో అఖండ 2 విషయంలో చూస్తున్నాం. అయితే ఇలాంటి ప్రాబ్లమ్స్ మనకే కాదు పక్క రాష్ట్రాల ప్రొడ్యూసర్లు సైతం ఫేస్ చేస్తున్నారు. కార్తీ హీరోగా రూపొందిన వా వతియార్(తెలుగులో అన్నగారు వస్తారు) డిసెంబర్ 12 విడుదల కావాల్సి ఉంది. ఆ మేరకు అధికారిక ప్రకటన ఇచ్చి ప్రమోషన్లు మొదలుపెట్టారు. కానీ ఈలోగా మదరాసు హై కోర్టు దాన్ని ఆపుతూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అర్జున్ లాల్ సుందర్ దాస్ అనే వ్యక్తి తనకు రావాల్సిన 21 కోట్ల 78 లక్షలకు సంబంధించి కేసు వేయడంతో ఇప్పుడీ చిక్కుముడి వచ్చింది. ఆ సొమ్మును చెల్లిస్తే అన్నగారు వస్తారుకి రూట్ క్లియర్ అవుతుంది. నిర్మాత జ్ఞానవేల్ రాజా కంగువ నుంచే పలు ఇబ్బందులు పడుతున్న వైనం గురించి మీడియాలో చాలా కథనాలు వచ్చాయి. అది డిజాస్టర్ కావడం తీవ్ర ప్రభావం చూపించింది. రెండో భాగం ఆగిపోయింది. స్వయంగా సూర్య బంధువు కావడంతో ఇప్పటి దాకా ఎలాంటి తీవ్ర పరిణామాలు చోటు చేసుకోలేదు. నిజానికి అన్నగారు వస్తారు చాన్నాళ్లుగా వాయిదా పడుతూ వస్తోంది. ఏదోలా అన్ని క్లియర్ చేసుకుని డిసెంబర్ కు రెడీ అయ్యారు. తీరా చూస్తే ఇప్పుడీ ట్విస్టు మళ్ళీ ఆగిపోయేలా చేసింది. ఇంకో వారం టైం ఉంది కాబట్టి పరిష్కారం చేస్తారేమో. కృతి శెట్టి హీరోయిన్ గా నటించిన అన్నగారు వస్తారుకి నలన్ కుమారస్వామి దర్శకత్వం వహించారు. కామెడీ టచ్ ఉన్న పోలీస్ ఆఫీసర్ గా కార్తీ ఇందులో విక్రమార్కుడు తరహా పాత్ర చేశాడు. ప్రోమోలు చూస్తే అదే అనిపిస్తోంది. ఇప్పటికైతే కార్తీ దీని గురించి స్పందించలేదు.



# అవకాశాన్ని ఆంధ్రకింగ్ వాడుకుంటాడా



రివ్యూస్, పబ్లిక్ టాక్ బాగున్నప్పటికీ ఆశించిన స్థాయిలో వసూళ్లు రాబట్టలేకపోయిన ఆంధ్రకింగ్ తాలూకా రెండో వారం నుంచి పికప్ ఆశిస్తున్నామని హీరో రామ్ తో పాటు టీమ్ మొత్తం అదే కాన్ఫిడెన్స్ చూపించడం తెలిసిందే. అయితే అఖండ 2 తాండవం పెద్ద ఎత్తున రిలీజ్ ఉండటంతో రామ్ చెప్పింది జరగదేమో అనుకున్నారందరూ. కానీ అనూహ్యంగా బాలయ్య సినిమా చివరి నిమిషంలో వాయిదా పడటంతో తెలుగు రాష్ట్రాల్లో వందలాది స్క్రీన్లకు అత్యవసరంగా ఫీడింగ్ అవసరమయ్యింది. దీంతో వారం చాలనుంకుని తీసేసిన థియేటర్లలో సైతం ఆంధ్రకింగ్ తాలూకాని కొనసాగించబోతున్నట్టు ట్రేడ్ సమాచారం.సరే ఇదంతా బాగానే ఉంది కానీ ఇప్పటికిప్పుడు ఆంధ్రకింగ్ తాలూకా ఏ మేరకు పికప్ అందుకుంటుందనేది చూడాలి. అఖండ 2 ఉందనే ఉద్దేశంతో ఇతర నిర్మాతలెవరూ తమ రిలీజులు ప్లాన్ చేసుకోలేదు. పోటీలో ఇబ్బంది అవుతుందని భావించి డిసెంబర్ 12కు వెళ్లిపోయారు. సో ఆడియన్స్ కి వేరే ఆప్షన్ లేకుండా పోయింది. మరీ అనూహ్యంగా కాకపోయినా డీసెంట్ గా పుంజుకున్నా ఆంధ్రకింగ్ తాలూకాకు కొత్త వీకెండ్ కలిసి వస్తుంది. ముఖ్యంగా కుటుంబ ప్రేక్షకులను కాస్త కదిలిస్తే మెరుగైన నెంబర్లు చూడొచ్చు. మైత్రి బృందం సరికొత్త ప్రమోషన్ ప్లాన్ లో ఉన్నట్టు అంతర్గతంగా వినిపిస్తోంది. ఒకరకంగా చెప్పాలంటే ఆంధ్రకింగ్ తాలూకాకి ఇది లాస్ట్ ఛాన్స్. మార్పు చూపించకపోతే ఇక చేతులు ఎత్తేసినట్టే. ఎందుకంటే డిసెంబర్ 12 కొత్త సినిమాలున్నాయి. ఒకవేళ సమస్య పరిష్కారం అయితే అఖండ 2నే రావొచ్చు. ఆపై ఓటిటి స్ట్రీమింగ్ దగ్గర ఉంటుంది కాబట్టి ఇంకెలాంటి అవకాశాలు ఉండవు.

# సాయిపల్లవి నిర్ణయాలు అందుకే ఆలస్యం



గ్లామర్ షో చేయకుండా నటననే నమ్ముకుని హీరోయిన్ గా నెగ్గుకురావడం చాలా కష్టం. రెగ్యులర్ పాత్రలకు దూరంగా ఉంటానంటే కెరీర్ ముందుకు వెళ్ళదు. కానీ ఈ థియరీ తప్పని రుజువు చేసిన నాయికగా సాయిపల్లవి స్థానం ఎప్పుడూ ప్రత్యేకంగా ఉంటుంది. సీతగా నటించిన తర్వాత తను కొత్తగా కమిట్ అయిన ప్రాజెక్టులు లేవు. రజనీకాంత్ హీరోగా కమల్ హాసన్ నిర్మించబోయే సినిమాలో తనను అడిగారట కానీ ఇంకా గ్రీన్ సిగ్నల్ రాలేదని చెన్నై టాక్. పారితోషికంగా పదిహేను కోట్లు అడగటంతో పాటు కాసిన్ని ఎక్కువ డిమాండ్లు పెట్టినందు వల్లే పెండింగ్ లో ఉందనే గాసిప్ తిరుగుతోంది.ఇది కాకుండా వెట్రిమారన్ తీస్తున్న అరసన్ కోసం సాయిపల్లవినే అడిగారట. పెర్ఫార్మన్స్ అవసరమైన క్యారెక్టర్ కావడంతో ఆమె మీదే హీరో శింబు సైతం ఆసక్తి చూపించాడట. ఇది కూడా ఇంకా తేలలేదు. నాలుగు వేల కోట్ల బడ్జెట్ తో రూపొందిన రామాయణలో తన పాత్ర ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తేవడం ఖాయమని నమ్ముతున్న సాయిపల్లవి ఆపై చేయబోయే సినిమాల విషయంలో తొందరపడకూడదని భావిస్తోందట. అందుకే డెసిషన్లు లేట్ అవుతున్నాయని సన్నిహితుల మాట. రామాయణ మొదటి భాగం పూర్తయిపోయింది. సెకండ్ పార్ట్ కొంచెం అవ్వగా మిగిలింది త్వరలోనే రీ స్టార్ట్ చేయబోతున్నారు. లైఫ్ టైం సీత లాంటి రోల్స్ చేశాక ఏ హీరోయిన్ అయినా డోలాయమానంలో పడటం సహజం. అయితే ఆదిపురుష్ తర్వాత కృతి సనన్, శ్రీరామ రాజ్యం తర్వాత నయనతార తమ రెగ్యులర్ పంథాలో హీరోయిన్లుగా కొనసాగుతున్నారు.

# నటనకు అవకాశం ఉన్న పాత్ర చేశా..

హీరో శ్రీ నందు నటించిన చిత్రం 'సైక్ సిద్ధార్థ'. వరుణ్ రెడ్డి దర్శకత్వం వహించారు. స్పిరిట్ మీడియా, నందువెన్ కీప్...



...ప్రేమ కథ మొదలవుతుంది. అక్కడి నుంచి చాలా బ్యూటీ ఫుల్ జర్నీ ఉంటుంది. ఇది ఒక సహజమైన ప్రేమ కథ. అందరూ రిలేట్ అయ్యేలా ఉంటుంది' అని కథానాయిక యామిని భాస్కర్ చెప్పారు.

# ఆది పినిశెట్టి ఎంగేంజింగ్ థ్రిల్లర్ మూవీ "డ్రైవ్" టీజర్ రిలీజ్

ఆది పినిశెట్టి హీరోగా నటిస్తున్న థ్రిల్లర్ మూవీ "డ్రైవ్". ఈ చిత్రంలో మడోన్నా సెబాస్టియన్ హీరోయిన్ గా కనిపించనుంది. "డ్రైవ్" సినిమాను భవ్య క్రియేషన్స్ బ్యానర్ పై ప్రొడ్యూసర్ వి.ఆనంద్ ప్రసాద్ నిర్మించారు. జెనూస్ మొహమద్ దర్శకత్వం వహించారు. ఈ నెల 12న "డ్రైవ్" సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు ఈ సినిమా టీజర్ ను రిలీజ్ చేశారు. "డ్రైవ్" సినిమా టీజర్ ఎలా ఉందో చూస్తే – తన తండ్రి



స్థాపించిన ప్రజా మీడియా కార్పొరేషన్ వారసుడిగా సంస్థను విజయవంతంగా నిర్వహిస్తుంటాడు హీరో ఆది పినిశెట్టి. సౌత్ ఇండియాలో పేరున్న ఈ సంస్థ అక్కౌంట్స్ ను ఒక హ్యాకర్ హ్యాక్ చేస్తాడు. ఈ హ్యాక్ తో ప్రజా మీడియా కార్పొరేషన్ గౌరవం, క్రెడిబిలిటీ ప్రశ్నార్థకంలో పడతాయి. ఈ హ్యాకర్ ఎవరు ?, ప్రజా మీడియా కార్పొరేషన్ తో పాటు హీరో పర్సనల్ లైఫ్ ను ఎందుకు టార్గెట్ చేశాడు ?. ఆ హ్యాకర్ ను హీరో పట్టుకోగలిగాడా ? లేదా ? అనేది టీజర్ లో ఆసక్తి కలిగిస్తోంది.

# అందర్నీ భయపెట్టే 'ఈషా'



వంశీ నందిపాటి ఎంటర్‌టైన్‌మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ 'ఈషా' చిత్రాన్ని ఈనెల 12న థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఇటీవల 'రాజు వెడ్స్ రాంబాయి' చిత్రంతో సూపర్‌హిట్ కొట్టిన అఖిల్‌రాజ్‌తో పాటు త్రిగుణ్ హీరోలుగా నటిస్తున్న ఈ చిత్రంలో హెబ్బాపటేల్ కథానాయిక. ఈ చిత్రాన్ని హెచ్‌వీఆర్ ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మాత కేఎల్ దామోదర ప్రసాద్ సమర్పణలో హేమ వెంకటేశ్వరరావు నిర్మించారు. శ్రీనివాస్ మన్నె దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం టైటిల్ అనౌన్స్‌మెంట్, గ్లింప్స్ విడుదల కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సమర్పకుడు ప్రముఖ నిర్మాత కేఎల్ దామోదర ప్రసాద్ మాట్లాడుతూ, 'దర్శకుడు శ్రీనివాస్ నాకు పదిహేను సంవత్సరాల నుంచి తెలుసు. సినిమా అంటే ఎంతో పాషన్ ఉన్న వ్యక్తి. వాసు, వంశీ నాకు సోదరుల లాంటి వారు. వీళ్ళ జర్నీ చూస్తే నాకు వాళ్లు చిన్న సినిమాలకు ఇస్తున్న ఆశ, సపోర్ట్ ఎంతో గొప్పది. డబ్బుంటే సినిమా చేయవచ్చు.కానీ ఆ సినిమాను థియేటర్ వరకు తీసుకెళ్లాలంటే కేవలం డబ్బుంటే సరిపోదు. మంచి ప్లానింగ్ కావాలి. అది ఇప్పుడు వాసు, వంశీ చేస్తున్నారు' అని అన్నారు. 'మా మీద నమ్మకంతో దామోదర ప్రసాద్ ఈ సినిమాను మా చేతిలో పెట్టారు. 'అందరిని భయపెట్టే సినిమా. చివరి పదిహేను నిమిషాలు సినిమా అందరికి ఎంతో థ్రిల్‌ను కలిగిస్తుంది. చివరి పదిహేను నిమిషాలు అందరి హృదయాలకు హత్తుకుంటుంది. ఇక ఈ సినిమాను హార్ట్ వీక్‌గా ఉన్నవాళ్లు మాత్రం చూడొద్దు' బన్నీవాస్ అన్నారు. వంశీ నందిపాటి మాట్లాడుతూ, 'ఈ సినిమా చూసిన తరువాత నేను ఆత్మలు ఉన్నాయని నమ్ముతున్నాను' అని చెప్పారు.

# అందమైన అనుబంధానికి ప్రతీక..

హీరో నాగ శౌర్య నటిస్తున్న యాక్షన్ ఎంటర్టైనర్ 'బ్యాడ్ బాయ్ కార్తీక్'. నూతన దర్శకుడు రామ్ దేశినా (రమేష్) దర్శకత్వం వహించారు. శ్రీ వైష్ణవి ఫిల్మ్స్ బ్యానర్ పై శ్రీనివాస రావు చింతలపూడి నిర్మించారు. గురువారం మేకర్స్ సినిమాలోని 'పొమ్మంటే..' అనే ఎమోషనల్ పాటను విడుదల చేశారు. హారిస్ జయరాజ్ స్వరపరిచిన ఈ పాట మెలోడీ, ఎమోషన్‌తో ఆకట్టుకుంది. విడిపోవడం వల్ల కలిగే బాధను, తోబుట్టువుల అనుబంధాన్ని అందంగా ప్రజెంట్ చేసింది. రచయిత చంద్రబోస్ మనసుకి హత్తుకునే సాహిత్యం రాశారు. గాయకులు విజయ్ యేసు దాస్, శక్తిశ్రీ గోపాలన్ తమ వోకల్స్‌తో మరింత హార్ట్ టచ్చింగ్‌గా మలిచారు. ఈ పాట చాలా కాలం పాటు నిలిచిపోతుంది. విజువల్‌గా ఈ పాటలో నాగ శౌర్య, శ్రీదేవి విజయ్ కుమార్ మిస్ అండర్ స్టాండింగ్ ద్వారా విడిపోయిన బ్రదర్, సిస్టర్స్‌గా కనిపించారు. ఇది తోబుట్టువుల ప్రేమకు మనసుని కదిలించే సాంగ్ అని చిత్రయూనిట్ తెలిపింది.



వుదయం



# ఇక మొత్తం నాలుగు బ్యాంకులే

**ముంబై :** ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులను విలీనం చేసింది. అప్పట్లో కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం సంచలనం సృష్టించింది.. ఇప్పుడిక మళ్లి విడత విలీన ప్రక్రియకు కేంద్రం సిద్ధమవుతున్న తెలుస్తోంది. ఇప్పటికిప్పుడు కేంద్రం ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక అసలైన అంతరార్థం ఏంటనేది సామాన్యులకు అంతు పట్టకుండా ఉంది. ప్రస్తుతం మన దేశంలో ప్రభుత్వ రంగ బ్యాంకులు 12 వరకు ఉన్నాయి. వీటి సంఖ్యను నాలుగు వరకు తగ్గించాలని కేంద్రం భావిస్తోంది. తద్వారా నాలుగు పెద్ద బ్యాంకులుగా మారుస్తామని చెబుతోంది.. ఇకపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా ? యూనియన్ బ్యాంకులు మాత్రమే ఉంటాయని తెలుస్తోంది. మిగతా బ్యాంకులను వీటిలో విలీనం చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంకు విలీనం. గతంలో యూనియన్ బ్యాంకులో ఆంధ్ర బ్యాంకు విలీనమైంది. ఇప్పుడు కెనరా బ్యాంకు, యూనియన్ బ్యాంక్ విలీనం అయ్యే అవకాశం కనిపిస్తోంది. వీటికింద ఇండియన్ బ్యాంకు, యూకో బ్యాంక్ లను తీసుకొస్తారని ప్రచారం జరుగుతుంది. తద్వారా ఏర్పాటయ్యే పెద్ద బ్యాంకు తోపాటు, వచ్చే రోజుల్లో కేవలం ఎస్బిఐ, పిఎన్బి, బి ఓ బి లను మాత్రమే కొనసాగించే ఆలోచనలో కేంద్రం ఉన్నట్టు తెలుస్తోంది. ఇక ఇతర మధ్య తరహా ప్రభుత్వ రంగ బ్యాంకులైన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, ఎస్బిఐ, పిఎన్బి, బి ఓ బి లో విలీనం చేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. మరోవైపు పంజాబ్ అండ్ సింధు బ్యాంకుపై ఇప్పటివరకు కేంద్రం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. ఇప్పటికైతే




విలీనం గురించి చర్చలు మాత్రమే జరుగుతున్నాయి. ఆర్థిక మంత్రి ఆమోదం కోసం ఫైల్ పంపించిన తర్వాత.. అక్కడి నుంచి అనుమతి అనేది లభించిన తర్వాత.. క్యాబినెట్ సెక్రటేరియట్ లో ఉన్నతాధికారుల అభిప్రాయాలను తీసుకుంటారు. ఆ తర్వాత ప్రధాన కార్యాలయం వరకు పంపిస్తారు. మార్కెట్లను నియంత్రించే సెబీ పరిశీలనకు కూడా ఈ ఫైల్ వెళ్తుంది. ఇవన్నీ ఓకే అయితే వచ్చే ఏడాది విలీన ప్రక్రియ పూర్తవుతుంది. ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి విడత విలీన ప్రక్రియలో 27 నుంచి 12 వరకు బ్యాంకుల సంఖ్యను తగ్గించారు. బ్యాలెన్స్ షీట్లను బలోపేతం చేయడం.. కార్యాలయాల సామర్థ్యాన్ని మెరుగుపరచడం.. అంతర్జాతీయంగా పోటీని పెంచడం వంటి వాటి ద్వారా బ్యాంకుల విలీన ప్రతిపాదనను ఆర్థిక శాఖ రూపొందించినట్లు తెలుస్తోంది.. పెద్ద బ్యాంకులుగా ఏర్పాటు చేయడం వల్ల ఖాతాదారుల్లో కూడా విశ్వసనీయత పెరుగుతుందని ఆర్థిక శాఖ అధికారులు భావిస్తున్నారు.

# మారని పాకిస్తాన్ వక్రబుద్ధి

## వరద బాధితులకు ఎక్సపైర్ ఫుడ్

**లాహోర్ :** పాకిస్థాన్ చిల్లర పనులకు అంతేలేకుండా పోతుంది. భారతదేశంపై నిత్యం అసత్యాలతో కూడిన వ్యాఖ్యలు చేసే పాకిస్థాన్.. తమ దేశంలో పరిస్థితులు దిగజారుతున్నా సరిచేసుకొనే ప్రయత్నం చేయడం చేయడం లేదు. పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతున్నా.. ఉగ్రవాదులను పెంచిపోషిస్తూ భారతదేశంపై దాడులకు ప్రయత్నాలు చేస్తూనే ఉంది. అయితే, తాజాగా.. పాకిస్థాన్ తనకు అలవాటుగా మారిన చిల్లర పనులతో ప్రపంచ దేశాల ముందు పరువు పోగొట్టుకుంది. దిత్వా తుపాను ఇటీవల శ్రీలంకలో విధ్వంసం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ తుపాను కారణంగా ఆ దేశం అతలాకుతలమైంది. భారీ వర్షాల కారణంగా 350మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.. వేల సంఖ్యలో నిరాశ్రయులయ్యారు. దాదాపు 11.18లక్షల మందిపై విపత్తు ప్రభావం పడిందని శ్రీలంక పేర్కొంది. దిత్వాతో భారీ నష్టపోయిన శ్రీలంకను ఆదుకునేందుకు పలు దేశాలు ముందుకొస్తున్నాయి. భారతదేశం కూడా శ్రీలంకకు అండగా నిలిచింది. శ్రీలంకలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో భారత ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ముమ్మరంగా సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి. ఆపదలో ఉన్నవారిని రక్షిస్తున్నాయి. ఆపరేషన్ సాగర్ బంధు పేరిట శ్రీలంకలో భారత్ సహాయక చర్యలు నిర్వహిస్తోంది. అంతేకాక.. తమ వంతుగా ఆహారం, వైద్య సామగ్రి, అత్యవసర సదుపాయాలను శ్రీలంకకు అందిస్తోంది. దిత్వా తుపాను ప్రభావంతో వణుకుతున్న శ్రీలంక కు భారత్ తో పాటు పాకిస్థాన్ సాయం అందించింది. అయితే, పాకిస్థాన్ మరోసారి తన వక్రబుద్ధిని చాటుకుంది. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాల్సింది పోయి.. వారికి గడువు ముగిసిన వస్తువులను సాయంగా పంపించిందనే వార్తలు వస్తున్నాయి. వీటికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్



అవుతున్నాయి. శ్రీలంక అధికారులు కూడా ఈ వ్యవహారంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది.

పాకిస్థాన్ హైకమిషన్ సోషల్ మీడియాలో స్వయంగా పంచుకున్న కొలంబోకు వెళ్లే సహాయ ప్యాకేజీలపై గడువు తేదీ ఇప్పటికే ముగిసినట్లుగా ఉంది. దీంతో పాకిస్థాన్ తీరుపై నెటిజన్లు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శ్రీలంకకు సాయంగా ఆహారం, ఔషదాలను పాకిస్థాన్ పంపించింది. ఇవి కొలంబోకు చేరుకున్న విషయాన్ని తెలయజేస్తూ శ్రీలంకకు పాకిస్థాన్ ఇప్పుడు ఎప్పుడూ అండగా ఉంటుంది అని ముద్రించిన ప్యాకెట్లను శ్రీలంకలోని పాకిస్థాన్ హై కమిషన్ సోషల్ మీడియాలో పోస్టు చేసింది.

ఆ ప్యాకెట్లపై గడువు తేదీ 2024 అక్టోబర్ లోనే ముగిసినట్లు తెలిసింది. వీటిని గమనించిన శ్రీలంక అధికారులు.. ఈ విషయాన్ని పాకిస్థాన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి.. పాకిస్థాన్ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. పాకిస్థాన్ పొరుగుదేశాలకు అందించే సహాయంలోనూ చిల్లర పనులకు పాల్పడటంతో ప్రపంచ దేశాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### పశ్చిమబెంగాల్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ.. బీజేపీ ఎంపీలకు ప్రధాని కీలక సూచనలు



వచ్చే ఏడాది పశ్చిమబెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడ ఓటరు జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ జరుగుతోంది. దాంతో ఎస్ఐఆర్ నిర్వహణపై బెంగాల్‌కు చెందిన బీజేపీ ఎంపీలకు ప్రధాని నరేంద్రమోదీ కీలక సూచనలు చేశారు. ఆ ప్రక్రియ సరళంగా, పారదర్శకంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. అర్హత ఉన్న ఓటర్లను చేర్చడం, అర్హతలేని వారిని తొలగించడమే ఎస్ఐఆర్ ఉద్దేశమని, ఇదే సందేశం క్షేత్రస్థాయికి చేరేలా చూసుకోవాలని ఎంపీలను ప్రధాని ఆదేశించారు. ఈ మేరకు ప్రధాని మోదీ సన్నిహితవర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు ప్రచురితమయ్యాయి. అదేవిధంగా 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉండాలని ఎంపీలకు మోదీ సూచించారు. తృణమూల్ కాంగ్రెస్, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పేర్లను ప్రస్తావించకుండానే విపక్షాల ట్రాప్‌లో పడవద్దని ఎంపీలను హెచ్చరించారు. అదేవిధంగా ఆ రాష్ట్రంలో బీజేపీ ఎదిగిన తీరును ప్రస్తావించారు. 2011లో అసెంబ్లీలో ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారని, 2021లో ఆ సంఖ్య 65కు చేరిందని చెప్పారు. స్థానిక అంశాలపై ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని ఎంపీలను కోరారు. కాగా కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తోన్న ఎస్ఐఆర్‌ను విపక్షాలు తొలి నుంచి వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మోదీ స్పందించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

### 2028లో భారతీయ అంతరిక్ష స్టేషన్




2028 సంవత్సరం నాటికి స్పేస్ లో "భారతీయ అంతరిక్ష స్టేషన్" ఏర్పాటు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని కేంద్రం ప్రభుత్వం తెలిపింది. పూర్తిగా స్వదేశీ సాంకేతికతతోనే దీని నిర్మాణం చేపడుతున్నామని పార్లమెంటులో బుధవారం సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి జితేందర్ సింగ్ పేర్కొన్నారు. దీనికి సంబంధించి తొలి మాడ్యూల్ ప్రక్రియ సజావుగా సాగుతుందని పేర్కొన్నారు. భారతీయ అంతరిక్ష స్టేషన్ నిర్మాణ పనులు వేగవంతంగా సాగుతున్నాయని కేంద్రమంత్రి జితేందర్ సింగ్ తెలిపారు. దీనికి సంబంధించిన కీలమైన డిజైన్ మైల్ స్టోన్ ను ఇస్రో పూర్తిచేసిందన్నారు. దీని నిర్మాణం పూర్తయితే భారత వ్యోమగాములు అంతరిక్ష ప్రయాణం, సాంకేతిక ప్రయోగాలు, పరిశోధనలు చాలా సులభతరమైతాయని వారు పేర్కొన్నారు. 2024 సెప్టెంబర్ 1న భారతీయ అంతరిక్ష స్టేషన్ మ్మొదటి మాడ్యుల్ నిర్మాణానికి పార్లమెంట్ ఆమోదం తెలిపింది. దీనికి రూ.20,193 కోట్ల నిధులు కేటాయించగా 2028 వరకూ పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నారు. 2035 నాటికి ఇది పూర్తిస్థాయిలో సేవలు అందించే అవకాశం ఉంది. భారతీయ అంతరిక్ష స్టేషన్ ఏర్పాటు పూర్తయితే అమెరికా, రష్యా, చైనా దేశాల తర్వాత స్పేస్ లో స్వంత అంతరిక్ష స్టేషన్ కలిగిన నాలుగవ దేశంగా భారత్ రికార్డు సృష్టిస్తుంది.

### కొత్త ఫోన్‌లలో 'సంచార్ సాథీ' తప్పనిసరేం కాదు


కొత్తగా తయారయ్యే మొబైల్ ఫోన్లలో 'సంచార్ సాథీ యాప్‌ను ముందుగానే ఇన్‌స్టాల్ చేయడం తప్పనిసరేం కాదని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. యాప్‌ను తప్పనిసరి చేస్తూ గతంలో జారీచేసిన ఆదేశాలను ఉపసంహరించుకుంటున్నట్లు బుధవారం భారత టెలికామ్ విభాగం ప్రకటించింది. సైబర్ నేరాల నుంచి రక్షణ కోసం కొత్తగా వచ్చే మొబైల్ ఫోన్లలో సంచార్ సాథీ యాప్‌ను తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆదేశాలు జారీచేసింది. ఇది ప్రజల వ్యక్తిగత జీవితాల్లోకి తొంగిచూసే చర్య అని విపక్షాలు ఆందోళన వ్యక్తంచేశాయి. ఎవరితో సంప్రదించకుండా నియంతృత్వంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఆరోపించాయి. ప్రభుత్వ ఆదేశాల తర్వాత స్వచ్ఛందంగా ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్న వారి సంఖ్య పదింతలు పెరిగిందని, తమ లక్ష్యం కూడా ఇదేనని కేంద్రం తాజా ప్రకటనలో పేర్కొన్నది. సంచార్ సాథీ యాప్ యూజర్లు వేగంగా పెరుగుతున్నారని, తప్పనిసరి చేయడం వెనుక ఉద్దేశం కూడా ఇదేనని తెలిపింది. యాప్ తప్పనిసరి అని ఆదేశాలు ఇవ్వడం ద్వారా దీని గురించి తెలియని వాళ్లకు అవగాహన కల్పించాలి భావించామని వెల్లడించారు. గడిచిన ఒక్కరోజులో ఆరు లక్షల మంది యాప్‌లో రిజిస్టర్ చేసుకున్నారని, ఇది దాదాపు పదింతల పెరుగుదల అని కేంద్రం తెలిపింది. సంచార్ సాథీకి ఆదరణ పెరిగిన నేపథ్యంలో ముందస్తు ఇన్‌స్టలేషన్‌ను తప్పనిసరి చేయాల్సిన అవసరం లేదని ప్రభుత్వం నిర్ణయించిందని టెలికామ్ విభాగం తన ప్రకటనలో పేర్కొన్నది.

### వలసలపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే ఆ దేశాలే నష్టపోతాయి



పశ్చిమ దేశాలలోని వలస వ్యతిరేక విధానాలపై విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, అమెరికా, ఐరోపా దేశాల్లో వలసలపై ఆంక్షలను తప్పుబట్టారు. వలసలు, నైపుణ్యం కలిగిన ఉద్యోగులపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే ఆయా దేశాల సొంత ప్రయోజనాలే దెబ్బతినే అవకాశం ఉందని, వారే నష్టపోతారని హెచ్చరించారు. చాలా సందర్భాల్లో వారే ఈ సమస్యను సృష్టించారని, కాబట్టి స్వయంగా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతిభా ప్రవాహానికి అడ్డంకులు ఏర్పరచడం సరికాదని అభిప్రాయపడ్డారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగుల రాకపోకలకు, ఆయా దేశాల్లోని సంక్షోభానికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. వలసలకు సంబంధించి అమెరికా, ఐరోపా దేశాల్లో ఏమైనా ఆందోళనలు ఉంటే అవి ఆ దేశాలు అమలు చేసిన దీర్ఘకాలిక విధానాల ఫలితమే అన్నారు. గత రెండు దశాబ్దాలలో ఉద్దేశపూర్వకంగా, అన్నీ తెలిసే తమ వ్యాపారాలను వ్యూహాత్మకంగా విదేశాలకు విస్తరించాయని ఆయన పేర్కొన్నారు. కాబట్టి ఈ సమస్యకు స్వయంగా వారే పరిష్కార మార్గాలు చూపించాలని అన్నారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగుల ప్రవాహం ఇరు దేశాలకు ప్రయోజనమని వారు గుర్తించాలని ఆయన అన్నారు. ప్రపంచం ఆధునాతన తయారీ రంగం వైపు మళ్లుతున్న కొద్దీ, నైపుణ్యం కలిగిన ప్రతిభ అవసరం పెరుగుతుందని అన్నారు. ఏ దేశం కూడా స్వయంగా సరిపడా సంఖ్యలో నిపుణులను వేగంగా తయారు చేయలేదని అన్నారు.

### ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్..



ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం కాల్పుల మోతతో దద్దరిల్లింది. బీజాపూర్ అడవుల్లో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోలు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది బుధవారం ఉదయం బస్తర్ డివిజన్ లోని అటవీ ప్రాంతంలో నక్సలైట్ వ్యతిరేక ఆపరేషన్ చేపట్టారు. అక్కడ మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మరణించారు. ఘటనాస్థలి వద్ద భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ కొనసాగుతోంది.

### కోటి రూపాయల నంబర్ ప్లేట్ కథ కంచికి




హర్యానాలో ఓ ఫ్యాన్సీ నంబర్ ప్లేట్‌ను రికార్డు స్థాయిలో రూ.1.17 కోట్లకు వేలంలో గెలుచుకుని, ఆ తర్వాత డబ్బు చెల్లించడంలో విఫలమైన వ్యక్తిపై అక్కడి ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. బిడ్డర్ ఆస్తులు, ఆదాయంపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలని రవాణా శాఖను ఆదేశించినట్లు మంత్రి అనిల్ విజ్ తెలిపారు. వివరాల్లోకి వెళితే... నవంబర్ 26న '%ఎ=88దీ%8888' అనే నంబర్ ప్లేట్‌కు ఆన్‌లైన్‌లో వేలం జరిగింది. రూ.50,000 కనీస ధరతో ప్రారంభమైన ఈ వేలంలో రోములస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ అయిన సుధీర్ కుమార్ అత్యధికంగా రూ.1.17 కోట్లకు బిడ్ దాఖలు చేసి దక్కించుకున్నారు. అయితే, ఈ నెల 1వ తేదీతో డబ్బు చెల్లించేందుకు గడువు ముగిసినా ఆయన స్పందించలేదు. కేవలం రూ.11,000 సెక్యూరిటీ డిపాజిట్‌ను వదులుకున్నారు. ఈ వ్యవహారంపై హర్యానా రవాణా శాఖ మంత్రి అనిల్ విజ్ తీవ్రంగా స్పందించారు. "వేలంలో పాల్గొనడం ఓ హాబీ కాదు, అదొక బాధ్యత. ఆర్థిక స్తోమత లేకుండా వేలంలో ధరలను పెంచే వారిని నిరోధించడానికే ఈ చర్యలు తీసుకుంటున్నాం. సుధీర్ కుమార్ ఆస్తులపై విచారణ జరిపి, అవసరమైతే ఆదాయపు పన్ను శాఖకు కూడా లేఖ రాస్తాం" అని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు సుధీర్ కుమార్ స్పందిస్తూ.. సాంకేతిక సమస్యల వల్ల డబ్బు జమ చేయలేకపోయానని తెలిపారు. ఒక నంబర్ ప్లేట్ కోసం ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేయడానికి తన కుటుంబ సభ్యులు అంగీకరించడం లేదని, వారితో చర్చిస్తున్నట్లు చెప్పారు. అధికారులు మాత్రం ఈ నంబర్ ప్లేట్‌ను మళ్లీ వేలానికి ఉంచనున్నట్లు ప్రకటించారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.